# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

**మంగళవారం, మార్చి 20, 2012**

**13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 5**

**శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 30**

**TUESDAY, THE 20th MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— IV No. - 5**

**30 - Phalgun, 1933 - S.E.**

#


**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు – 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**

**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్ |

శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్ కుమార్
శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(9వ సమావేశం : ఇరవైమూడవ రోజు)**

**మంగళవారం, మార్చి 20, 2012**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. నక్షత్రపు గురుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమం

4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

5. ప్రభుత్వ బిల్లు

2012, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి) (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

6. 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

7. సభా కార్యక్రమం

8. జీరో అవర్

9. ప్రత్యేక ప్రస్తావన

10. అర్జీల సమర్పణ

11. 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

12. కోత తీర్మానాలు (అనుబంధం - 1)

13. సభా కార్యక్రమం

14. ప్రభుత్వ బిల్లులు

1. 2011, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు (2011 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.23)

2. 2012, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (2012 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.2)

3. 2012, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (2012 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.3)

4. 2012, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఈనాముల (రద్దు మరియు రైత్వారీకి మార్పిడి) (సవరణ) బిల్లు (2012 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.4)

5. 2012, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పి

డి)

(సవరణ) బిల్లు **(ఆమోదించబడినవి)**

12. ప్రకటన

28-3-2012 వ తేదీన అవినీతిపై లఘు చర్చ

------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**మంగళవారం, మార్చి 20వ తేదీ , 2012**

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU: Good morning, Sir.

MR. SPEAKER: Good morning. I have received …

(Interruptions)

Yes. Please take your seats. I have received adjournment motions.

(1) The Adjournment Motion given notice of by Sri Etala Rajender garu and others regarding the alleged inadequate irrigation facilities in the Telangana Region leading to migration of youth to Gulf countries is disallowed.

(2) The Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi garu and others regarding the alleged corruption in the State since 1995 is disallowed.

(3) The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to resolve the long pending issues of municipal workers is disallowed.

(4) The Adjournment Motion given notice of by Sri E. Lakshminarayana garu and others regarding the implementation of the recommendations of the House Committee on Nizam Sugars is disallowed.

(5) The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu …

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ ః నిజాం షుగర్స్ ఒక్కటన్నా అనుమతించండి సార్.

MR. SPEAKER: I have not completed yet. Please resume your seats.

(Interruptions)

Let me complete the last adjournment motion. Let me complete the adjournment motion.

(5) The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu and others regarding the need for effective implementation of welfare measures for disabled is also disallowed.

All the five adjournment motions are disallowed. Let us proceed with the business of the House. Let us take up Question-Hour. I request the Members to co-operate. Come back in a different form.

(At this point of time most of the Hon'ble Members belonging to TDP, TRS and MIM Parties rose in their seats.)

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ (నిజామాబాదు-అర్బన్)ః సార్, ఇది సభకు సంబంధించింది. సభా సంఘమిచ్చిన తీర్పు సార్.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః సార్, నిన్న మా లీడర్ మాట్లాడుతుండగా సభ అర్ధాంతరంగా వాయిదా పడింది..

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణః నిజాం షుగర్స్‌పై సభా సంఘమిచ్చిన సిఫార్సులు ఇప్పటి వరకు కూడా అమలుకు నోచుకోకపోతే ఎట్లా సార్?

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః డిప్యూటీ స్పీకర్ గారు నిన్న సభను అర్ధాంతరంగా వాయిదా వేశారు సార్.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ)ః ప్రభుత్వ వ్యవహార శైలికి ఇది నిదర్శనం సార్.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, we want to have a discussion on the issue of corruption. The Government should at least come up with a statement. Yesterday the Hon'ble Minister has already agreed to do so.

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణః సభా సంఘం సిఫార్సులను అమలు చేయమనండి సార్.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మీ నారాయణ గారూ.. మీరు ఇంకో రూపంలో రండి. You can come back in a different form. I know it is an important subject. This House has discussed it at length earlier also. With regard to whatever report is tabled in the House you can ask for a clarification from the Government. You can come in a different form. Please come in a different form.

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ ః సభా సంఘమిచ్చిన సిఫార్సులను కూడా అమలు చేయకపోతే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్ః ఔనండీ. That is why, I am saying that you can come in a different form. You can seek clarifications from the Government.

శ్రీ పి. కేశవ్ః సార్, నిన్న గౌరవ రెవిన్యూ శాఖామంత్రి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ 26 జీఓల మీద చర్చ చేయడానికి సిద్ధంగా వుందని అన్నారు. అయితే, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ మాత్రం మేమిది.. .సార్, మేం మాట్లాడుతున్నాం కదా. మాకు మైకివ్వండి సార్.

SRI. AKBARUDDIN OWAISI: Sir, today corruption is at its peak. Yesterday, the Hon'ble Deputy Speaker had allowed us to protest, but it was not known under which Rule we were allowed for the same. The Minister had agreed to come up with a discussion and debate.

MR. SPEAKER: Today is a happy occasion for your Party. Let us all be part of Parliamentary Democracy.

శ్రీ పి. కేశవ్ ః సార్, రెవిన్యూ శాఖా మంత్రి గారు చర్చ చేయడానికి ప్రభుత్వం తరఫున సిద్ధంగా వున్నామని అంటున్నారు.

SRI. AKBARUDDIN OWAISI: Sir...

MR. SPEAKER: Today is a happy day for your Party. Let us all celebrate the Parliamentary Democracy.

శ్రీ పి. కేశవ్ః దయచేసి ఈ సమస్యను తేల్చండి సార్.

MR. SPEAKER: Let us leave it. Can I give you an honest opinion? A lot of Members, especially, the new Members are looking forward to Zero-Hour and the Question-Hour. Let us take up the Question-Hour and then Zero-Hour. Let us take up Petitions also.

(Interruptions)

Both are pending. Let us take up the business of the House. Let the debate go on.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః స్పీకర్ సార్, లోక్‌సత్తా గాని, సీపీఐ, సీపీఎం పార్టీల సభ్యులు గాని మీ దగ్గరకు వచ్చినప్పుడు, వాళ్లకు మీరేం చెప్పారు సార్?

MR. SPEAKER: Yes. Leave it at that. Yes.

SRI. AKBARUDDIN OWAISI: Sir, now, you can take up this issue of corruption. You can go in for other issues later.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః సార్, మా డిమాండ్ ఏమంటే ఆ 26 జీఓల తాలూకు ఫైళ్లను సభలో పెట్టాలి. దాని మీద ఈ సభ చర్చించాలి. ఆ ఫైళ్లని మీ దగ్గర పెట్టమన్నాం. మీ దగ్గర ఫైల్స్ పెడితే ఈ సభలో డిస్కస్ చేద్దాం సార్. మంత్రులు సిద్ధంగా వుంటే, ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంటే ఫైళ్లను పెట్టమనండి సార్. 26 జీఓల ఫైళ్లను పెట్టమనండి మాట్లాడదాం.

MR. SPEAKER: If you insist I can call for …

శ్రీ పి. కేశవ్ః తమరు నిన్న లేరు సార్...

MR. SPEAKER: Please listen me. What I can do is I can call for Floor Leaders' meeting. Other than the two items identified for Short Discussion if all of you sit with the Government and come to some resolve, then we can work out when these issues can be taken up. If agreed to by all the parties and the Government we can take up these issues. But, let us not take up this issue on a priority today, itself. The business of the House is already listed.

SRI AKBARUDDIN OWAISI: Sir, we can take up the issue of corruption first as it is most important issue today. All the opposition parties are agreeing to this.

(Interruptions)

MR. SPEAKER: Please listen. The discussion on Power has to go on. The Short Discussion on the Power situation in the State has to go on. Then, we have also some different issues. Most of the Members are looking for expressing their views. A lot of new Members are looking for expressing their views on different

issues. A lot of Members are looking for participating in the business of the House. We must allow time for Question-Hour and Zero-Hour. Petitions are also there. We must have to take up these issues. Please facilitate for functioning of the House smoothly.

SRI. P. KESHAV: Let's advise the Government. Let them come forward for a smooth discussion.

MR. SPEAKER: Yes. Today, I have received five different adjournment motions and I have disallowed all of them. Please co-operate. Let us take up business of the House. We have a lot of issues. Still opportunity is there. Demands are there. Please co-operate.

శ్రీ డి.నరేంద్ర కుమార్ః స్పీకర్ గారికి మేం చెప్పేదేమంటే ప్రధాన ప్రతిపక్షం గొంతునొక్కే ప్రయత్నం ఈ సభలో జరుగుతోంది సార్. ఇది సభకు మంచిది కాదు సార్.

MR. SPEAKER: Please co-operate. Let us move on with the Question-Hour. Q. No. 5166. Minister for Major Industries.

(ఈ సందర్భంలో తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ** • మంత్రులను తొలగించాలి, అక్రమ జీఓల ఫైళ్లను సభలో పెట్టాలి, ** మంత్రులను తొలగించాలి' అని వ్రాసి వున్న ప్లకార్డులను చేబూని, ** మంత్రులను బర్తరఫ్ చేయాలంటూ నినాదాలు చేయసాగారు.)

## నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కు

ప్రశ్న నెం. 131 (5166)

శ్రీ జి. వీర శివారెడ్డి (కమలాపురం)- గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సి.కె. దిన్నె మండలంలో కొప్పర్తి మెగా పారిశ్రామిక పార్క్ కోసం ఇప్పటి వరకు సేకరించిన భూ విస్తీర్ణం ఎకరాలలో ఎంత;

ఆ) సదరు పారిశ్రామిక పార్క్‌లో ఏర్పాటు చేసే పరిశ్రమల వివరాలు ఏమిటి;

ఇ) సదరు పారిశ్రామిక పార్కులో మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు (డా. జె. గీతా రెడ్డి) :**

---

• Expunged as ordered by the Chair

అ) కడప జిల్లాలోని సి.కె. దిన్నె మండలంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ లిమిటెడ్ 4532 ఎకరాల 10 సెంట్ల భూమిని సేకరించింది.

ఆ) కొప్పర్తిలోని మెగా పారిశ్రామిక పార్క్‌లోని పరిశ్రమల వివరాలను తెలిపే 1వ వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) (1) కొప్పర్తి మెగా పారిశ్రామిక పార్కులో ప్రాధమిక సర్వే (మొత్తం స్టేషన్ సర్వే) పనిని నిర్వహించడం జరిగింది.

(2) కడప-బళ్లారి నుండి కొప్పర్తి వద్ద మెగా పారిశ్రామిక పార్క్‌కు అప్రోచ్ రోడ్డును (రైల్వే క్రాసింగ్, మెగా పారిశ్రామిక పార్క్ ముఖ ద్వారం మధ్యలో ) ఏర్పాటు చేసే పని పురోగతిలో ఉంది.

(3) పెన్నా నదిపై ఆదినిమ్మయ్యపల్లి ఆనకట్ట నుండి కొప్పర్తి వద్ద మెగా పారిశ్రామిక పార్కు యూనిట్లకు నీటి సరఫరాను సమకూర్చడానికి ప్రతిపాదించడమయింది. సాగునీటి అధికారుల నుండి నీటిని పొందడానికి అనుమతిని కోరడమయింది. కర్నూలు జిల్లాలోని సాగునీటి శాఖ చీఫ్ ఇంజనీరుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ లిమిటెడు ప్రతిపాదనను సమర్పించింది. ఇది ప్రాసెస్‌లో వుంది.

(4) ఎస్టేట్ రోడ్డు ప్రక్కన ఎలక్ట్రికల్ లైన్లను సమకూర్చడానికి ప్రతిపాదించడమయింది. తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ లిమిటెడు ప్రతిపాదనను సమర్పించడమయింది. ఇది ప్రాసెస్‌లో ఉంది.

శాసనసభ ప్రశ్న నెం. 5166 లోని (బి) ఖండానికి సమాధానం

కొప్పర్తిలోని మెగా పారిశ్రామిక పార్కులోగల పరిశ్రమల వివరాలు

| వరుస సంఖ్య | యూనిట్ పేరు | కార్యకలాపం | స్థితి |
|---|---|---|---|
| 1. | వెన్‌శివ్ ఫార్మా కెమ్ ప్రైవేటు లిమిటెడ్ | యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్, ఇంటర్ మీడియేట్స్ | పని జరుగుతున్నది. |
| 2. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ | వ్యవసాయ - ఉద్యానవన ప్రక్రియ సౌకర్యము | అమలులో ఉంది. |
| 3. | ఎస్.ఎం.హెచ్ మెటల్ & పవర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఫెర్రో అల్లాయిస్ (అల్లాయిస్ మాంగనీస్, సిలికాన్) | అమలులో ఉంది. |
| 4. | బిందు ఫైరోకెమ్ ఇండస్ట్రీ | కార్బన్ / కార్బన్ బ్లాక్ & ఇతరత్రా ఇనార్గానిక్ సమ్మేళనాలు ఎన్ఇసి | అమలులో ఉంది. |
| 5. | ఆర్. ఆర్. కెమికెల్స్ | బేరియం కార్బోనేట్<br>బేరియం నైట్రేట్<br>బేరియం సల్ఫైడ్<br>సోడియం సల్ఫైడ్ పొరలు., | ఇటీవలే కేటాయించడమయింది. |
| 6. | ఎస్. ఎస్. కెమికల్స్ | బేరియం కార్బోనేట్<br>బేరియం సల్ఫైడ్<br>సోడియం సల్ఫైడ్ పొరలు., | ఇటీవలే కేటాయించడమయింది |
| 7. | కృష్ణభారతి పల్వెరైజింగ్ ఇండస్ట్రీ | చర్యాశీల కార్బన్ | ఇటీవలే కేటాయించడమయింది |
| 8. | పద్మావతి కార్బన్స్ | బారైట్ పొడి | ఇటీవలే కేటాయించడమయింది |

(ఈ సందర్భంలో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు 'గల్ఫ్ బాధితులను వెంటనే ఆదుకోవాలి' అని వ్రాసి వున్న ప్లకార్డులు చేతబూని స్పీకర్ పోడియం వద్దకు చేరుకోగా, ఎంఐఎం పార్టీ సభ్యులు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని సభకు అంతరాయం కలిగించసాగారు.)

(ఇదే సందర్భంలో టిడిపి సభ్యులు 'అక్రమ జీఓల ఫైళ్లను సభలో పెట్టాలి.. ఇదేమి రాజ్యం, ఇదేమీ రాజ్యం ** • రాజ్యం, ** రాజ్యం' అంటూ నినాదాలు చేస్తుండటంతో సభకు తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: No slogans in the House, please. The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 9.10 A.M)

ఉ.10.10

**(విరామానంతరం సభ ఉదయం గం.10.10 లకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## సభా కార్యక్రమం

(సభ ప్రారంభమైన వెంటనే తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు ' గల్ఫ్ బాధితులను వెంటనే ఆదుకోవాలి' అనే పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తుండగా, ఎంఐఎం పార్టీ సభ్యులు కూడా గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరుకొని అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: All the Questions included in the day's agenda have been postponed.

All Papers included in the day's agenda are deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

1) A copy of the 1st Annual Report of the Andhra Pradesh Gas Infrastructure Corporation (P) Limited for the year 20009-2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

• Expunged as ordered by the Chair

## 2012, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి) (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

MR. SPEAKER: Now, I will request the Minister for Revenue to move the motion for introduction of the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2012.

1) SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2012."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2012."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

## 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI M MAHEEDHAR REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.6586,37,62,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

(Interruptions Continued)

I will certainly seek the opinions of all the Floor Leaders. Kindly resume your seats.

## సభా కార్యక్రమం

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) ః (మైకు లేకుండా) స్పీకర్ గారు ఇది మంచి పద్ధతి కాదు. అసెంబ్లీని నడిపే విధానం ఇది కాదు. ఇదే మాదిరిగా మీరు హౌసును నడపాలనుకుంటే అందరి ఒపీనియన్ తీసుకోండి, హౌసులో డిస్కస్ చేయండి. వాళ్ల లాగా మేము చెడ్డ పేరు తెచ్చుకోవడానికి సిద్ధంగా లేము. ఇది అసెంబ్లీ. మీరు స్పీకర్‌గా ఒక్క విషయం చెప్పండి. నా వల్ల కాదని చెప్పండి. ప్రతి అయిదు నిమిషాలకు అడ్జెర్న్ చేసుకోని పోవడం చాలా బాధాకరం, దారుణం, ఇది మంచి పద్ధతి కాదు. హౌసుకు రావాలంటే సిగ్గుపడుతున్నాను. ఇది హౌసా అండీ..

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః చంద్రబాబు నాయుడు గారికి మైక్ ఇవ్వండి సార్.

MR.SPEAKER: I will take the opinions of all the Floor Leaders. మైక్ ఇస్తానండి. But first I will request the Members to go back to their respective seats.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః (మైకు లేకుండా) మేము అబ్జెక్ట్ చేస్తే You take action. You suspend us. హౌస్ మీద మీకు బాధ్యత ఉంది. హౌసును రన్ చేయాల్సింది మీరు, వాళ్లు కాదు. లేకపోతే నిరవధిక వాయిదా వేసుకొని వెళ్లిపోండి. It is very bad.

( శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

SPEAKER: Try to facilitate the business in the House. But first call back your Members to their respective seats.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః (మైక్ లేకుండా) హౌసు నడవాలి, అడ్జెర్న్ కావడానికి వీల్లేదండి.

SRI AKBARUDDIN OWAISI : (without mike) Sir, the Hon’ble Minister is ready to give the Statement. Now, corruption is everywhere and it should be discussed here.

MR. SPEAKER: Certainly it will be done. I will take the opinions of all the Floor Leaders. I will also give you an opportunity. I will also give an opportunity to the Leader of the Opposition. Please call back your members.

శ్రీ టి.హరీష్‌రావు (సిద్ధిపేట) ః (మైక్ లేకుండా) సార్ అక్బరుద్దీన్ ఓవైసీ గారికి మైక్ ఇవ్వండి సార్

SRI AKBARUDDIN OWAISI: (without mike): Sir, under which rule are you giving them permission to protest? Let us have a debate in detail about corruption from the year 1995 onwards. Let us have a discussion on this.

SRI N. CHANDRABABU NAIDU: (without mike): Sir, we are not scared of such a discussion. We are ready to debate on that.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! منسٹر صاحب کو Statement دینے دیجئے۔ آج کرپشن کتنا بڑھ گیا ہے؟ کھانے والے کھا رہے ہیں، اور لوٹنے والے دونوں ہاتھوں سے لوٹ رہے ہیں۔ آخر یہ سلسلہ کب تک چلے گا؟ اس سے پہلے اُن لوگوں نے لوٹا اور اب یہ لوگ لوٹ رہے ہیں۔ اوقافی جائیدادوں کو باپ کی جاگیر سمجھ کر لوٹا گیا۔

SRI AKBARUDDIN OWAISI: (without mike): Sir, the Hon'ble Minister came on record and said that they will give a statement. Then why is the Government running away from the discussion? Yesterday, we had already expressed our views. Sir, there is a clear match fixing in between the Government and the opposition.

(Interruptions continued)

ఉ. 10.20

SRI AKBARUDDIN OWAISI: Sir, the wakf lands have been given away left and right. The major opposition party is saying that we have collided with the ruling party. Sir, never in the history, 6 Ministers and 8 IAS Officers were served notices by the Hon'ble Supreme Court. Sir, why don't you suspend us, we will go away. Sir, we are very firm on the issue of corruption. The issue of corruption cannot be closed by merely lodging a protest.

MR.SPEAKER: I understand your concerns. All that I am saying is to go back to your seats. I am going to convene Floor Leaders meeting and elicit the opinions of all the Floor Leaders, including Leader of Opposition. I will certainly take a decision. Kindly go back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

SRI AKBARUDDIN OWAISI (WITHOUT MIKE): Sir, what is wrong in having a debate on this issue. Today there is corruption in almost all the Departments such as Irrigation, Mining, Wakf lands etc. We want a clarification from the Government.

MR.SPEAKER: I will certainly give an opportunity, but, first call back your Members.

SRI AKBARUDDIN OWAISI (WITHOUT MIKE): Sir, all the Opposition Parties agreed for a debate. Then what is the problem? The Minister has also told

that he is ready for the debate. Opposition Parties are ready for the debate. Everybody is ready for the debate. Then let us have the debate.

(INTERRUPTIONS FROM AIMM CONTINUED)

(కొందరు తెలుగుదేశం సభ్యులు వారి స్థానాల వద్ద నిలబడి "** • మంత్రులపైన చర్చ జరగాలి" "26 జి.ఓల ఫైళ్లను సభలో పెట్టాలి" అనే నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Mr.Owaisi, kindly call back your Members. Kindly co-operate with the Chair. Let the Government give its opinion. Let us try to run the House. Please ask your Members to resume their seats. I have been repeatedly saying that. First, call back your Members to their respective seats, then register your views. I am willing to take the opinions of all the Floor Leaders. I will also give you an opportunity while doing so.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! چیر کے فیصلہ کرنے سے پہلے مناسب ہوگا کبھی Opposition Parties سے مشورہ کرلیا جائے۔ آپ ہاؤز کا opinion بھی لے لیجئے۔

MR.SPEAKER: The Chair cannot take the collective opinion of the House. Then only the Chair can take a decision.

ఉ.10.30

I am willing to take all the opinions. I will give the mike to all the Floor Leaders. I would warn the Members, to please cooperate. The House can only work well, if all the Members cooperate.

(Interruptions from AIMIM Members standing at the Podium)

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం ).

Yes. Mr. Owaisi, please call back your Members and express your opinion. I will certainly give you an opportunity. .

(Repeated Interruptions)

Please go back to your seats. Mr. Owaisi, please call back your Members. Please cooperate. Mr. Owaisi, I am repeatedly saying that we will take the opinion of all the Floor Leaders. Repeatedly I am saying that. Please call back your Members.

---

• Expunged as ordered by the Chair

(Sri Akbaruddin Owaisi tried to speak without mike)

Please sit down. దయచేసి కూర్చోండి. We will request the Leader of the House to intervene. I will request the Leader of the House to intervene. Please go back to your seats. Let the Leader of the House speak. Please sit down. దయచేసి మీరు కూర్చోండి.

(A.I.M.I.M. సభ్యులు పోడియం వద్ద నుంచి వారి స్థానాల్లోకి వెళ్లారు)

There are some Hon'ble Members, whose decibel levels are very high, that's why I am not giving the mikes. Yes, Leader of the House.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): స్పీకర్ సార్, మీరు డిస్కషన్‌కు తీసుకోవాలనుకున్న అంశం ఏదైనా కూడా, నిబంధనల ప్రకారం ఉంటే చర్చకు తీసుకోండి. మేం దేనికి వెనుకాడమనేది మొదటి నుంచి చెబుతున్నాం. మేం అదే స్టాండ్స్ పైన ఉన్నాం. అందుకు సంబంధించి, అంటే ఆ 26 జి.ఓ.లకు సంబంధించి, Highest Investigative Agency in the Country, C.B.I. ఇన్వెస్టిగేట్ చేస్తోంది. ఆ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి కొన్ని కేసులు రిజిష్టరై ఉన్నాయి. సుప్రీమ్ కోర్టులో కూడా అవే జి.ఓ.ల గురించే కేసులు వేయడం జరిగింది. మేం కోరేదేమిటంటే, నిబంధన ప్రకారం ఏ చర్చకైనా సరే, ఏ విధంగా అనుమతించాలని ఉంటే, ఆ విధంగా మీరు చర్చకు అనుమతించండి. మేం అందుకు ఖచ్చితంగా కట్టుబడి ఉంటాం. మీరు అనుమతించినట్లైతే, వాటి పైన ఖచ్చితంగా డిబేట్ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఇక్కడ ఉన్న సమస్యేమేటంటే, ఒకటి కోర్టులో ఉంది, సబ్‌జుడీస్, రెండవది వాటి పైన Highest Investigative Agency in the Country, C.B.I. ఇన్వెస్టిగేట్ చేస్తోంది. వాటి పైనే మళ్లీ మనం చర్చ చేయొచ్చా, లేదా, అనేది మీరు నిబంధనల ప్రకారం చేయండి, మీరు నిబంధనలప్రకారం చేయొచ్చంటే, మాకేమి అభ్యంతరం లేదు. ఇక్కడున్న అంశమేమిటంటే, అక్కడ కోర్టులో నడుస్తున్న అంశంపై చర్చకు పట్టుపట్టడం సమంజసం కాదనిపిస్తోంది. ఎందుకంటే, కోర్టులో కేవలం "issue notice" అని మాత్రమే వచ్చింది, అంతకు మించి ఏమి రాలేదు. ఇంకా నోటీస్‌లు ఎవరికి కూడా అందలేదు. దాన్ని బట్టి మీరు నిర్ణయం తీసుకోండి. అవినీతి గురించి గానీ, కరప్షన్ గురించి గానీ, ఎప్పుడైనా, ఎక్కడైనా సరే చర్చ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ హౌస్‌లో ఎన్నోసార్లు చర్చ చేశాం, ఇంకనూ చర్చ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. ఎక్కడ వెనుకాడం. కానీ, నియమ, నిబంధనల ప్రకారం మీరు ఏ విధంగా చర్చ చేయాలనేది నిర్ణయిస్తే, మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు, మాట్లాడండి.

SRI AKBARUDDIN OWAISI: Sir...........

MR.SPEAKER: I will give you the mike after that. Please sit down Mr.Owaisi. I will give it to you.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు: No, No, that is exactly what we are demanding, In fact, I am demanding what you are demanding. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఏదైతే చెప్పారో, అది కరెక్టు కాదు. ఎందుకంటే, శాసనాలు చేసేది మనం, చర్చలు చేసేది మనం. కోర్టులో గానీ, ఎక్కడ గానీ, దీనికి, దానికి కంటెమ్ప్ట్ గానీ, ఇంకొకటి గానీ, ప్రాబ్లమ్ లేదు. కొన్ని ప్రెసిడెంట్స్ ఉన్నాయి. ఈ రోజు 2G స్పెక్ట్రమ్ కేసు కూడా సుప్రీమ్ కోర్టులో ఉంది. సుప్రీమ్ కోర్టు day to day monitor చేస్తుంది. అదే విధంగా సి.బి.ఐ. విచారణ చేస్తోంది, అదే విధంగా జె.పి.సి. ఎంక్వైరీ జరుపుతోంది, అదే విధంగా Central Vigilance Commission కూడా ఎంక్వైరీ జరుపుతోంది, మరియు even C.A.A.G. report ఇచ్చింది. అదే విధంగా పార్లమెంట్ పి.ఏ.సి. కూడా దాని పైన డిస్కస్ చేసింది. అన్నింటి పైన పార్లమెంట్‌లో కూడా చర్చ జరిగింది. మనం గుర్తుపెట్టుకోవాల్సిందేమిటంటే, simultaneous గా అన్ని ఏజెన్సీలు కూడా అన్ని కోణాల్లో విచారణ జరిపి, అందులో తప్పు జరిగిందనే విషయంపై వారి, వారి డ్యూటీ వారు చేస్తున్నారు. అన్ని విషయాలపై ఆ ఏజెన్సీలు ఎగ్జామిన్ చేస్తున్నాయి. అలాంటి సందర్భంలో ముఖ్యమంత్రి గారు అలా మాట్లాడడం సమంజసం కాదు. సి.బి.ఐ.లో ఉందని, సుప్రీమ్ కోర్టులో ఉందని, నోటీస్‌లు మాత్రమే ఇచ్చారని, ఇది వాస్తవం కాదనే విధంగా వారు మాట్లాడే పరిస్థితికి వచ్చారు. కానీ, అది కరెక్టు కాదు. అన్ని డిస్కస్ చేద్దామని మీరు చెప్పండి. ఈ రోజు ఏడవ రోజు. నేను ఒవైసీ గారికి కూడా ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఏడవ రోజు కూడా ప్రభుత్వం చర్చ చేయడానికి ముందుకు రాకుండా మొండిగా ప్రవర్తిస్తుంటే, మీరేం చేస్తున్నారంటే అధ్యక్షా, సభను అడ్జార్న్ చేసేసి వెళ్లి పోతున్నారు. wrong message పోతోంది. పబ్లిక్‌లో ఈ అసెంబ్లీ పైన నమ్మకం పోయే పరిస్థితి వస్తోంది. సభలో చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. కరెంటు విషయం, త్రాగు నీటి సమస్య, కరువు పైన, రైతాంగం సమస్యలు చర్చించాల్సినవి చాలా ఉన్నాయి. నేను మిమ్మల్ని కోరేదేమిటంటే, ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేయండి. డిబెట్ చేయండి, డిస్కస్ చేయండి, అవసరమైతే ఇన్ఫర్మేషన్ ఇవ్వమని మీరు డైరెక్ట్ చేయండి, సభ యొక్క హుందాతనాన్ని కాపాడండి, సభను వాయిదా వేసే పరిస్థితి రాకుండా చూడవల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాం. మా పార్టీ తరపున చాలా స్పష్టంగా ఏవైతే ఫైల్స్ ఉన్నాయో, అవన్నీ మీ ముందు ఉంచాలి, హౌస్ ముందు పెట్టాలి, రెండవది, డిబెట్ జరగాలి, వాటి పైన డిస్కషన్ జరగాలి, అందుకు ప్రభుత్వం ముందుకు రావాలి.

ఉ.10.40

మా పార్టీ తరపున చాలా స్పష్టంగా డిమాండ్ చేసేది ఏమిటంటే, ఉన్నటువంటి ఫైల్స్‌ని బయట పెట్టాలి. రెండవది చర్చ జరగాలి. ప్రభుత్వం ముందుకు రావాలి. ఏదో నెపం చెప్పి తప్పించుకునే పద్ధతి కరెక్ట్ కాదు. మా అభిప్రాయం అయితే ఎట్టి పరిస్థితిలో కూడా డిబేట్ అనేది జరగాలి. సభను ఆడ్జర్న్ చేయడానికి వీలు లేదు. నిన్న మాట్లాడేటప్పుడు డెప్యూటీ స్పీకర్ గారు ఎందుకు మాట్లాడడానికి టైమ్ అలాట్ చేశారో తెలియదు, అక్బర్ గారు పర్మిషన్ తీసుకున్నారు. టకామని అడ్జర్న్ చేసి వెళ్లిపోయారు. తరువాత మేం అందరం స్పెక్టేటర్స్‌గా ఉండే పరిస్థితి ఉంది. ఇది మంచి పద్ధతి కాదు. డిబేట్ జరగాలి. ఫైల్స్ పెట్టాలి. దీని మీద చర్చ జరగాలి. ముఖ్యమంత్రి గారు చర్చకు ముందుకు వస్తే సమస్య లేదు. ఆయన ముందుకు రాకపోతే ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేసే అధికారం మీకు ఉంది. ఆ విధంగా డిబేట్ చేయండని కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి ః గౌరవ ప్రతిపక్ష నాయకులు సభలో ఏ విధంగా అయినా చర్చ చేయాలన్నారు. వారు ఛెయిర్‌ని డిక్టేట్ చేయడం ఎంతవరకూ సమంజసం? వారు బాధ్యత కలిగిన నాయకులు, అంత ఆవేశంతో ఊగిపోతున్నారు. అంత ఆవేశంతో ఊగిపోవలసిన అవసరం ఉందా? మేము ఎందుకు బాధపడతున్నామంటే, ఛెయిర్‌ని గౌరవించవలసిన వారే ఆ విధంగా వ్యవహరించడం అందరికి బాధ కలుగుతోంది. సభలో వారు అందరికీ సీనియర్ నాయకులు. రెండు సార్లు ముఖ్య మంత్రిగా చేశారు. వారు స్పీకర్ కుర్చీకి ఇచ్చే గౌరవాన్ని ఇవ్వకుండా బ్లాక్‌మెయిల్ చేసే పద్ధతిలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఎంతవరకూ సమంజసం? గౌరవ ప్రతిపక్ష నాయకులు అందరికి ఆదర్శంగా ఉండాలి. ఊగిపోతూ, ఆవేశంతో మాట్లాడుతూ ఉంటే నాకు బాధ కలుగుతోంది. వారి ఆరోగ్యం ఏమవుతుందో అని నాకు ఆందోళనగా ఉంది.

శ్రీ పి. కేశవ్ ః డిమాండ్ చేయడానికి, డిక్టేట్ చేయడానికి వారికి తేడా తెలియడం లేదు.

MR.SPEAKER: These are very sensitive mikes. You do not have to raise your voice so loud. I have given an opportunity to Sri Harish Rao.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట)ః అధ్యక్షా, ఇక్కడ ఏమి జరుగుతోందంటే, అందరూ చర్చకు సిద్ధమే అంటున్నారు. అయితే ఎవరు అడ్డుకుంటున్నారు? ప్రజలు ఏమి ఆలోచన చేస్తున్నారు? సభలో, బయట సవాళ్లూ, ప్రతి సవాళ్లూ, చర్చకు సిద్ధమని వారు చెబుతున్నారు. చర్చ కావాలని మేము చెబుతున్నాము. కానీ చర్చ జరగడం లేదు. ఎవరు దీనికి బాధ్యులని ప్రజలు గమనిస్తున్నారు. సభ మీద ఉండే గౌరవం పోయే అవకాశం ప్రజలకు ఉంది. తమ ద్వారా మేము కోరేది ఏమిటంటే, చర్చ జరగడం ద్వారా కోర్ట్‌ని ఇన్‌ఫ్లుయన్స్ చేయలేము, డైరెక్షన్ ఇవ్వలేము. చర్చ జరిగితే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి. ఎవరు కరెక్ట్, ఎవరు రాంగ్, ఎవరు తప్పనేది ప్రజలకు తెలుస్తుంది. 1995వ సంవత్సరం

నుండి జరిగిన వాటిపై చర్చ జరగాలని అక్బర్ చెబుతున్నారు. అప్పటి నుండి జరిపించండి. అవసరమయితే, సాయంత్రం సమావేశాన్ని పెట్టండి, రెండు రోజులు ఎక్స్‌టెండ్ చేయండి. పూర్తి స్థాయిలో చర్చించవలసిన అవసరం ఉంది. కేవలం 10 నిమిషాలు చెప్పి ప్రొటెస్ట్ చేసి ముగిస్తే, ప్రజలు ఏదో మ్యాచ్ ఫిక్సింగ్ అయిందని అనుకుంటారు. అలా అయితే తప్పుడు సంకేతాలు పోతాయి. దీనిలో మ్యాచ్ ఫిక్సింగ్ అయిందనే అభిప్రాయం ప్రజలలో కలుగుతుంది. దీని మీద ఎటువంటి భేషజాలకు పోకుండా అవసరమయితే ఈ రోజు, రేపు సాయంత్రం సమావేశం పెట్టి పూర్తి స్థాయిలో చర్చ జరపాలి. రికార్డులన్నీ టేబుల్ మీద పెట్టాలి. సభ్యులు ఏది కోరినా, పూర్తి స్థాయిలో చర్చ జరిపే అవకాశం ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము.

SRI AKBARUDDIN OWAISI: Hon’ble Speaker Sir, to continue with the demands which my Party had made yesterday in this House, I would like to once again come on record and say that Andhra Pradesh has turned into a ‘Scam Pradesh” and nobody can deny this. Whether it is the irregularities in Irrigation Projects, in land allotments or SEZs. or mining or liquor mafia, everywhere irregularities have been committed and never in the history of the State of Andhra Pradesh, six Ministers’ were issued notices by the Hon’ble Supreme Court. It is the first time in the history of State of Andhra Pradesh and not only that Sir, eight IAS officers have been served with notices and it is such a situation where corruption has reached its pinnacle. It is touching the sky. There are allegations that because of the mis-management by the Government, corruption has occurred and if I may be permitted, I would say that corruption is spreading fast like cancer. It may soon acquire the proportion of aids and we all need to fight it together. Sir, in this particular issue, we have always been firm that we wanted a discussion on the subject and we have also stood by the demand made by the Opposition Party that we have to have a debate. If I am wrong, I may be corrected by your kind self. In the Business Advisory Committee, not one but five options were given by the Opposition Parties and out of the five options, none was acceptable for the Government. It was me who said that in case these five options are not acceptable to you, please tell us as to what is acceptable to you but the Government did not come up with anything. Now the major Opposition Party has agreed and has also been demanding. I just heard the Hon’ble Leader of the Opposition, Chandrababu Naidu Saheb saying that they want a debate on this subject and that they want all the relevant files to be tabled either in your chamber or in this House and the other political parties are also making the same demand that they want to discuss on this subject. We are also demanding the same. We want a discussion. When yesterday the Hon’ble Minister for Revenue came on record and said that the Government is prepared for discussion. Corruption is a very serious issue. Few might have got me wrong. Sir, we have lost six days of business on this one issue. We wanted to have a discussion. On this one issue, we have lost seven days and after that not me, the other political parties had agreed upon lodging a formal or a token protest and 15 minutes time was also allocated to major opposition party and five minutes to MIM. I might be wrong but what I stood to understand and believe is that I read in

today's Deccan Chronicle also that an understanding had happened between the Congress and the Opposition Parties and said that MIM played a spoilt sport.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

If you want to react, you can.

ఉ.10.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మొన్నటికి ఆరవ రోజు. ఈ రోజు 8వ రోజు. ప్రభుత్వం మొండిగా ఉంది. మొండెద్దుల బండి మాదిరి తయారు అయింది. బండగా ప్రవర్తిస్తున్నారు. నిన్న అక్బర్ గారు లేరు. నా రూమ్‌లో సిపిఐ, సిపిఎం, లోక్‌సత్తా పార్టీ వారంతా కూర్చున్నాము. చాలా ఇష్యూస్ ఉన్నాయి. ఈ ఇష్యూస్ మీద ప్రొటెస్ట్ చేసి బయట ఫైట్ చేద్దామన్నాము. అక్బర్ గారు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. అవినీతి మీద అవిశ్వాస తీర్మానం మూవ్ చేసింది తెలుగు దేశ పార్టీనే. రాజశేఖర రెడ్డి గారు కాదు. చాలా కేసుల మీద బయట ఫైట్ చేస్తున్నాము. మేము వాటి మీద పోరాడాము కాబట్టి మా మీద తప్పుడు కేసులు కావాలనే వారు పెట్టారు. అవి కూడా ఫైట్ చేస్తున్నాము. వారు మా మీద పెట్టినా భయపడడం లేదు. ఇంతకుముందు ఒకసారి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మీద 14 రోజులు సభను స్టాల్ చేయడం జరిగింది. అవినీతి మీద తెలుగు దేశం పార్టీ రాజీపడే సమస్య లేదు. రాజీ పడము, రాజీ పడబోము. ఆ ప్రశ్నే లేదు. ఒకసారి ప్రభుత్వం మొండికేసి ముందుకు వెళ్లకపోతే మేము ఏమి చేయాలి? సభలో ఎందుకు ఇంక? ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేయవలసిందిగా తమరిని అడిగాము. మీరు చేయలేదు. ఇంక మాకు ఆప్షన్ ఏది? ప్రజలు మిమ్ములను అపార్థం చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. అపోజిషన్ పార్టీ సభ్యులందరూ కూర్చొని డిసైడ్ చేశాము. మేము సిద్ధంగా ఉన్నాము. మేము వదిలిపెట్టము. నూరు శాతం వదలము. లాజికల్‌గా కన్‌క్లూషన్‌కు తీసుకువెళ్లేవరకూ వదిలే సమస్య లేదు. మేము క్లియర్‌గా ఉన్నాము.

మద్యం మీద మేము పోరాడాము. ప్రభుత్వం ఎంత బరితెగించిందంటే, నిన్న క్యాబినెట్‌లో ఏమంటున్నారంటే, ఏసిబి ఎంక్వైరి ఎలా చేయించారని మంత్రులు క్వశ్చన్ చేసే పరిస్థితి వచ్చింది. ఇరిగేషన్‌లో ఎంత కరప్షన్ జరిగిందో అందరికి తెలుసు. ఇరిగేషన్‌కి సంబంధించి ఎంతో భయంకరంగా చర్చ జరిగింది. మేము గట్టిగా పట్టుకున్నాము. మొన్ననే పోలవరం టెండర్స్ క్యాన్సిల్ చేశారు. నిన్న జైలుకి వెళ్లిన ఒక అధికారి ప్రకాష్‌రావును మళ్లీ అడ్వైజర్‌గా పెట్టారంటే ఈ ప్రభుత్వం బరి తెగించి లెక్క చేయకుండా ఎవరూ ఏమీ చేయలేరని అనుకుంటోంది. ఇందాకే ఒక మాట చెప్పాను. The day will come, ఇదే విధంగా పని చేస్తే, వారందరూ జైలుకి వెళ్లే పరిస్థితి వస్తుందని నేను పదే పదే చెబుతున్నాను, ఇప్పుడూ చెబుతున్నాను. ఆర్‌టిఏ క్రింద ఫైల్స్ ఇస్తారు, సిబిఐ వారికి ఫైల్స్ ఇస్తారు,

కోర్టుకి ఫైల్స్ ఇస్తారు. అత్యున్నతమైన సభ, పవిత్రమైన ఈ సభలో డిబేట్ లేదు. మేము మళ్లీ డిమాండ్ చేస్తున్నాము.

అక్బర్ గారికి తమ ద్వారా చెబుతున్నాను. తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ లాలూచీ పడదు, 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీతో కలవము, కలవబోము, వారు అప్పుడప్పుడు సపోర్ట్ చేస్తున్నారు. అదీ పొలిటికల్‌గా. నేను కాదనను. నిన్ననే నామినేషన్ సమయంలో కూడా వెంట వెళ్లి ఇచ్చారు. అక్బర్ గారిని కూడా డిమాండ్ చేయమంటున్నాను. అందరం కలిసి పోరాడదాము. అవినీతి మీద ఈ ప్రభుత్వాన్ని ఎండగట్టి, అవసరమయితే దేనికయినా తెలుగు దేశం పార్టీ సిద్ధంగా ఉంది. ఈ సభలో చర్చ జరగాలి. ఫైల్స్ పెట్టాలి. పోలవరం గురించి చెప్పారు. చర్చ చేస్తామని పారిపోయే పరిస్థితి వచ్చింది. సభాపతి గారు మా రెస్క్యూకి రావాలి. ప్రజల విశ్వాసాన్ని పొందాలి. అలా జరగాలంటే ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేయండి. ఆటోమాటిక్‌గా అవుతుంది. వెంటనే చర్చను తీసుకోమని చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నాకు కౌన్సిల్‌లో క్వశ్చన్స్ ఉన్నాయి. ఇక్కడ రికార్డ్స్ స్ట్రైట్ చేయవలసిన అవసరం ఉంది. 7 రోజుల విలువైన సభా సమయం వృధా అయింది. కోట్లాది రూపాయల ప్రజా సొమ్ము దుర్వినియోగం అవుతోంది. సభలో ప్రశ్నోత్తరాలు లేవు. మిగిలిన బిజినెస్ జరగడం లేదు. ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. రైతులు,పవర్, ఎంఎస్‌పి, కరువు మొదలైన అంశాలు చర్చకు ఉన్నాయి. కరువుకి సంబంధించి సబ్జక్ట్ ఎప్పుడైనా రావచ్చు అని నేను అధికారులతో చర్చించి అంతా సిద్ధంగా ఉన్నాను. దురదృష్టం ఏమిటంటే, అవసరం ఉన్నప్పుడు సభ జరగాలి. లేదన్నప్పుడు లేదనే పద్ధతిలో జరుగుతోంది. ఒక గంటకు రూ.1,48,188 లు ఖర్చు అవుతోంది.

నిన్నటి రోజు మిత్రులు అక్బర్ ఆందోళన వ్యక్తం చేస్తూ అవినీతి బాగా పెరిగిపోతోంది, సుప్రీం కోర్ట్ 26 ఉత్తర్వుల మీద ఇచ్చిన నోటీసులకు సంబంధించే కాదు, 1995 నుండి వక్ఫ్ భూములకు సంబంధించి, లిక్కర్‌కి సంబంధించి, వివిధ భూములకు సంబంధించి, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అనేకం ఉన్నాయి, వాటన్నింటి మీద సమగ్రమైన చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దానికి నేను రెస్పాండ్ అవుతూ చెప్పింది ఏమిటంటే, ఈ సభలో అవినీతి మీద చర్చించడానికి ప్రభుత్వం వెనుకంజ వేసే సమస్య లేదు. దయచేసి గుర్తు పెట్టుకోవాలి. అప్పుడు రెండు, మూడు రోజులు చర్చ జరిగింది. ఇరిగేషన్‌కి సంబంధించి ప్రాజెక్టుల మీద దాదాపు 12,13 రోజులు చర్చ జరిగింది. మేము ఎప్పుడూ వెనుకకు పోలేదు. భయపడము. ఇప్పుడూ భయపడము. ఈ రోజైనా, రేపు అయినా ఎప్పుడయినా చర్చకు సిద్ధమే. అవినీతి నిర్మూలన కోసం కాంగ్రెస్ పార్టీ గట్టిగా ఉంది, వెనుకకుపోయే సమస్య లేదు. నిన్న మాట్లాడుతూ నేను మరొక అంశం గురించి చెప్పాను. వారు చెప్పిన దానికి సిద్ధంగా ఉన్నాము. సుప్రీం కోర్ట్ ఇచ్చిన నోటీసులకు సంబంధించి మాట్లాడినట్లయితే అది సబ్‌జ్యుడీస్ కాబట్టి స్పీకర్ గారు

నిర్ణయం తీసుకోవాలి. నిబంధనల ప్రకారంగా నిర్ణయం తీసుకోండి. ఇదే సభలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఏలేరు స్కాం, లిక్కర్ స్కాం గురించి సాక్షాత్తూ ఆనాడు ముఖ్య మంత్రిగా ఉన్న చంద్ర బాబునాయుడు గారి మీద సభలో చర్చ జరగాలని అంటే, సబ్ జ్యుడీస్అని అన్నారు. ఎలా సబ్ జ్యుడీస్ అయిందంటే, వారు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. స్టే తెచ్చుకున్న తరువాత మేము చర్చ జరగాలని అడిగితే వారు అప్పుడు ఒప్పుకోలేదు. అప్పుడు ఉన్న స్పీకర్ గారు సబ్‌జ్యుడీస్ అని చెప్పారు. చర్చ జరగడానికి వీలు లేదని అన్నారు. ఆ రోజు ఒక న్యాయం, ఈ రోజు మరొక న్యాయమా? ఇప్పటికి కూడా, We stand by that. వారు సభలో లేనప్పుడు సభ జరగరాదనీ, వారు సభకు వచ్చిన తరువాత సభ జరగాలని అంటే సబబు కాదు. మేము సభ జరగాలి, ప్రతీ అంశం చర్చకు రావాలని కోరేవారము. మేము ఛెయిర్‌ని సంపూర్ణంగా గౌరవిస్తాము. మా సభా నాయకులు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా నిబంధనలకు లోబడి మేమంతా పని చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

MR.SPEAKER: Before I give to Mr.Owaisi, the Chair is to clarify. I will clarify.

(INTERRRUPTIONS)

I need to speak. Please sit down. The Chair needs to speak. Please sit down.

ఉ.11.00

Please sit down. What do you want? Let me clarify. I need to speak. Please sit down. Let me just clarify. On several occasions in the past one week, we have had meetings of the Hon'ble Floor Leaders to somehow overcome this problem and also come with understanding with the Government to facilitate functioning of the House. At-least we have had four times the Floor Leaders meetings in the House. Whatever opinions and demands you have expressed were placed before the Government, and the Government also responded to that in their own way.

Yesterday, the delegation of the Hon'ble Opposition Members had come to my Chambers and suggested a way out to this problem. Unfortunately, You were not part of that delegation and you were not aware of what happened and what I have been told. During that discussion, what it was felt was that, it is better that somehow we resolve this crisis. Let us register our protest, so that the business of the House can go on. Let the House works with its agenda which is approved by the BAC, for which the Government also had come forward and the Government wanted the House to run in a smooth way.

It was nothing to do with one party coming with an Agenda and the other party agreeing to it, that was not the point here. How to make the Government and the House accountable to the people, that was what we thought of. That was the situation yesterday. Accordingly, when all the Members had come here, in order

to complete the business of the House, the Hon'ble Deputy Speaker wanted to regulate the time. That was the only reason and Time was not allotted for discussion. He only wanted to completely, close the business of the day and proceed with the business. That was only said for the purpose of facilitating the business of the House.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, regarding yesterday's issue, as you have just mentioned that a delegation of Opposition Party Leaders had met you and given some suggestions as to how to end this issue. In that, we were not a part of that delegation. You also said that, we have not been informed. Sir, whether we are called or not, whether we are informed or not, is not important here, the issue is important. We are not for that. We have not been called and what understanding has reached in between you.

My submission to you only is that where everybody agrees, that this is a very important issue of the State, as so many scams are hitting our State, for such an important issue and subject, five minutes of protest will do justice to the issue Sir? That is why, my Party and myself have demanded for a debate on this subject.

Sir, when I was speaking about that, I got an opportunity after fifteen to twenty minutes. I should not be interrupted again because I don't lose focus on the subject. The Hon'ble Minister just now said that the matter is sub-judice. I don't agree with the contention of the Government that the matter is sub-judice and we cannot have a discussion. Sir, we are not going into the merits of the allegation, which is for the Courts to decide, and the Courts will decide. Through you, I would like to tell the Government that the Government cannot brush aside the issue of corruption or seek to push it under the carpet and say that the matter is sub-judice. There were many issues which were sub-judice and we had discussion on that. Never in the history, six Ministers have been issued with notices.

Lastly Sir, I would like to ask the Government and the Leader of the House, do you agree or not that corruption has permeated in this State The second question is that does the Government agree? I do not want to name anyone because that Gentleman is not in this House on account of whom notices are served. I hope that everybody has understood this. Does the Government agree that the Gentlemen had made money or had disproportionate assets due to illegal ways and means? If the Government agrees, then **o**n whose support did they make so much of money? Why did they make the money? Is the Government responsible or not?

MR.SPEKAER: You have made primary demand.

SRI AKBARUDDIN OWAISI: Let me complete sir.

اگر آپ مانتے ہیں کہ وہ شخص illegal ways, means and methods سے دولت کمایا ہے، تو کیا اس میں آپ بھی شریک ہیں یا نہیں؟ اگر آپ شریک نہیں ہیں تو ---

why don’t you come and say that we are not involved in that and we are never part of it. Whether the Court and the Enforcement Department are taking action or not? Indirectly you are protecting that Gentlemen and at the same time you say that the corruption is rampant in the State. Please be clear about it. That is why, we say that we need to have a discussion on this subject, it is very important. Sir, I am sorry to say that, lastly, I am not advising the Leader of the Opposition who is a very senior man, but always Sir, it happens that he always loses the focus on the issue. Your focus should be on the issue, rather on MIM or Akbaruddin Owaisi. You have lost the focus on the issue and you are focusing on me. Sir, I will complete sir.

MR.SPEAKER: Leave it.

SRI AKBARUDDIN OWAISI: Sir, MIM has its own identity. Nobody can dictate us Sir. We are not to follow the dictums of the Congress or the TDP. We have our separate identity and we believe in our identity. That is why, we are representing in this House. Our Members might be less. Continuously, for the last fifty years, we have been representing in this House. We have never been part of the Government nor the Opposition Sir. We believe in playing a healthy role and we demand, and when we rise to the occasion to praise the Government for the good doings and right decisions. We always rise to the occasion in pinpointing the wrong decisions of the Government. We do not want to lose the focus.

Sir, our lands have been distributed left and right. I don’t want to go into all those details. Once again I say that let us all not lose the focus. Let us all come together and fight against the corruption. This is what is our demand. Once again I say that if the Government is transparent, if the Government is bold enough, why are they not placing them in the House and why they chose running away from producing and tabling those G.Os. in this august House? Why are they avoiding the debate? Let us have a discussion. Let us debate.

Lastly, I would like to say that this House does not belong only to two major political parties, smaller parties are also entitled to have their say. The CPI and CPM are here. MIM is here. PRP is no longer in existence now. I want to set right the records and say that it is such a big issue, we cannot leave the issue on five minutes of protest. We want discussion and I hope that the Government would come forward for discussion on the subject and I also hope that the Leader of the Opposition will not lose the focus on the issue of corruption.

MR.SPEAKER: Leave it at that.

**ఉ.11.10**

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, ఈ రోజు పెద్దలందరూ కూడా మాట్లాడడం జరిగింది. హౌస్ సజావుగా జరగటానికి ట్రెజరీ బెంచెస్‌తో పాటు మెయిన్ అపోజిషన్‌తో పాటు, ఇతర పార్టీలకు సంబంధించిన వారందరూ కోఆపరేట్ చేస్తేనే తమరు హౌస్‌ను నడపటానికి వీలవుతుంది. ఈ రోజు గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ సభలో చర్చించటానికి సబ్ జుడిస్ ప్రాబ్లం లేదని చెప్పటం జరిగింది. నేను ఈ సందర్భంగా గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే the Hon'ble Speaker of the Chair is always guided by certain Rules Practices and Procedures of the Parliament. పేజ్ నెంబర్ 1066 అధ్యక్షా In that case only we refer the Rules and Procedures. I would like to quote the book Kaul and Shekdhar Pratice and Procedure of Parliament page 1066.

" In the third para" Discussion on the sub-judice matters, Sir, I just wanted to enlighten the House, basically if there is anything where we can interpret in our way, we are definitely open and we would like to assist the Chair.

"The text of sub-judice in my opinion should be that the matter sought to be raised in the House is substantially identical with the one on which a court of law has to adjudicate . This is a sub-judice matter. The matter is not sub-judice until the legal proceedings have actually started. In one way, అధ్యక్షా, లీగల్ ప్రొసీడింగ్స్ స్టార్టయ్యాయని వారు క్లారిటీగా ఇక్కడ చెబుతున్నారు. నోటీసులు సర్వ్ అయ్యాయని చెబుతున్న తరుణంలో వాటి విషయంలో సబ్‌జుడిస్ కాదు..... కాదు..... కాదు..... అని ఒకటే విధంగా మాట్లాడటం సరికాదు. The other thing Sir, on the Rulings of the Speaker you can see page 120 of Kaul and Shakdhar

"It is the right of the Speaker to interpret the Constitution and Rules, so far as matters in or relating to the House are concerned, and no one, including the Government, can enter into any argument or controversy with the Speaker over such interpretation".

నిన్న డెప్యూటీ స్పీకర్ గారు తీసుకున్న నిర్ణయం కూడా ఆ చైర్‌కున్న అధికారంతో వారు తీసుకోవటం జరిగింది. అధ్యక్షా, "A Member who protest against the ruling of the Speaker commits the contempt of the House and the Speaker". That is why we are saying sir. హౌస్ అడ్జర్న్ కావద్దు, మేంచెప్పినట్లే నడవాలి అంటే It carries contempt అధ్యక్షా .. ఈ విధంగా లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గారు చేస్తున్న ప్రయత్నం వారికి సంబంధించిన విప్స్‌కు గాని, మాజీ లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారికిగాని ఐ వాంట్ టు ఎన్‌లైటెన్ త్రూ దిస్ హౌస్ సబ్‌జుడిస్ మ్యాటర్ కాదని అంటున్నారు కాని సబ్‌జుడిస్ ఎందుకవుతుందని చెబుతున్నాను. చైర్ ఏ విధమైన ప్రయత్నం చేయాలి? ఈ రోజు ప్రభుత్వం కూడా నియమనిబంధనల ప్రకారం చైర్ ఏవిధమైన నిర్ణయం చేస్తే దానికి

కట్టుబడి వుంటామని చెప్పాము. అలా చెప్పినప్పటికీ ఒకటే మాటను పట్టుకొని మాట్లాడుతున్నారు. మేం ఈ రోజు చెబుతున్నాము. సీబీఐ స్పెషల్ కోర్టు తీసుకున్న నిర్ణయం, ఆ తదుపరి హైకోర్టు తీసుకున్న నిర్ణయం, సుప్రీం కోర్టు ఇచ్చిన ఏదైతే ఆర్డర్ నోటీస్ అని చెప్పారో దాని గురించి మాట్లాడుతూ అక్బరుద్దీన్ గారు బ్లాంకెట్‌గా 1995 నుంచి జరుగుతున్న కరప్షన్ గురించి మాట్లాడారు. మెయిన్ అపోజిషన్ వారు ఏం చెబుతున్నారు? 26 జీవోలకు సంబంధించి స్పష్టంగా చెప్పమనంటున్నారు. సార్ వారి దగ్గరే ఒక స్పష్టమైన అభిప్రాయమంటూ లేదు. ఇట్టి పరిస్థితుల్లో ఈ రోజు చైర్ ఏ నిర్ణయం చేయాలి? 1995 నుంచి చర్చ జరపమంటారా? ఆ 26 జీవోలకు సంబంధించి ఏదైతే సీబీఐ ఇన్వెస్టిగేషన్ పరిధిలో వుందో, ఈ రోజు ఏదైతే లీగల్ ప్రొసీడింగ్స్ పరిధిలో వుందో దానిపైన చర్చ తీసుకురావటానికి చైర్‌కిచ్చిన సజెషన్ ఏమిటి అధ్యక్షా? చైర్‌ను పట్టుకొని మీరు చేయటం లేదు, మీరు అడ్జర్న్ చేస్తున్నారు అని మాట్లాడుతున్నారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం మా తరపున, మీ తరపున అందరం కలసి బాధ్యతగా చైర్‌కు అసిస్ట్ చేయాల్సి వుంది. ఇది కంటెంప్ట్ అవుతుందా లేదా , సబ్‌జుడిస్ అవుతుందా లేదా అని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. మ్యాటర్స్ ఆఫ్ సబ్ జుడిస్ గురించి పది సార్లుచెబుతున్నాము.

(తెలుగు దేశం సభ్యులు శ్రీ ఎమ్.లింగా రెడ్డి నుండి అంతరాయం )

ఈ రోజు లీడర్ ఆఫ్ అపోజిషన్ గారు చెప్పారు. సీవీసీ ఇన్వెస్టిగేషన్ లో వున్నా,కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇన్వెస్టిగేషన్‌లో వున్నా చర్చ జరుపుకోవచ్చంటున్నారు. ఈ రోజు అత్యున్నతమైన సీబీఐ ఇన్వెస్టిగేషన్ పరిధిలో వుంది. ఆ 26 జీవోల అంశం కూడా ఆ పరిధిలో వున్నప్పుడు ఇక్కడ ఏ విధంగా చర్చ చేస్తాం అధ్యక్షా? చర్చ కూడా ఇన్వెస్టిగేషన్‌ను ఇన్‌ఫ్లుయన్స్ చేసే ప్రయత్నం జరుగుతుందనే మా అభిప్రాయం. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. నిన్న రెవిన్యూ మంత్రి గారు కూడా చెప్పింది అదే మాట. నియమనిబంధనల ప్రకారం ఏ నిర్ణయం తీసుకున్నా మేం కట్టుబడి వుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ రావుల చంద్ర శేఖర రెడ్డి (వనపర్తి)ః సార్, కౌల్ అండ్ షక్దర్ పుస్తకం మా చేతుల్లో కూడా వుంది. అందులో వున్న రూల్స్ అండ్ ప్రొసీజర్స్ గురించి మంత్రి గారు చదివారు. నేను కూడా చదువుతాను. క్రింది లైన్ చదివేటప్పుడు దానికి ముందున్న లైన్ కూడా చదవాలి సార్.... సార్ 1066లో " It is the absolute privilege of the Legislatures and Members thereof to discuss and deliberate upon all matters pertaining to the Government of the country and its people. Freedom Of Speech on the Floor of the House is the essence of Parliamentary democracy and coming to that సార్ ఏలేరు స్క్యామ్ గురించి చెప్పారు. ఏలేరు స్క్యామ్......

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

సార్, ఒక్క నిమిషం.....

MR.SPEAKER: Such a big book does not end with one paragraph. You said that you wanted to raise a point of order. You have already done that. Please sit down.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః సార్, ఏలేరు స్క్యామ్ గురించి చెబుతాను. ఏలేరు స్క్యామ్‌కు సంబంధించి 13.12.1996లో 304 నిబంధన క్రింద డిబేట్‌ను నేనే చీఫ్ విప్‌గా ఇనీషియేట్ చేశాను. ........ కావాలంటే ఆ పేపర్స్‌ను తమరికి పంపిస్తాను. కోర్టులో వుండగానే 13.12.1996న Discussion initiated by me as a Chief Whip in the House, ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు గారున్నారప్పుడు. సార్ ఇవన్నీ కుంటిసాకులు. ఇలాంటి కుంటిసాకులొద్దు. మీరు చర్చకు సిద్ధమా కాదా మీరు చెప్పండి.

ఉ.11.20

శ్రీ జి. మల్లేష్ః శాసన వ్యవస్థ, శాసనసభ రాజ్యాంగ రీత్యా ఏర్పడ్డ సంగతి మనందరికీ తెలుసు. మన రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఎన్నిమిదిన్నర కోట్ల మంది ప్రజలు 17 కోట్ల కళ్లతో, చెవులతో చూస్తున్నారు. పరిపాలన జరుగుతున్న విధానాన్ని చూసి అసహ్యపడుతున్నారు. ఏడు రోజులుగా మీరు శాసనసభ నడవాలని అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని మేము చూస్తున్నాము. సభ నడవడానికి సరైన పద్ధతులు అనుసరించాలి. అవినీతికి సంబంధించినటువంటివి ఇప్పుడే వచ్చింది కాదు. గతంలో ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ ప్రభుత్వ నేత, తన క్యాబినెట్‌లో ఉన్న మంత్రులతో జిఓలు ఇప్పించిన అంశానికి సంబంధించి కోర్టు డిసైడ్ చేయాలి. దానికి సంబంధించిన పేపర్లను సభలో పెట్టమని చెప్పాము. అది సాధ్యం కాదని, ఈ రకంగా వాయిదా వేస్తే ఎలా? ఇప్పటికే ఆరు రోజులైంది. నిన్న మేమందరం మాట్లాడుకుని దీనికి ఒక వే అవుట్ తీసుకురావాలని చూస్తున్నాము. మేము ప్రొటెస్ట్ తెలిపి, వాకౌట్ చేస్తామని, తరువాత అసెంబ్లీ నడుపు కోవచ్చు. మేము అవినీతిపరులను వదిలే ప్రసక్తే లేదని చెప్పాము. ఇప్పటికైనా సభ నడిపితే ఏమి అవుతుంది? సభ నడిపించే విధానంలో ప్రభుత్వం విఫలం అయింది. జిఓలు పెడితే అవినీతి బాగోతం అంతా బయటకు వస్తుంది అప్పుడే ఆ జిఓలను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ వస్తుంది. దాని వల్ల ముడుపులు చెల్లించిన వారు, అవినీతిని పెంచి పోషించిన వారికి సమస్య వస్తుంది. అవినీతి పరులు గొడవలు చేస్తారని ప్రభుత్వం పతనం అవుతుందని అనుకుంటే ఎలా? ఇప్పటికైనా అవినీతి మీద చర్చ జరపవలసిందే. రాజ్యాంగానికి సంబంధించిన సమస్యలుంటే ఎజిని పిలిచి సలహా అడగండి లేదా న్యాయమూర్తి సలహా తీసుకోండి. కాని అవినీతిపరులను కాపాడడానికి శాసనసభ వాయిదా పడుతున్నదనే వాతావరణం రాష్ట్రంలో నెలకొంది. ఎంత పెద్ద వాళ్లైనా అవినీతిపరులను

ఏరిపార వేయవలసిన అవసరం ఉంది. పైన ఒకటి, లోపల ఒకటి పెట్టుకొని మాట్లాడడం మంచిది కాదు. మా పార్టీ తరపున సభ నడపాలని, అవినీతిపై చర్చ జరపాలని కోరుతున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డిః గత సెషన్‌లో కూడా అవినీతిపై పూర్తి స్థాయిలో చర్చ జరగాలని మేము కోరుకున్నాము. ఈ రోజు అభివృద్ధికి ఆటంకంగా అవినీతి ఏర్పడింది. మన రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల మీద అవినీతి అనే మచ్చ రావడంతో ప్రజలు మనలను చిన్నచూపు చూస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయి చర్చ జరగాలి. గనుల కేటాయింపు, భూముల కేటాయింపు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి జలయజ్ఞం ధనయజ్ఞంగా మారిన సంఘటన , ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు, దేవాలయ భూములు, వక్ఫ్ బోర్డు భూములు, అసైండ్ ల్యాండ్స్ , మద్యం కుంభకోణం , ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతి మొదలైన వాటి గురించి చర్చించాలి. ఏదైనా ఒక విషయంలో కోర్టు దర్యాప్తు జరుగుతున్నప్పుడు చట్ట సభలలో చర్చ జరగకూడదని ప్రభుత్వం చెబుతుంది. అది తప్పు. 2 – జి స్పెక్ట్రమ్ గురించి సుప్రీంకోర్టు డే టు డే మానిటరింగ్ చేస్తున్నప్పుడు, పార్లమెంట్‌లో దాని గురించి చర్చ జరిగింది, జెపిసి కూడా వేయడం జరిగిందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అవినీతిపై సమగ్ర చర్చ శాసనసభలో జరగవలసిన అవసరం ఉంది. మంత్రుల మీద నోటీసులు వచ్చాయి, నోటీసులు రాలేదని వారు అన్నారు. ప్రభుత్వానికి కాని మంత్రులకు కాని నోటీసులు అందనప్పుడు బాధ ఎందుకు? పత్రికలలో చూసినప్పుడు చర్చ జరపండి. అన్ని స్థాయిలలో జరుగుతున్న అవినీతిపై సభలో పూర్తి స్థాయిలో చర్చ జరపాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కరువు చాలా తీవ్రంగా ఉంది. కరెంటు కోత, అధిక ధరలు, రాజకీయ అనిశ్చిత పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. ఇటువంటి పరిస్థితులలో శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో కొన్ని ముఖ్యమైన సమస్యలపై చర్చ జరుగుతుందని, ప్రజలకు ఉపయోగ పడే విధంగా కొన్ని నిర్ణయాలు తీసుకుంటారని, వారంతా ఆశతో ఉన్నారు. ప్రజల ఆశలు అడియాశలు అయ్యే విధంగా మనం వ్యవహరిస్తున్న తీరు, సభ నడిచే తీరు ఉంది. దీని వల్ల ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి కనపడుతోంది. ఐదారు రోజుల తరువాత నేను, మల్లేష్‌గారు, జెపిగారు, టిడిపి సభ్యులు కొంతమందిమి కలిసి మీ దృష్టికి తీసుకువచ్చాము.

ఆరుగురు మంత్రుల విషయంలో మేము రాజీనామా కోరాము, అది వారి విజ్ఞతకే వదలి వేశాము. 26 జిఓల నోట్ ఫైల్స్‌ను సభలో పెడితే డిస్కస్ చేద్దామని అన్నాము. అయినా ప్రభుత్వం ముందుకు రావడం లేదు, కాని రోజులు గడచి పోతున్నాయి. 29 వ తేది వరకే సెషన్ ఉంది. మేము ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం కల్పించండని అంటే డిప్యూటీ స్పీకర్‌గారు అవకాశం కల్పించారు. టైమ్ ఫిక్స్

చేశారు. తమకు అధికారం ఉంది, కాబట్టి చేశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నప్పుడు మరల టోటల్ కరప్షన్‌పై నడవాలనే వాదన వచ్చింది. గౌరవ సభ్యులకు జరిగిన విషయం చెప్పి వారిని కన్విన్స్ చేయాలి. లేకపోతే మీకున్న అధికారాలు ఉపయోగించి సభ నడపాలి. వారి వాదన తీసుకువచ్చినప్పుడు వారిని ఒప్పించలేకపోయారు. సభ నడపలేకపోయారు. మరల వాయిదా వేయడం జరిగింది. సభను నడిపించవలసిన బాధ్యత ఎవరిది? తమరి ఆధ్వర్యంలో ప్రభుత్వం నడిపించాలి. సభ నడిచినా, నడవక పోయినా మీ బాధ్యత, ప్రభుత్వ బాధ్యత అవుతుంది. అన్యాయమైన పద్ధతులలో ప్రతిపక్షాలు అడిగినప్పుడు , మీరు కరెక్టుగా సమాధానం చెప్పినా మీరు అన్యాయంగా అడుగుతున్నారు కాబట్టి మీరు ఇక్కడ ఉండడానికి వీలులేదని మీకున్న అధికారాలు ఉపయోగించండి. మీరు అడిగేది న్యాయం అయితే చెప్పండి. చెప్పడం కుదరకపోతే ఏమి చేయాలో అది చేయండి. మేము అడిగిన ఫైల్స్ పెట్టరా? లేదా సమాధానం చెప్పండి. మీ అధికారాలు ఉపయోగించి అలా చేయకుండా, ఆ పేరుతో సభ వాయిదా పడుతుంది. ఇది భావ్యం కాదు. అంతా శాఖాహారులేనట కాని రొయ్యల బుట్ట మాయమైందంటే ఎలా? దెయ్యాలు వేదాలు వల్లించినట్టు , అవినీతి పరులంతా, నీతిపరులమని మాట్లాడితే ఎలా? ఎవరికి వాళ్లు గొప్ప వాళ్లని అనుకోవడం కాదు. మన గురించి ప్రజలు అనుకోవాలి. దయచేసి 1994 నుండి చర్చ జరగాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏర్పడినప్పటి నుండి చర్చ పెట్టండి. రెండు రోజులు చర్చిద్దాము. ఆరుగురు మంత్రుల గురించి వారం రోజుల నుండి సభ వాయిదా పడుతుంది. కాబట్టి ఎక్కడో ఒక చోట ఫుల్‌స్టాప్ పెట్టాలి.

ఉ.11.30

ఆ ఉద్దేశంతో ఒక అడుగు వెనక్కి వేసి రావాలి. ఇప్పుడు ఆ సబ్జెక్ట్ వరకూ పూర్తి కానివ్వండి. తమరు అవకాశం కల్పించి ఒకటి, రెండు రోజులు కరప్షన్ మీద చర్చ పెట్టండి. మేము రెడీగా ఉన్నాము. గవర్నమెంట్ కూడా రెడీగా ఉండాలి. మళ్లీ అటూ, ఇటూ మాట్లాడి సమయం వృథా చేయడం మంచిది కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు గంటకు ఇంత ఖర్చు అవుతుంది, నిమిషానికి ఇంత ఖర్చు అవుతుందని అన్నారు. ఎవరు బాధ్యులు సార్? ప్రభుత్వమే బాధ్యత వహించాలి. సభను నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. సభ నడచినా, నడవకపోయినా దానికి బాధ్యత ప్రభుత్వానిదే. దానిని గుర్తించకుండా, ఎవరి మీదో నింద వేయడం వల్ల ఉపయోగం లేదు. తమరు నిర్ణయించిన ప్రకారం అవకాశం కల్పించండి. ఆ రకంగా ఈ సబ్జెక్ట్‌ని అంతటితో ఆపివేయండి. కరప్షన్ మీద చర్చించడానికి అభ్యంతరం లేదు. ఈ రకంగా ఒక పద్ధతి ప్రకారం, మనకున్న సాంప్రదాయాల ప్రకారం సభను నడిపించాలి. వాయిదా వేసుకుంటూ పోతే, మమ్మల్నీ, మిమ్మల్నీ తప్పు పట్టే పరిస్థితి వస్తుందని తెలుపుతున్నాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, ముందుగా సభలో అన్ని పక్షాల సభ్యులనూ అభినందిస్తున్నాను. మొట్టమొదటి సారిగా, అవినీతి మీద సమగ్రమైన చర్చ జరగాలి, అవినీతిని అంతం

చేయడం కోసం మార్గాలను అన్వేషించాలని అందరూ ముందుకు వస్తున్నారు. అందుకు మనసారా అభినందిస్తున్నాను. బడ్జెట్ సమావేశాల మొట్టమొదటి రోజు ఏర్పాటు చేసిన బి.ఏ.సిలో లోక్‌సత్తా పార్టీ తరపున నేను కోరాను. రాష్ట్రం అంతా అవినీతి గురించి కోడై కూస్తోంది. మన ఇంట్లో ఒక ఏనుగు ఉంది. ఏనుగు లేనట్లు నటించడం మంచిది కాదు. There is an elephant in the room. కాబట్టి అవినీతి మీద సమగ్రమైన చర్చ జరగాలని అన్నాను. ప్రభుత్వం అవినీతిని అంతమొందించడం కోసం ఎలాంటి ఏర్పాట్లు చేస్తుంది? రాష్ట్రంలో లోకాయుక్త బిల్లును తీసుకురావడానికి సిద్ధంగా ఉందా? ప్రాసిక్యూషన్‌ని ఈ ప్రభుత్వ కబంధ హస్తాల నుండి విడుదల చేయడం కోసం ముందుకు వస్తుందా, లేదా? ఇన్వెస్టిగేషన్‌ను, ఏ.సి.బి.కి పూర్తిగా స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందా, లేదా? ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేస్తుందా, లేదా? ఈ విషయాలను తేల్చాలి కాబట్టి సమగ్రమైన చర్చ కావాలని కోరాము. అన్ని పక్షాలు ముందుకొస్తున్నందుకు సంతోషం. ప్రతి చర్చను పక్షపాత రాజకీయాలకు బందీని చేయడం రాష్ట్ర భవిష్యత్తుకు చాలా ప్రమాదకరమని అన్ని పక్షాల సభ్యులకూ మనవిచేస్తున్నాము. ఈ వారం రోజుల పాటూ ఈ అంశం మీద నిజాయితీగా చర్చ జరగకపోవడం వల్ల సభ స్తంభించింది. ఒక గంటకి రూ. 1,45,000/- ఖర్చు అవుతుందని రెవెన్యూ మంత్రి గారు చెప్పారు. ఈ సభ అనుమతిస్తుంది బడ్జెట్ రూపంలో, ఒకొక్క గంటకి రూ.15 కోట్లు. సభ నడుస్తున్నది గంట మాత్రమే కాదు. 365 రోజులలో, ప్రతి గంటకూ రూ.15/- కోట్లను సభ అనుమతిస్తుంది. ప్రతి నిమిషానికి రూ.28 లక్షల అనుమతిస్తున్నాము. ఇంత పెద్ద ఖర్చును సభ అనుమతిస్తుంటే, సభలో రూ.1,45,000/- గురించి చర్చ ఏమిటి? సర్వాధికారాలు ఉన్న ఈ సభ తన బాధ్యతను పూర్తిగా నెరవేరుస్తుందా, లేదా అని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. ఆ విషయంలో ప్రజలకు విశ్వాసం కలగడం లేదు.

అధ్యక్షా, అవినీతి గురించి రాష్ట్రం అంతా కోడై కూస్తుంది. నేను గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పైన జరిగిన చర్చలో చెప్పాను. Andhra Pradesh has become the Centre of Corruption. అది ఈ పార్టీ, ఆ పార్టీ వాళ్లు చేస్తున్నారని కాదు. కొత్తగా వచ్చింది కూడా కాదు. 1970 నుండి ఈ రాష్ట్రంలో అవినీతి విశృంఖలంగా వ్యాపించింది. స్వదేశంలో కాదు, విదేశీయులు కూడా ప్రామాణికమైన పరిశోధనలు చేశారు. భయంకరంగా అవినీతి విస్తరించింది. బదిలీలు, కాంట్రాక్ట్స్, సిఫారసులు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయో ఆ విషయం ఈ సభలోని వారు సభ్యులు కాకముందు నుండి చర్చ జరుగుతుంది, పరిశోధన జరుగుతుంది. నిన్న కాక ,మొన్న ఉపఎన్నికలు జరిగాయి. దాదాపు రూ.200 కోట్లు ఈ ఏడు స్థానాల ఎన్నికల కోసం పార్టీలు ఖర్చుపెట్టాయి. ముద్దుకృష్ణమ నాయుడు గారు చెబుతున్నారు. వారికి తెలుసో తెలియదో కాని ప్రతి అడ్వర్టైజ్‌మెంట్ గురించి డబ్బులిచ్చి రసీదు తీసుకొని అధికారికంగా ఖర్చు పెడతాము. నిజాయతీగా ఉన్న పార్టీలు ప్రజలను చేరుకోడానికి పాంప్లెట్స్ ఇవ్వడానికి వీలు లేదు, అడ్వర్టైజ్‌మెంట్స్ ఇవ్వడానికి వీలు లేదు. కాని అవినీతిలో కూరుకుపోయిన పార్టీలు బ్రాందీలు పంచవచ్చు, డబ్బులు పంచవచ్చు. కాబట్టి మీరు ఎన్నికలలో

పోటీచేయడం కోసం ప్రజలకు ప్రచారం చేస్తున్నారు. అధ్యక్షా, ** • పడాలి. బాధ్యత గల సభ్యులుగా రాజకీయాన్ని గట్టెక్కిస్తాము, ఈ పార్టీ, ఆ పార్టీ అని తేడా లేకుండా ప్రజలు ఆశిస్తుంటే, దాని నుండి బయట పడాలి కదా. నువ్వు నిన్న తిన్నావు కదా అంటే నువ్వు మొన్న తిన్నావు కదా, నువ్వు పది కోట్లు తిన్నావు అంటే, నువ్వు వంద కోట్లు తిన్నావు అని ఆరోపించుకుంటున్నారు. అధ్యక్షా, ఇదా చర్చ? అవినీతిని అంతమొందిచడం కోసం సమగ్రమైన ఏర్పాట్లు ఇప్పటికైనా చేస్తామా? Honesty is increasingly incompatible in survival in public office. అధికారంలో కొనసాగాలన్నా, ఇవ్వాళ నిజాయితీని కొనసాగించడం సాధ్యం కాదని అందరూ అనుకుంటున్నారు. నిజాయతీతో రాజకీయాలను నడపడం సాధ్యం. దాని కోసం చర్చ జరగాలి. ఈ నేపథ్యంలో ఈ 26 జీవోల గురించి చర్చించడానికి ఈ సభకు సర్వాధికారాలు ఉన్నాయి. మీ సమక్షంలో ఈ మాటను స్పష్టం చేయడం జరిగింది. రాష్ట్ర శాసనసభ ప్రభుత్వాన్ని జవాబుదారీతనం చేయడం కోసం ఉన్నది. కొన్ని పొరపాట్లు జరిగాయని సందేహం వస్తే, దానిని బయటపెట్టే బాధ్యత వారికుంది, అడిగే హక్కు సభకు ఉంది. Subjudice అన్న అర్గ్యుమెంట్ ఒప్పుకున్నట్లయితే, దేశంలో వివిధ కోర్టులలో మూడు కోట్ల పైచిలుకు కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆ లెక్కన భారతదేశంలో ఏ సభలో ఏ చర్చ జరగడానికి అవకాశం ఉండదు. లంచం తిన్నారో, తినలేదో అన్న విషయం ఇక్కడ చర్చ జరగాలి. కాని, నిర్ణయాలు ఎట్లా చేశారు, డ్యూ ప్రాసెస్‌ను అనుసరించాలా లేదా, దీని వల్ల ప్రజా సంక్షేమాన్ని కాపాడామా, తిలోదాకాలనిచ్చామా? రూల్ ఆఫ్ లా, అందరినీ సమానంగా చూశామా, కొంతమందిని ఆశ్రిత పక్షపాతంతో చూసామా? ఈ అంశాలు కచ్చితంగా సభలో చర్చకు రావాలి. ఈ అంశం సభలో పెట్టాలి అంటే ప్రభుత్వం నుండి మరొక వాదన వచ్చింది. CBI అనేది సర్వోత్తమమైన ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అన్నారు కాబట్టి వారు ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు కాబట్టి ఇక్కడ చర్చ జరిగితే సభలో చర్చ జరుగుతుంది. సమాచారం రాదు కాబట్టి Investigation Agency చేస్తుంది కాబట్టి వద్దు అన్నారు. ఆ వాదనను అంగీకరిద్దాము. ముఖ్యమంత్రి గారు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం ఈ పనులు చేస్తుంది, నీతిని కాపాడడానికి, అవినీతిని అంతం చేయడం కోసం సభా నాయకులని, పార్టీ నాయకులను విశ్వాసంలోకి తీసుకోవాలి. 1983 నుండి, 1995 నుంచి లేదా 2004 నుండి పరిగణనలోకి తీసుకోవాలనుకోడం పార్టీ వ్యవహారం కాదు. నిజాయితీగా అవినీతి జరుగుతుంది. ఏ పార్టీ ఉన్నా, ముఖ్యమంత్రి గారు నిజాయతీగా మంచి చేయాలని కోరుకుంటున్నా, ప్రభుత్వం మంచి పరిపాలన ఇవ్వాలన్నా, ఆసక్తి ఉన్నా ఇవ్వాళ ప్రభుత్వంలో అవినీతి భయంకరంగా ఉంది. ఆ నేపథ్యంలో ఏమి చేయాలి, ఎలాంటి మార్పులు తీసుకురావాలి? ఇవ్వాళ ఇన్వెస్టిగేషన్ చేయాలంటే, పూర్తిగా ముఖ్యమంత్రి గారి అనుమతి కావాలి, ప్రాసిక్యూషన్ చేయాలంటే ప్రభుత్వం అనుమతి కావాలి.

• Expunged as ordered by the Chair

ఉ.11.40

MR.SPEAKER: Leave it at that. Let us leave it at that. Leave it at that.

SRI VATTI VASANTH KUMAR: Sir, I am on a Point of Order.

MR. SPEAKER: On what again?

SRI N. CHANDRABABU NAIDU: Sir,

MR. SPEAKER: I will give you. I have not forgotten. Vatti Vasantha Kumar garu.

శ్రీ వట్టి వసంతకుమార్ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి గారు ప్రాక్టీసెస్ అండ్ ప్రొసీజర్స్ ఆఫ్ పార్లమెంట్ మీద కొంత చదివారు. వారు అర్ధ సత్యాలు ఏ విధంగా చెప్పారన్నది నేను చెబుతున్నాను. దయచేసి చూడండి. Discussion on sub judice matters......... దానిలో మూడు లైన్లు చదివారు, మిగిలినది వదలివేశారు. దాని కంటిన్యుయేషన్ చూడండి. Certain restrictions on this freedom have, to a limited degree, been self-imposed.

MR.SPEAKER: Leave it at that. That is enough.

SRI VATTI VASANTHA KUMAR: One such restriction is that the discussion on matters pending adjudication before the Courts of Law should be avoided on the Floor of the House so that the Courts' functioning is uninfluenced by anything said outside the ambit of trail pending.. ఈ సందర్భంలో గౌరవ కృష్ణా రెడ్డి గారు మాట్లాడారు. ఇపుడు గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతున్నారు.

(శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

I am on record. 2జి స్కాం గురించి పార్లమెంట్‌లో 29 రోజులపాటు చర్చ జరగలేదు, ప్రతిష్టంబన మాత్రమే జరిగింది. పార్లమెంట్‌లో 2జి స్కాం గురించి చర్చ అసలు జరగలేదు. I stand on record. 29 రోజులపాటు ఇదే రకంగా సబ్‌జుడిస్ మ్యాటర్ మీద చర్చ కావాలని ప్రతిపక్షాలు పట్టుబట్టినా కూడా చాలా క్లారిటీతో ప్రభుత్వం this is sub judice matter కాబట్టి దీని మీద చర్చించడానికి వీలు లేదని Chair has taken a decision. Sir, let us come to the crux of the issue, please. చాలా మంది ఈ విషయమై స్పష్టమైన అవగాహన లేక సభ ద్వారా రాంగ్ మెసేజ్ బయటకు పంపించే ప్రయత్నం చేస్తున్నారు. What is the subject matter, Sir?

MR.SPEAKER: We will go into it later.

SRI VATTI VASANTHA KUMAR: From the Government side let us give clarity on the whole issue. Sir, please permit me to give clarity on it. కొన్ని కుంభకోణాలు జరిగాయని, కొంత మంది వ్యక్తుల దగ్గర ప్రకటించని ఆస్తులు చాలా పెద్ద మొత్తంలో ఉన్నాయని the court has categorically ordered for a CBI enquiry. కేసు రిజిస్టర్ చేయడంతో ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. దాని యాంబిట్‌లోనే ప్రభుత్వం జారీచేసిన జీవోలను కూడా పరిగణనలోకి తీసుకొని ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. In the meanwhile one individual has filed with the Special CBI Court stating that 26 జీవోల జారీకి సంబంధించిన అంశంలో ఆరుగురు మంత్రులను, ఎనమండుగురు అధికారులను సిబిఐ విచారించడం లేదని అన్నప్పుడు the C.B.I Court clearly stated that this petition is not a maintainable petition. It also said that this looks more like a protest than like a petition. అని కూడా చెప్పింది.

(Interruptions)

I am on record. Please listen. There is a set procedure as directed by theSupreme Court of India. ఏదైనా ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నప్పుడు if an individual is not satisfied with the kind of investigation that is going on then the FIR has to be registered with the concerned SHO, in this case, it is C.B.I. If it is not still taken into cognizance then they have to go for an appeal to a superior Officer and even then they are not satisfied then only they should go and approach the Court. Sir, I will send the copies to you. దయచేసి వినండి. సుప్రీంకోర్టుకు పిటీషనర్ వెళ్ళి ఏమి డిమాండ్ చేశారంటే judgments given by the Special C.B.I and the High Court దానిని ఛాలెంజ్ చేశారు. అంతే తప్ప ఇక్కడ తీసుకొచ్చి దానిలో సిబిఐ, సుప్రీంకోర్టు మంత్రులను దోషుల కిందకు తీసుకొచ్చినందున వారందరూ రాజీనామాలు చేయాలనే వాదన తప్పు. సుప్రీంకోర్టు కేటగారికల్‌గా "Issue notice" అని ఆదేశించింది. The plea of the petitioner is to direct the C.B.I to take into cognizance under the purview of their investigation those individuals who are pertaining to issue of these 26 G.Os. "Issue notice" అన్నప్పుడు whether it is CBI or the individuals – nothing is not known at this juncture. We are a transparent Government and with all good faith and good intention these G.Os have been issued. We stand by them. We are not denying. ఇందులో ఘోరాలు జరిగాయని, ఆ జీవోలను విత్‌డ్రా చేసుకొంటామని చెప్పడంలేదు.We stand by the decisions taken by our Government in the earlier period also. At the same time, as I quoted, as per the procedure.

MR.SPEAKER: You send those copies to me. I look into them.

SRI VATTI VASANTHA KUMAR: I will send them.

(Interruptions from Sri Ravula Chandrasekhar Reddy)

MR.SPEAKER: We will leave it at that. I am not permitting that any more.

(Interruptions)

Chandrababu Naidu garu, you want to add some thing to this?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ ఆ అంశం సబ్‌జుడిస్ అంటున్నారు, అది కరెక్ట్ కాదు. ఏసిబి కోర్టులో మద్యం మీద విచారణ జరుగుతుంటే ఇదే సభలో చర్చించాం, ప్రభుత్వం నుంచి రిప్లై కూడా వచ్చింది. అది ఎపుడో కాదు, ఈ సమావేశాలలోనే కొద్ది రోజుల క్రితం జరిగింది. ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదు. ఏలేరు గురించి ఈ సభలో చర్చించాం. 2జి స్కాం గురించి, కామన్‌వెల్త్ క్రీడల ఏర్పాట్లలో కుంభకోణం, ఆదర్శ్ హౌసింగ్ కుంభకోణం గురించి కూడా పార్లమెంట్‌లో చర్చించారు. చాలా సార్లు కోర్టులో ఉన్న విషయాల మీద ఈ సభలో కూడా చర్చించడం జరిగింది. ఆ విషయం ఈ సభలో డిస్కస్ చేయకూడదంటే ఈ సభ ఏ విషయం పైన కూడా చర్చించే పరిస్థితి ఉండదు. కొన్ని లక్షల కేసులు కోర్టులలో ఉన్నాయి. లేని కేసు లేదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ప్రతి ఒక్కసారి ఈ సభ జరగాలంటే ఎక్కువ ఖర్చు అవుతుందని అంటున్నారు. అకౌంటబిలిటీలోకి, బాధ్యతలలోకి నేను వెళ్లడం లేదు. మనందరికీ బాధ్యత ఉంది. మనమందరం కూడ ఎక్కడైతే తప్పు జరిగిందో దానిని సరిదిద్దడానికి ఈ సభ ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండడంకోసం ఈ సభలో ఉన్నాం. దానికోసం ఎప్పటికప్పుడు ఎంఫసైజ్ చేస్తుంటాం. వాటిలో ఒకటి, రెడు గట్టిగా ఉంటాయి. ప్రజాస్వామ్యంలోఅటువంటివి అప్పుడు, ఇపుడూ జరిగే విషయాలే తప్ప వారు చెప్పేది కరెక్ట్ కాదు. సభ నిర్వహణకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పడం కరెక్ట్ కాదు. ఇంతకు ముందు మిత్రులు ఒవైసీ గారు ఒక విషయం చెప్పారు. That is a very pertinent question. ఇవన్నీ చూసిన తరవాత ప్రభుత్వం ఇంకా సమర్థించుకొంటోంది. 26 జీవోలను ఒక వ్యక్తి అధికారాన్ని ఉపయోగించుకొని కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడితే దానిమీద సిబిఐ ఎంక్వైరీ జరుగుతోంది. దానిలో కోర్టు డైరెక్షన్ కూడా ఇచ్చింది. ఇవన్నీ జరుగుతున్నప్పుడు మీరు ప్రభుత్వ స్టాండ్‌ను ఎందుకు చెప్పలేకపోతున్నారు? అవినీతి జరిగిందని, ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి మీరు ఏమి సమాధానం చెబుతారు? జరగలేదంటారా? జరిగింది అంటారా, లేక తెలియకుండా జరిగింది అంటారా? ఏ స్టాండ్ కూడా తీసుకోకుండా గోడ మీద పిల్లివాటంగా చెప్పడం కరెక్ట్ కాదు. ఈ సభ ద్వారా చాలా స్పష్టంగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇదేమీ మీ సొంత వ్యవహారం కాదు, మీ పార్టీ వ్యవహారం కాదు. ప్రజాధనం దుర్వినియోగమైంది, అవినీతి జరిగింది కాబట్టి వాటిపై చర్యలు తీసుకోవాలి. డా.జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పిన దానికి మాకేమీ అభ్యంతరం లేదు. మేం ఇప్పుడు కూడా చాలా స్పష్టంగా ఉన్నాం. చట్టాలు పకడ్బందీగా రావాలి, అవినీతి రహిత భారతదేశాన్ని నిర్మించాలన్నది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. అందుకోసం మేం పోరాడుతున్నాం. ఈ అంశాన్ని వదిలిపెట్టి మిగిలినవన్నీ మాట్లాడడం కరెక్ట్ కాదు. ఇంకొక పక్క కొంత మంది రాజకీయంగా మాట్లాడారు.

1994 నుంచి చర్చించాలని అన్నారు. అందుకు మాకేమీ అభ్యంతరం లేదు. 1994 నుంచి 2004 వరకు ఏమి జరిగిందో విచారించండి. 2004 తరవాత అప్పటి మా ప్రభుత్వం మీద 24 ఎంక్వైరీలు వేశారు, 35 సార్లు కోర్టుకు వెళ్లారు. ఏమేమి తీర్పులు వచ్చాయో అవి కూడా చెపుతాం. అందుకు మాకేమీ అభ్యంతరం లేదు. అన్నింటి మీదా చర్చిద్దాం. ఫైల్స్ సభలో పెట్టండి. ఈ నెపంతో మీరు తప్పించుకోలేరు.

ఉ.11.50

ఓవైసీ గారు మమ్మల్ని గురించి ఫోకస్ మిస్ అయ్యారని అంటున్నారు. మిత్రులు ఓవైసీ గారికి చెబుతున్నాను. ఓవైసీ గారూ నేను ఎప్పుడూ ఫోకస్ మిస్ కాలేదు. మేము ఫోకస్ విషయంలో కరెక్ట్‌గానే ఉన్నాం. మీకు మొహమాటాలు ఉండవచ్చు గానీ కాంగ్రెస్ పార్టీ పైన మాకు మొహమాటం లేదు. వదిలి పెట్టే సమస్యే లేదు. గడ్డు కాలంలో అప్పుడప్పుడు మీరు కొంచెం వారిని ....... మీకు రాజకీయ కారణాలు ఉండవచ్చు. దాన్ని కూడా నేను తప్పు పట్టను. మీరు ఈ సభలో ఎన్నోసార్లు వాళ్లని విమర్శిస్తున్నారు. దాన్ని నేను అప్రెషియేట్ చేస్తున్నాను. నిన్న మీరు ఒక మాటన్నారు. ఇంకా ఆరు రోజులే అసెంబ్లీ ఉంది, మీరు గుర్తు పెట్టుకోవాలి. ఈరోజు కాక ఈ వారంలో ఇంకో రెండు రోజులు, వచ్చే వారంలో ఇంకో నాలుగు రోజులు అంటే కేవలం ఆరు రోజులే ఉంది. ఎనిమిది రోజులుగా మనం పట్టుబడుతుంటే ప్రభుత్వం తప్పించుకొని పోయి సక్సెస్‌ఫుల్‌గా అసెంబ్లీలో ఏ చర్చా రానీయకుండా చేస్తున్నారు. కాబట్టి ఈ ఇష్యూ మీద రాజీ లేని పోరాటం చేస్తున్నామని చెబుతూనే కనీసం మిగిలిన ఇష్యూస్ చర్చకు రాకపోతే ప్రజల్లో మనం అపహాస్యమవుతాం, ప్రజలు అపార్థం చేసుకుంటారనే ఉద్దేశంతో మీకు కూడా మెసేజ్ పంపించాను. మీరు రాలేదు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా వీలైనంత వరకూ నేను అందర్నీ కలుపుకుని సమస్యల పైన పోరాడాలని అనుకుంటున్నాను. కొంత మంది కొంచెం దూరం వస్తున్నారు కానీ మధ్యలో ఆగిపోతున్నారు కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం రాజీలేని పోరాటం 2004 వ సంవత్సరం నుంచి కాదు, 30 సంవత్సరాల నుంచి చేస్తున్నాం. అది కంటిన్యూ చేస్తాం. మళ్లీ మీ ద్వారా ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నాను. ఫైల్స్ పెట్టండి. ఎక్కడా కోర్టు సబ్‌జ్యుడీస్ లేదు.

రెండవ ఇష్యూ ఏమిటంటే మీలో మీరే(అధికార పక్షం నుద్దేశించి) కాంట్రాడిక్టరీగా మాట్లాడుకుంటున్నారు. ఒక వైపు సపోర్ట్ చేస్తూనే మరొక ప్రక్క అపోజ్ చేస్తున్నారు. మాకు సంబంధం లేదంటారు. మీరు నిర్దిష్టంగా బయటకు రావలసిన అవసరం ఉంది. మీకు ఆ అవినీతితో సంబంధం ఉందా, లేదా? ఆ అవినీతితో సంబంధం లేదంటే మాకు సంబంధం లేదు అని చెప్పండి. సంబంధం ఉంటే మేము ఏమీ చేయలేం అని చెప్పండి. ఒక రాజకీయ పార్టీగా మీరు ఇవన్నీ ఎక్కడికక్కడ ఎవాయిడ్ చేసుకుంటూ పోతే ప్రజల్లో మీరు మరీ చులకన అవుతారు. ఆ విషయం గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, ఈ విషయం పైన చర్చ జరగాలి. వివరాలు నేను చర్చలో మాట్లాడతాను. చర్చ జరగాలి. చర్చ

చేయాలి. ఫైల్స్ పెట్టాలి. ప్రజా ధనాన్ని కాపాడుకోవడం కోసం మేమంతా సిద్ధంగా ఉన్నాం. గవర్నమెంటు ఏ మాత్రం భేషజానికి పోకుండా ముందుకు రావలసిందిగా మీద్వారా డిమాండ్ చేస్తున్నాను. అధ్యక్షా, ఒకవేళ గవర్నమెంటు ముందుకు రాకపోతే మీరు ఒక డైరెక్షన్ ఇవ్వండి. మీరు డైరెక్షన్ ఇచ్చి చర్చ ప్రారంభిస్తే మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం.

MR. SPEAKER: I will give a solution to that.

SRI AKBARUDDIN OWAISI: Sir,

MR. SPEAKER: Leave it at that, Mr. Owaisi. It is continuously one after the other. People are having clarification. Again you. Leave it at that. Okay, Mr. Owaisi.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I would like to set the records straight. I thought only the Leader of the Opposition loses the focus on the issue. But, till, now, he has not been informed by his party men. I was not informed or I was not called nor was I taken into confidence. No. It is right. The Hon'ble Leader of the Opposition is a very senior man. But, if he says like that then I can say that let us have focus on this issue. Otherwise, what happens is that we lose focus on the issue and we lose focus on the debate and we criticize one another and the issue is lost. So, as far as my party is concerned no matter what the Leader of the Opposition says we are going to show a lot of maturity on this issue and we are not going to lose the focus on that. We want the issue to be debated. Corruption is the issue and we want it to be debated. I request all the Opposition parties to be one and let us focus on this issue.

One has committed irregularities and the irregularities are committed because of the support of the Government. Jut now, the Hon'ble Minister has said that they would stand by the decisions taken then. When you stand by the decisions taken then you should also stand by this corruption that has happened. You should be transparent and you are totally responsible. Because of the Government that gentleman could amaze so much of wealth. Why are you forgetting that? If the support of the Government would not have been there that gentleman would not have been able to make so much of money. Why are you forgetting that? If that gentleman is responsible then the Government is also responsible. We want a debate on the subject.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సార్, మనం ఇక్కడ దేనిపైన చర్చ చేస్తున్నామనేది ఒక్కసారి ఆలోచన చేయాలి. ఒక ఎలిగేషన్ పైన కొందరు హైకోర్టులో పిటీషన్ వేశారు. మేము కూడా పిటీషన్ వేసామని చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడే చెప్పారు. ఈ పిటీషన్లన్నీ కలుపుకుని కోర్టు సిబిఐ ఎంక్వైరీకి ఆర్డర్ వేసింది. ప్రస్తుతం సిబిఐ ఎంక్వైరీ జరుగుతున్నది. ఇప్పుడు మీరు డిబేట్ చేయాలంటున్న వాటిలో ఎక్కువ జీఓలకు సంబంధించి ఆల్‌రెడీ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కొంత మందిని అరెస్ట్ కూడా చేశారు. వాటి మీద ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. ఇన్వెస్టిగేషన్ అడ్వాన్స్ స్టేజీలో ఉంది. దీనికి సంబంధించి సుప్రీం కోర్టులో ఇంకొక పిటీషనర్ కేసు వేశారు. ఇస్యూ నోటీస్ అని వచ్చింది. నేను కోరేది ఒక్కటే. దీని గురించి డిబేట్ చేయడానికి సభలో మనకు కొన్ని ప్రొసీజర్స్, సాంప్రదాయాలు, పద్ధతులున్నాయి. ఏ రకంగా చేయవచ్చో మీరు డిసైడ్ చేయండి. మీ ఆదేశాల మేరకు చర్చ చేయాలంటే మేము చర్చ చేస్తాం. కానీ ఇక్కడ ఉన్న అంశం ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా ఉంది. ప్రభుత్వం బోల్డ్ డెసిషన్స్ తీసుకుంటోంది. మేము గోడ

మీద పిల్లివాటంగా లేము. మాకు ఎక్కడా యాంబిగ్విటీ లేదు. ఒక ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ వీటి పైన ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు, ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యి వాళ్లు కోర్టులో ఛార్జ్‌షీట్ ఫైల్ చేయాల్సినప్పుడు ఆ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ ఆ జీఓలు ఇవ్వడంలో mala fide intention ఉందా, లేక ulterior motive ఉందా, లేక monetary benefit వచ్చిందా అనే విషయాల గురించి ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ చూసుకుంటుంది. దానికి మనం అడ్డుపడవలసిన అవసరం లేదు. ఆ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ వాళ్లు ఇన్వెస్టిగేషన్ చేసిన తరువాత కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తారు. That is how this thing has to go on. జీఓలన్నీ నెట్‌లో అందుబాటులో ఉన్నాయి. నెట్ నుంచి తీసుకుంటే అన్నీ జీఓలు వస్తాయి. That is where the problem is when an investigative agency is doing it. ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ (సిబిఐ) ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు కోర్టు ఆదేశాల మేరకు ఛార్జ్‌షీట్ చేసే ముందు is it proper to debate here అనేది మీరు డిసైడ్ చేయండి సార్. You will go by a decision. ట్రాన్స్‌పరెన్సీ విషయంలో గానీ, ఆనెస్టీ విషయంలో గానీ మేము చంద్రబాబు నాయుడు గారి దగ్గర నీతి వాక్యాలు నేర్చుకోవలసిన అవసరం లేదు. కరప్షన్‌కి వ్యతిరేకంగా మేమూ పోరాటం చేస్తున్నాం.We are very clear. I appreciate my young friend that his Party has completed 50 years. I congratulate their party for being in this House now. ఈరోజుకి వాళ్ల పార్టీ (ఎమ్ఐఎమ్) స్థాపించి 50 సంవత్సరాలైంది. ఆనెస్టీకి, ట్రాన్స్‌పరెన్సీకి ఈ ప్రభుత్వం ఖచ్చితంగా కట్టుబడి ఉంది. కరప్షన్ గురించి మాట్లాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం. కానీ నియమ నిబంధనల ప్రకారం, మీరు డిసైడ్ చేసిన దాని ప్రకారం మేము పోవడం జరుగుతుంది.

MR. SPEAKER: I leave it at that. What I would like to assure all the Members of the House is that since there is a demand from the House that we should have a discussion on this, I will call for a BAC immediately after conclusion of Zero Hour because a lot of Members especially first elected Members would like to participate in the Proceedings of the House. So, we will restrict Zero Hour for about Half an Hour. In the mean time, I will get ready for BAC. I request all the Members of the BAC to please be present for BAC where we will take a decision on date, time and the subject of that.

Now, we will go to Zero Hour.

మ.12.00

## జీరో అవర్

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం): అధ్యక్షా, ధన్యవాదాలు. మీ ద్వారా గీత కార్మికుల సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలిచాను. రాష్ట్రం మొత్తం మీద అనేక లక్షల మంది గీత కార్మికులు

వున్నారు. వారి వృత్తి పరంగా గాని, కుటుంబ సంక్షేమం గురించి గాని ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వారికి కొంత లబ్ది చేకూరుతున్నప్పటికీ, ఈ వృత్తిలో వచ్చిన ఇబ్బందులవల్ల పేద వర్గాలకు చెందిన గీత కార్మికులు మాత్రం చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ గీత కార్మికులనే వారు తాటిచెట్ల పైన ఆధారపడి వున్నారు. ముఖ్యంగా మా నియోజకవర్గంలో వేల మంది గీత కార్మికులు వున్నారు. వీరికి సంబంధించిన కొన్ని డిమాండ్లను ప్రభుత్వం తప్పకుండా ఆమోదించాలని నేను కోరుతున్నాను. వారికిచ్చే పెన్షన్‌ను రూ.200 కాకుండా, కనీసం రూ.500 చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా సొసైటీల్లో సభ్యులుగా వుండే గీత కార్మికులు ఎవరైనా మరణిస్తే అంటే చెట్టుపై నుండి పడితే మాత్రమే వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతోంది. కానీ ప్రమాదవశాత్తూ వేరే ఏ విధంగా మరణించినా, ఆ పేద కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదు. కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే గీత కార్మికులు చెట్టుపై నుండి పడిపోయి చనిపోతే మాత్రమే కాకుండా, సొసైటీలో రిజిస్ట్రేషన్ అయిన కార్మికుడు ఏ విధంగా మరణించినా కూడా కనీసం రూ.2,00,000/- ఎక్స్‌గ్రేషియా ఆ కుటుంబాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇంకా అనేక సమస్యలున్నాయి, వాటిన్నింటినీ కూడా పరిష్కరించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను.

MR.SPEAKER: During the Zero Hour, only one issue. Yes, Minister Garu..

శ్రీ పితాని సత్యనారాయణ (సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి ద్వారా వారికి జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల): స్పీకర్ సార్, ఈ అంశాన్ని నేను శాసన సభలో ప్రస్తావించడం, ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ఇది నాలుగవ సారి. నా నియోజకవర్గానికి సంబంధించినంత వరకు ఇది ఒక ప్రముఖమైన సమస్య, ప్రధానమైన సమస్య, చాలా తీవ్రమైన సమస్య. కాబట్టి, ప్రభుత్వం దృష్టికి, అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలోనే వున్నారు కాబట్టి వారి దృష్టికి కూడా మీ ద్వారా ఈ సమస్యను తీసుకువెళుతున్నాను. రుణ మాఫీ పేరు మీద చేనేత కార్మికులకు రూ.330 కోట్లు కేటాయించామని రాష్ట్ర ప్రభుత్వ పక్షాన మూడు సార్లు బడ్జెట్‌లో ఇదే అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించడం జరిగింది. మళ్లీ కొత్తగా ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం కూడా చేనేత కార్మికులకు 'రుణ మాఫీ' పేరు మీద వేల కోట్ల రూపాయలను మేం కూడా అందజేస్తున్నామని చెబుతున్నారు. వాస్తవానికి మొట్ట మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ చేనేత రుణ మాఫీ అనే ఆలోచన వచ్చిందే నేత కార్మికుల ఆత్మహత్యల వల్ల సార్. నేత కార్మికుల ఆత్మహత్యలకు 2008-2009 సంవత్సరంలో సిరిసిల్ల పట్టణం కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిన పరిస్థితి, దుస్థితి వుండేది. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారికి గాని, ఇదివరకు వున్న ఇద్దరు ముఖ్యమంత్రులకు కూడా ఈ విషయాన్ని నివేదించడం జరిగింది.

పలుమార్లు అడగడం కూడా జరిగింది. గవర్నమెంట్ ఏదైతే రూ.300 కోట్ల రూపాయల పైచిలుకు నిధులను ఈ రుణ మాఫీ పేరు మీద చేనేత కార్మికులకు కేటాయించిందో, అందులో కొన్ని బోగస్ సొసైటీలున్నాయని, అందులో కొంత మిగులు కూడా వుండబోతోందని ప్రభుత్వం కూడా ఆన్ రికార్డు అంగీకరించింది. అందుకే ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి మీ ద్వారా విన్నవించుకునేదేమంటే దయచేసి మాకు వేల కోట్లు అవసరం లేదు, వందల కోట్లు అవసరం లేదు. సిరిసిల్ల నియోజక వర్గానికి సంబంధించి, అదేవిధంగా ఈ రాష్ట్రంలో వున్న పవర్‌లూమ్ వర్కర్స్‌కి సంబంధించిన వ్యక్తిగత రుణాల మాఫీకి ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చినట్లయితే కేవలం రూ.15 కోట్ల నుండి రూ.25 కోట్లలోపే ఆ రుణాలన్నీ మాఫీ అవుతాయి. చేనేత రుణ మాఫీలో మిగులు కూడా వుంటోంది కాబట్టి, పవర్‌లూమ్ వర్కర్స్‌కి కూడా రుణమాఫీని వర్తింపచేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. శాసన సభా వేదికగా ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ఇది నాలుగవసారి. ఇది వరకే మీరు (గౌరవ స్పీకర్ గారు) ఒక మాట చెప్పారు. జీరో అవర్‌లో మెన్షన్ చేసిన ప్రతి సబ్జెక్టుకి, ప్రతి ప్రస్తావనకి కూడా ప్రభుత్వం నుండి ఖచ్చితంగా సమాధానం వస్తుందని చెప్పారు. అలాంటిది నాలుగు సార్లు ప్రస్తావించినా కూడా, ఈ సమస్య పట్ల ప్రభుత్వం నుండి ఇప్పటివరకు స్పందన రాలేదు. దయచేసి ఈసారైనా ప్రభుత్వం నుండి ఖచ్చితంగా ఒక నిర్ధిష్టమైన స్పందన వచ్చేటట్లు చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Let me clarify the Members. About 438 Special Mentions have already been cleared in this House. గత సమావేశాల నాటికి పెండింగులో వున్న అన్నింటినీ మనం క్లియర్ చేసేశాం. ఇంకా ఏమన్నా మిగిలుంటే ప్రభుత్వం తరపున కూడా మానిటర్ చేస్తున్నాం. తప్పకుండా మీకు సమాధానం వస్తుంది. మినిస్టర్ గారూ....

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. వారి ఆవేదన మాకు అర్థమైంది. సంబంధిత మంత్రి గారి ద్వారా తప్పకుండా వారికి సమాధానం పంపిస్తాం.

శ్రీ ఎం. విజయప్రసాద్ (విశాఖపట్నం-వెస్ట్)ః అధ్యక్షా, గతంలో ఈ హౌస్‌లో ఇదే అంశంపై మాట్లాడటం జరిగింది. గ్రేటర్ విశాఖపట్నంలో ఏవైతే జడ్.పి. స్కూల్సు వున్నాయో, అవి గ్రేటర్ విశాఖలో కలిసి 5 సంవత్సరాలైనా స్కూల్సు జడ్.పి. పర్వ్యూలోనే వున్నాయి. అవి గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్‌కి అప్పజెప్పలేదు. దాని వల్ల అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగక, అటు జడ్.పి. వాళ్లు చేయక, ఇటు కార్పోరేషన్ వాళ్లు చేయక మధ్యలోనే ఆగిపోయి ఆ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి వుంది. అలాగే స్కూల్ బిల్డింగ్స్ విషయంలో కూడా ఇబ్బందులుపడే పరిస్థితి వుంది. గతంలో సమస్యను మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు కూడా ఇష్యూ టెక్నికల్‌గా వుందని వారు చెప్పడం జరిగింది. అయితే 5 సంవత్సరాలు గడిచిపోయినా ఇప్పటికీ ఇంకా టెక్నికల్ అని సాకు చెప్పి వాటిని అలాగే వుంచడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అలాగే జడ్.పి. ప్రాపర్టీస్ ఏవైతే

వున్నాయో అవి గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిసిన తరువాత ఆ ప్రాపర్టీస్‌ని సంరక్షించే పరిస్థితి లేదు. అవి కూడా పరులకు అన్యాక్రాంతమయ్యే పరిస్థితులు వున్నాయి. కోట్ల రూపాయల ఖరీదైన భూములు అన్యాక్రాంతమౌతున్నాయి. దీని మీద తక్షణమే మంత్రి గారు దృష్టి పెట్టి వెంటనే వాటిని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కి హ్యాండోవర్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారి ద్వారా తప్పకుండా వారికి సమాధానం పంపిస్తాం.

శ్రీ సి.హెచ్. వెంకట్రామయ్య (గాజువాక)ః అధ్యక్షా, తమ ద్వారా గౌరవనీయులైనటువంటి ముఖ్యమంత్రి గారికి తెలియజేసేదేమంటే గతంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కి సొంతగా మైనింగ్ చేసుకునేందుకు గనులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ మధ్య కాలంలో ఐఎన్‌టియూసి ట్రేడ్ యూనియన్ల వాళ్లు, స్టీల్ ప్లాంటు వాళ్లు అందరూ కూడా రావడం జరిగింది. అంతేగాకుండా, విశాఖపట్నం స్టీల్ ప్లాంటు కోసం 26,000 ఎకరాల భూముల్ని ధారాదత్తం చేసి నిర్వాసితులైన వారిలో చాలా మందికి కనీసం కాంట్రాక్టు లేబర్ ఉద్యోగమైనా ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారు. ఉద్యోగాలన్నీ బయట వాళ్లకిస్తున్నారు. కాబట్టి, కాంట్రాక్టు లేబర్ ఉద్యోగాల్లో వంద శాతం అంటే ఎన్ని కాంట్రాక్టు లేబర్ ఉద్యోగాలైతే వున్నాయో, అవన్నీ కూడా నిర్వాసితులకే ఇచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. తప్పకుండా ఆ శాఖకు సంబంధించిన మంత్రి గారి ద్వారా వారికి జవాబు పంపిచడం జరుగుతుంది.

శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్.రాజు (చోడవరం)ః థాంక్యూ సార్. మా చోడవరం సహకార చక్కెర కర్మాగారం రాష్ట్రంలోనే గాక, భారతదేశంలోనే మంచి సహకార కర్మాగారం. మరి మా చోడవరం సహకార చక్కెర కర్మాగారానికి ప్రతి సంవత్సరం లాభాలు వస్తుంటే ప్రభుత్వ వైఖరి, ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఇబ్బందిపడే పరిస్థితి వున్నది. సంబంధిత మంత్రి గారు కూడా సభలో వున్నారు. మా సహకార చక్కెర కర్మాగారానికి కోజనరేషన్ ప్లాంట్ ఎక్స్‌పాన్షన్ చేయాలని గతంలో గౌరవ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రూ.22 కోట్లతో ఒక ప్రతిపాదన తయారుచేసి శంకుస్థాపన చేశారు. అది నేడు రూ.45 కోట్లు వెచ్చిస్తేనే గాని ఆ కార్యక్రమం జరగదని నిర్ధారణకు వచ్చారు. దానివల్ల షుగర్ ఫ్యాక్టరీకి లాభాలు వచ్చేకన్నా, నష్టమొచ్చే పరిస్థితి వుంది. కాబట్టి, ఆ ప్రయత్నాన్ని విరమించుకోమని అనేక సందర్భాల్లో మేం కూడా మనవి చేశాం.

అదేవిధంగా ఈ కో జనరేషన్ ప్లాంట్‌ని ఇప్పుడు మళ్లీ కుదించి రూ.35 కోట్లతోనో, రూ. 38 కోట్లతోనో ప్రభుత్వం టేకప్ చేయనుందని మాకు తెలియవచ్చింది సార్. అదేవిధంగా పనులు ప్రారంభించకుండా, ప్రభుత్వం అనాలోచితంగా నిర్ణయాలు తీసుకుని రూ.3 కోట్లు రుణాలు తీసుకువచ్చి బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసింది. బ్యాంకుల్లో వచ్చే ఫిక్స్‌డ్ డిపాజిట్ కంటే ఏ సంస్థ నుండైతే అప్పు తెచ్చామో, దానికి ఎక్కువ శాతం వడ్డీ కట్టే పరిస్థితి వుంది. ఇలాంటి అనాలోచిత నిర్ణయాల వల్ల మా చోడవరం సహకార చక్కెర కర్మాగారానికి నష్టం వాటిల్లే ప్రమాదముంది. కాబట్టి, దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈ కో-జనరేషన్ ప్లాంట్ ఎక్స్‌పాన్షన్ అనేది అనాలోచితంగా, నష్టం కలిగించే విధంగా కాకుండా లాభాలు వచ్చే పరిస్థితిని కొనసాగించేటట్లు ఆ ప్రయత్నాన్ని విరమించుకోమని కోరుతున్నాను. అదేవిధంగా రూ.8 కోట్లు అడిషనల్ షేర్ క్యాపిటల్ అండ్ డిపాజిట్‌గా మా సహకార చక్కెర కర్మాగారం రైతుల నుండి వసూలు చేసిన డబ్బు వుంది. ఆ మొత్తాన్ని చక్కెర కర్మాగారంలో సరైన అక్కౌంట్స్ మెయిన్‌టెయిన్ చేయకుండా ఖర్చుపెడుతున్న పరిస్థితి వుంది.....

(మైకు కట్ చేయబడింది.)

శ్రీమతి డా. జె. గీతా రెడ్డి (భారీ పరిశ్రమల శాఖా మంత్రి)ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా వారికి సమాధానం త్వరలోనే పంపిస్తాం.

శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్. రాజుః సార్... సార్...

MR.SPEAKER: That is enough. I have given you sufficient time. Please sit down. Satyavathi Rathod Garu.... మీరు మాట్లాడండి.

మ.12.10

శ్రీమతి సత్యవతి రాథోడ్ ః(డోర్నకల్) అధ్యక్షా, డోర్నకల్ నియోజక వర్గంలోని నర్సింహులుపేట, మరిపేడ మండలాలకు సంబంధించి డ్రింకింగ్ వాటర్ కోసం దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా 2009లో రూ.125 కోట్లతో పనులు ప్రారంభించి 2011లో పూర్తి చేయాల్సి ఉండగా, ఈ రోజు వరకు 10 శాతం గ్రామాలకు కూడా పైపులైన్ వేయలేకపోయారు. తిరిగి రూ.27 కోట్లు ఇస్తేనే చేస్తామని కాంట్రాక్టర్లు డిమాండు చేస్తున్నట్లు తెలిసింది. దాదాపు 280 హ్యాబిటేషన్స్‌కి సంబంధించి మంచి నీళ్లు లేక చాలా అవస్థలు పడుతున్నాము. దయచేసి మీరు ఒక ప్రత్యేకమైన రెవ్యూ పెట్టి, ఈ సమ్మర్‌లోనే పనులు పూర్తయ్యే విధంగా, మా నియోజకవర్గంలోని ప్రజలకు మంచి నీళ్లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి (పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి)ః అధ్యక్షా, విషయాన్ని అర్థం చేసుకున్నాం తగిన సమయంలో వారికి జవాబును పంపిస్తాం.

శ్రీ ఎం.లింగారెడ్డి (ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, ప్రొద్దుటూరు నియోజక వర్గం మున్సిపాలిటీలో మంచి నీటికి చాలా ఇబ్బందిగా ఉంది. ప్రొద్దుటూరు పట్టణానికి మంచి నీటి కోసం ఉద్దేశించిన కుందు–పెన్నార్ అనుసంధాన కాలువ కోర్టు స్టే వల్ల పని జరగకుండా ఆగిపోయింది. పోయిన సమ్మర్‌లో కూడా చాలా ఇబ్బందులు పడ్డాం. ఆల్‌రెడీ ఇప్పుడు మార్చి కూడా అయిపోతుంది కాబట్టి, ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో తీవ్రమైన మంచి నీటి కొరత ఉంది. అక్కడ ప్రక్కన ఆర్‌టిపిపి పైప్‌లైన్ పోతుంది కాబట్టి, దానికి 24 గంటలు ఎప్పుడూ అవసరం లేదు. కొద్ది రోజులు ఖాళీగా ఉంటుంది. ఆ పైప్‌లైన్‌లో నుండి కొద్ది రోజులపాటు, ఆ కోర్టు స్టే తొలగించేంతవరకు, కుందు నీళ్లు పెన్నాకు వచ్చేంత వరకు, ఆ పైప్‌లైన్ ద్వారా నీళ్లు ఇవ్వమని అడగటం జరిగింది. మున్సిపాల్ శాఖ మంత్రి గారిని జన్కో వారిని కూడా కోరడం జరిగింది.

శ్రీ పితాని సత్యనారాయణ ః గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత శాఖ మంత్రి గారి ద్వారా సమాధానాన్ని పంపిస్తాం.

శ్రీ టి.హరీష్‌రావు (సిద్ధిపేట)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు హోమ్ మినిస్టర్ గారు ఇద్దరు సభలో ఉన్నారు. టిఆర్‌ఎస్ పార్టీ, ముఖ్యంగా విద్యార్థులు – యువకుల పోరాటంతో హైదరాబాదు ఫ్రీ జోన్‌గా రద్దైపోయి ఆరవ జోన్‌లో అంతర భాగం అయ్యింది. మేము ఫ్రీ జోన్‌ని రద్దు చేయించాము, ఇది మా ప్రభుత్వ ఘనత అని ముఖ్యమంత్రి గారు చాలా గొప్పగా చెప్పారు. సంతోషం. కానీ ఈ రోజు వరకు అది అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో ఆరు జోన్లు ఉంటే, మిగతా అయిదు జోన్లలో సబ్ ఇన్స్‌పెక్టర్లకు ఇన్స్‌పెక్టర్లుగా ప్రమోషన్స్ ఇచ్చారు. కానీ, హైదరాబాద్‌తోసహా మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో నేటి వరకు ఎస్సైలకు ప్రమోషన్లను ఇవ్వడం లేదు. మేము చాలా సార్లు హోమ్ మినిస్టర్ గారి దృష్టికి, డిఐజీ, ఐజీ గారి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది. ఫ్రీ జోన్ రద్దుకు సంబంధించిన ఉత్తర్వులు ఇంకా మాకు రాలేదని వారంటున్నారు. స్వయంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారే రద్దయిందని ప్రకటిస్తారు. కానీ, ఐజీ గారు, డిఐజీ గారు ప్రభుత్వం నుండి ఇంత వరకు మాకు ఉత్తర్వులు రాలేదని చెబుతూ, పదోన్నతులు ఇవ్వకుండా ఆపుతున్నారు. అల్టిమేట్‌గా నష్టపోతున్నది ఎవరంటే, తెలంగాణా ప్రాంత ఎస్సైలు. అల్టిమేట్‌గా సిఐ పదవి నుండి డిఎస్పీలుగా ప్రమోషన్లు పొందే సమయంలో సీనియారిటీలో పూర్తిగా వెనుకబడే ప్రమాదం ఉంది. కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే వెంటనే ఈ మూడు నాలుగు రోజుల్లోగా వారికి ప్రమోషన్లు ఇవ్వాలి.

ఎందుకంటే, మార్చి 31 తేది దాటినట్లయితే మరలా క్రొత్త ఏసీఆర్‌లు రావాల్సి ఉంటుంది. మరలా మూడు నెలలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. కనుక మీ ద్వారా హోమ్ మినిష్టర్ గారిని కోరేదేమంటే, అన్నింటినీ నోట్ చేసుకోవడమనేది కాకుండా, ఒక స్పష్టమైన హామీనివ్వండి. దయచేసి ఒక రెండు మూడు రోజుల్లోగా వారికి ప్రమోషన్స్ ఇవ్వాలి. జీఓలు తేవడం కాదు అవి అమలయ్యేలా చూడాలి. ఫ్రీజోన్ రద్దు కావడం కాదు, దాని వల్ల తెలంగాణ ప్రాంత నిరుద్యోగులకు, ఉద్యోగులకు న్యాయం జరిగినప్పుడే దాని యొక్క ప్రతిఫలం ఉంటుంది.

శ్రీమతి పి.సబిత (హోం శాఖా మంత్రి) : అధ్యక్షా, ఈ అంశానికి సంబంధించిన ఫైల్ అల్‌రెడీ ప్రభుత్వానికి రావడం జరిగింది. లీగల్ ఒపీనియన్ తీసుకొని దానిని క్లియర్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

శ్రీ కె. శ్రీధర్ (పెదకూరపాడు): అధ్యక్షా, మా పెదకూరపాడు నియోజక వర్గంలో ఆర్ అండ్ బి రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. అదే విధంగా గుంటూరు నుండి అమరావతి వెళ్లే లో-లెవల్ బ్రిడ్జీలను హై-లెవల్ బ్రిడ్జీలుగా మార్చడం కోసం గతంలో అనేక సార్లు ముఖ్యమంత్రి గారికి లేఖలు రాయడం జరిగింది. వీటిని త్వరగా పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి): అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పి.ఎం.కమలమ్మ (బద్వేల్): అధ్యక్షా, మా బద్వేల్ నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. మా ప్రాంతంలో వ్యవసాయం మొత్తం కేవలం వర్షాధారం మీద ఆధారపడి ఉంది. అయితే, ఈ మధ్య కాలంలో తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా, బ్రహ్మసాగర్ ప్రాజెక్టు కుడి ఎడమ కెనాల్స్ ద్వారా మా నియోజక వర్గానికి నీరు సరఫరా అవుతుంది. ఈ రెండు కెనాల్స్ క్రింద 1,25,000 ఎకరాల భూమి సాగులోకి రావాల్సి ఉంది. అయితే అంత భూమి అందుబాటులో లేదు కాబట్టి, దాదాపు 35,000 ఎకరాల పొలము చెరువుల క్రింద ఉంది. అయితే బ్రహ్మసాగర్ కుడి ఎడమ కాలువల నుండి వచ్చే నీటిని చెరువుల క్రిందకు ఇవ్వడానికి చట్టం లేదని చెబుతున్నారు. అయితే అటు కెనాల్స్ క్రింద ఉండవలసినంత పొలాలు లేవు కాబట్టి, చెరువుల క్రింద ఉన్న 35,000 ఎకరాలను కూడా బ్రహ్మసాగర్ సిస్టంలోకి ఇంక్లూడ్ చేసినట్లయితే మొత్తం నియోజక వర్గంలో ఉన్న అన్ని పొలాలు సాగులోకి రావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, చెరువుల క్రింద ఉన్న భూములను కూడా బ్రహ్మసాగర్ పరిధిలోకి తీసుకురావడానికి ఒక పర్మనెంట్ జీఓను జారీ చేసినట్లయితే నియోజక వర్గంలో ఉన్న అన్ని పొలాలకు కూడా నీటి సరఫరా జరగడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ సమస్య విషయంలో అనేక సార్లు నేను మంత్రి గారికి రిప్రజెంట్

చేయడం జరిగింది. కాబట్టి, దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఒక పర్మనెంట్ జీఓను జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

SRI DHARMANA PRASADA RAO: Contents noted down. Government will take action accordingly.

శ్రీ షేక్ మస్తాన్‌వలి (గుంటూరు – ఈస్ట్)ః అధ్యక్షా, గుంటూరు నగరంలో రాష్ట్రంలోనే అతి పెద్ద రెండో ఆటోనగర్ ఉంది. ఆ నగర్‌లో సరైన రోడ్లు లేవు. ఆ ఆటోనగర్ మీద దాదాపు 50,000 మంది ఆధారపడి బ్రతికే పరిస్థితి ఉంది. దాదాపు రెండు సంవత్సరాల నుండి శాసన సభలో తమరి ద్వారా నాలుగైదు దఫాలుగా ప్రశ్నలు వేయడం జరిగింది. కాబట్టి ఆటోనగర్‌లో త్వరితగతిన రోడ్లను ఏర్పాటు చేసి, దాని మీద ఆధారపడి జీవిస్తున్న 50,000 మంది ప్రజలను కాపాడవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి.విజయకుమార్ (విశాఖపట్నం – నార్త్)ః అధ్యక్షా, రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప అనే రెండు పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందులో అనేక మంది మధ్యతరగతి కుటుంబీకులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు చాలా మంది డబ్బు కట్టారు. అయితే సకాలంలో ఆ రెండు పథకాల ద్వారా గృహాలను నిర్మించి ఇవ్వలేకపోయాము. అయితే ఆ డబ్బును తిరిగి వాపస్ చేయమని చాలా మంది దరఖాస్తు చేసుకున్నప్పుడు, ఆ డబ్బును కూడా పూర్తిగా ప్రభుత్వం వాపస్ చేయని పరిస్థితి ఉంది. అనుకున్న విధంగా ప్రభుత్వం గృహాలను నిర్మించనందుకు, జాప్యం జరిగినందుకు, కట్టిన డబ్బుకి ఇంట్రస్ట్‌ను ఇవ్వాల్సిందిపోయి, వారు కట్టిన డబ్బును కూడా పూర్తిగా వాపస్ చేయకపోగా, కొంత డబ్బును మినహాయించుకొని వాపస్ చేసే పరిస్థితి వస్తోంది. రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప ద్వారా పూర్తిగా గృహాలను నిర్మించి ఇచ్చినా ప్రజలకు మేలు జరుగుతుంది. లేదా వారు కట్టిన డబ్బుకు వెంటనే బ్యాంకు వడ్డీ రూ.1 చొప్పున లెక్కించి చెల్లించే దానికి బదులు, లబ్ధిదారులు కట్టిన డబ్బును కూడా తిరిగి ఇవ్వకుండా కొంత మినహాయించి ఇచ్చే పరిస్థితి వస్తువుంటే, చాలా బాధపడే పరిస్థితి ఉంది. దయచేసి ఆ కట్టిన డబ్బును పూర్తిగా వాపస్ చేయడం గానీ, సకాలంలో గృహాలను నిర్మించే కార్యక్రమం గానీ చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యల కోసం ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ ఎస్.సోమ (అరకువాలి)ః థ్యాంక్యూ సార్. గిరిజన కార్పోరేషన్ ఉన్నది గిరిజన ప్రజల కోసం. గిరిజనులు సుమారు 26 రకాలైన అటవీ ఉత్పత్తులను జి.సి.సికి అమ్ముతుంటారు. గత సంవత్సరం కిలో చింతపండు ధర రూ.22/-కు తీసుకుంటే ఈ సంవత్సరం రూ.15/-కే తీసుకుంటున్నారు. మా ప్రాంతంలో సుమారు ఏడు వేల నుండి పది వేల క్వింటాళ్ల చింతపండు ప్రతి సంవత్సరం గిరిజనులు సేకరిస్తారు. అలాగే డెబ్బై వేల మంది దీని మీద ఆధాపడి జీవిస్తున్నారు. కాబట్టి దయచేసి కిలో చింతపండు ధర రూ.15/-కు బదులు రూ.30/-కి జి.సి.సి కొనుగోలు చేయాలని మా గిరిజన సోదరులు విశాఖ ఏజెన్సీలో బంద్ కూడా పాటించడం జరిగింది. సరసమైన ధరలకు చింతపండుతోబాటు ఇతర రకాలైన అటవీ ఉత్పత్తులను కొనాల్సిన బాధ్యత జి.సి.సి.కి ఉన్నది. జి.సి.సి కిలో చింతపండు ధర రూ.15/- కాకుండా రూ.30/-కి కొనాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారితో మాట్లాడి సమాధానం పంపించడం జరుగుతుంది.

డా.(శ్రీమతి)బి.చంద్రావతి (వైరా)ః థ్యాంక్యూ స్పీకర్ సార్. మనకిప్పుడు ఆల్‌మోస్ట్ సమ్మర్ వచ్చేసింది. టెంపరేచర్ కూడా బాగా పెరిగిపోతున్నది. మా వైరా నియోజక వర్గంలో మేజర్ వాటర్ సప్లై వైరా చెరువు నుంచి ఉన్నది. కానీ మా దురదృష్టమేమిటంటే మా నియోజకవర్గ కేంద్రం నుంచి పక్కనున్న రెండు నియోజక వర్గాలకు వాటర్ వెళుతున్నది గానీ మా నియోజకవర్గ కేంద్రంలో మూడు నాలుగు, రోజులకొకసారి వాటర్ అందుతున్నది. అది కూడా ఇర్రెగ్యులర్ బేసిస్‌లో వేకువ జామున 2.00 గంటలకు 3.00 గంటలకు వాటర్ ఇస్తున్నారు. పైపెచ్చు ఇప్పుడు కరెంట్ కోతలు ఎక్కువ కావడం వల్ల ఇంకొక రెండు, మూడు రోజులు ఎక్స్‌టెండ్ చేస్తూ తాగునీరు ఇచ్చే పరిస్థితులున్నాయి. మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు సంబంధిత విషయం గురించి వినతిపత్రాలు కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు గ్రౌండ్ వాటర్ లెవల్ కూడా పడిపోయింది కాబట్టి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక వాటర్ ట్యాంకర్ అందుబాటులో ఉండేటట్లుగా చూడాలి. కేవలం ప్రజలు యాజిటేషన్ చేస్తేనే ప్రస్తుతం వాటర్ ట్యాంకర్లు పంపిస్తున్నారు తప్ప వారికి రెగ్యులర్ బేసిస్‌లో అందడం లేదు. ప్రత్యేకంగా మా వైరా నియోజకవర్గంలోని అయిదు మండలాలలో ఒక వాటర్ ట్యాంకర్ ఉండే విధంగా చూడాలి. అంతే కాకుండా, గిరిజన తాండాలలో ఉండే మహిళలు తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే రెండు, మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి తాగునీరు తెచ్చుకునే పరిస్థితులున్నాయి కాబట్టి వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేకమైన ఫండ్‌ను కూడా గ్రాంట్ చేయాలని కోరుతున్నాను. దీనితోపాటు

వైరా మండల కేంద్రంలో సెపరేట్ వాటర్ ట్యాంకును నిర్మించి, సెపరేట్ ఫిల్టర్ బెడ్, పైప్‌లైన్ వేస్తే హెడ్‌క్వార్టర్‌లో తాగునీటికి ఇబ్బంది ఉండదు కాబట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యల కోసం సంబంధిత డిపార్ట్‌మెంటుకు సూచించడం జరుగుతుంది.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణ (నిజామాబాద్ – అర్బన్)ః అధ్యక్షా, ప్రపంచ వ్యాప్తంగా భక్తులు వచ్చే తిరుమల శ్రీనివాసుని తల్లిగారైన వకుళా మాత ఆలయం తిరుపతికి దగ్గరలో పేరూరు గుట్టపైన ఉన్నది. వకుళామాత ఆలయం మైనింగ్ మాఫియా బారినపడి కుచించుకుపోతున్న పరిస్థితి ఉన్నది కాబట్టి సంబంధిత ఆలయానికి సంపూర్ణమైన రక్షణ కల్పించి, అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అంతే కాకుండా, నగరం నడిబొడ్డున ఉండే ఆసిఫ్‌నగర్‌లో ఉన్న హనుమాన్ ఆలయానికి సర్వే నెం.32లో ఉన్న భూమిపై హక్కులను గతంలో అనేకమైన ఆరోపణలు ఎదుర్కొన్న జిల్లా ఉన్నతాధికారి ప్రైవేటు వ్యక్తులకు దారాధత్తం చేసి రికార్డులు మార్చారు. ఆ రికార్డులన్నీ సరిచేసి ఆ భూమి హక్కులు తిరిగి ఆలయానికి బదిలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యల కోసం సంబంధిత డిపార్ట్‌మెంటుకు సూచించడం జరుగుతుంది.

శ్రీ ఆకుల రాజేందర్ (మల్కాజిగిరి)ః మా మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆల్వాల్ ప్రాంతంలో ఏడు చెరువులున్నాయి. ఆ చెరువులన్నీ డ్రెయిన్ వాటర్‌తో నిండి దుర్గంధం వస్తున్నది. దానితోపాటుగా విపరీతంగా గుర్రపుడెక్క విస్తరించడంతో రోజురోజుకు దోమల బెడద పెరుగుతున్నది. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు దోమలబారిన పడకుండా గౌరవ మునిసిపల్ శాఖామాత్యులవారు సంబంధిత చెరువుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చేసిన సూచనలను నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యల కోసం సంబంధిత డిపార్ట్‌మెంటును ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ టి.వి.రామారావు (కొవ్వూరు)ః నా నియోజక వర్గంలో హౌసింగ్‌కు సంబంధించి ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా సుమారుగా 1,080 ఇండ్లను డిపార్ట్‌మెంట్ సూచించిన సూచనల మేరకే వారు కట్టుకున్నప్పటికీ వారికివ్వాల్సిన డబ్బును ఇంతవరకు శాంక్షన్ ఇవ్వలేదు.

ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇండ్ల చొప్పున ఇచ్చారు గానీ నా నియోజకవర్గంలో కడు పేదవారు ఉన్నప్పటికీ వారికి ఇండ్లు శాంక్షన్ చేయలేదు. దయచేసి హౌసింగ్ విషయంలో పార్టీల రంగులు చూడొద్దని కోరుతున్నాను. మా ఏరియాలో ఎంపీ గారు రెకమండ్ చేసిన ఇండ్లు ఇస్తున్నారు. అంటే ఇండ్లు ఉన్న వారికే మరలా ఇండ్లు ఇస్తున్నారు. వారికిచ్చినందుకు మాకు బాధ లేదు గానీ ఈ విషయంలో అన్యాక్రాంతం జరుగుతున్నది. నిజంగా నష్టపోయిన వారు చాలా మంది ఉన్నారు. దీని గురించి మా ఇంఛార్జి మంత్రి గారి దగ్గర కూడా మొరపెట్టుకున్నాం. దయచేసి మా అభ్యర్థనను పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. మా నియోజకవర్గానికి కోటి రూపాయలిస్తామని చెప్పి కేవలం యాభై లక్షల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. 2,000 ఇండ్లలో కనీసం 1,000 ఇండ్లు ఇచ్చినా కొంత వరకు మేం పేదవారిని ఆదుకున్నవారమవుతాం గనుక దయచేసి ఇది పరిశీలనలోకి తీసుకొని కడు పేదవారిని ఆదుకోమని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగిన చర్యల కోసం సంబంధిత డిపార్ట్‌మెంటును ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ చిన్నం రామకోటయ్య (నూజివీడు)ః అధ్యక్షా, 2011 సంవత్సరంలో గ్రామ గ్రామాన రచ్చబండ కార్యక్రమాన్ని పెట్టి ప్రజల సమస్యల మీద అర్జీలు తీసుకున్నారు. అందులో ముఖ్యంగా హౌసింగ్‌కు సంబంధించి నా నియోజకవర్గంలో 9,000 అర్జీలు రాగా వారిలో 5,471 మందిని అర్హులుగా తేల్చారు. ప్రభుత్వం గత అక్టోబర్ మాసంలో ప్రతి నియోజక వర్గానికి 2,000 ఇండ్లను కేటాయిస్తున్నట్లుగా జి.ఓ.నెం.33 ఇచ్చారు. కానీ 2,000 ఇండ్ల కేటాయింపు ఇంతవరకు అమలు కాలేదు గనుక వెంటనే అమలుచేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

రెండవది మిగిలిన దరఖాస్తులు అట్లాగే సీనియారిటీలో ఉంటాయా లేదంటే మళ్లీ మరో రచ్చబండలో అర్జీలు పెట్టుకోవాలా అనే విషయం గురించి ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలి. ఎందుకంటే శాచ్యురేషన్ మోడ్‌లో ఇళ్లు ఇస్తామన్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ అర్జీ ఇవ్వగానే ఇళ్లు వస్తుందని నమ్మి ఇళ్లు కట్టుకుంటున్నారు. కాబట్టి 5,471 మందికి సంబంధించి పరిస్థితి ఏమిటనేది స్పష్టం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగిన చర్యల కోసం సంబంధిత డిపార్ట్‌మెంటును ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ ఎన్.సుగ్రీవులు (పాలకొండ)ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ నియోజక వర్గం ఎస్.టి నియోజక వర్గం. అక్కడ చాలా గిరిజన గ్రామాలు కొండల పైన ఉంటాయి. తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వలన అక్కడ ఉండే ఊట బావులు కూడా ఇంకిపోయి నీళ్లు లేని పరిస్థితి. కొండలపైన ఉండే గ్రామాలలో నివసించే ప్రజలు నీళ్లు కావాలంటే అయిదారు కిలో మీటర్లు కిందికి దిగి మైదాన ప్రాంతంలో ఉండే గ్రామాలలోని నూతులలో నీళ్లు తోడుకొని పైకి తీసుకెళ్లే పరిస్థితులున్నాయి. దయచేసి ఈ వేసవి కాలంలోనైనా ట్యాంకర్ల ద్వారా వాటర్‌ను అందించి కొండ ప్రాంతంలో ఉండే గిరిజనులకు మంచినీటి దాహం తీర్చాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగిన చర్యల కోసం సంబంధిత డిపార్ట్‌మెంటును ఆదేశించడం జరుగుతుంది.

మ.12.30

శ్రీ కూన శ్రీశైలం గౌడ్ (కుత్బుల్లాపూర్): అధ్యక్షా, జి.హెచ్.యం.సి. సిబ్బంది, సిటీ పరిసర ప్రాంతంలో గానీ, మాకు ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చెత్త కుప్పల డంపింగ్‌ను ఎక్కడ పడితే అక్కడ డంప్ చేయడం మూలనా, తద్వారా ముఖ్యంగా స్లమ్ ఏరియాల్లో చాలా మందికి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చి, అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి గారికి కూడా గతంలో ఒకసారి చెప్పడం జరిగింది. ఈ చెత్త కుప్పల డంపింగ్ విషయంలో ఆల్టర్‌నేటివ్‌గా ఒక సలహా ఇచ్చినట్లైతే బాగుంటుంది. మా దగ్గర ఉన్న హెచ్.యం.టి. ఫ్యాక్టరీకి సంబంధించిన 600 ఎకరాల భూమిలో చుట్టుప్రక్కల నుంచి చెత్త కుప్పలను తీసుకువచ్చి అక్కడ డంపింగ్ చేయడం నిత్యం జరుగుతోంది. అదే విషయాన్ని నేను మరల మరొకసారి మీ ద్వారా మునిసిపల్ శాఖామాత్యుల వారికి తెలియజేస్తున్నాను. తక్షణమే చర్యలు తీసుకోవల్సిందిగా కూడా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత డిపార్టుమెంట్‌కు పంపించి, తీసుకున్న చర్యల గురించిన సమాధానాన్ని సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుంది.

جناب ممتاز احمد خاں (Sri Mumtaz Ahmed Khan): جناب اسپیکر صاحب! آج مارچ کے مہینہ ہی سے اتنا سخت موسم گرما شروع ہوگیا ہے۔ محکمہ برقی کی جانب سے روزانہ دو گھنٹے پاورشٹ ڈاؤن کا اعلان کیا گیا، لیکن آج روزانہ چھ چھ گھنٹے لائٹ بند ہو رہی ہے جس کی وجہ سے آج طلباء کو امتحانات کے سلسلہ میں دشواری ہورہی ہے۔ اسی طرح امتحان ہالوں میں بھی نہ لائٹ ہی ہے اور نہ ہی کوئی ventilation ہے۔ جو بچے گھروں میں پڑھ رہے ہیں، ان کو بھی disturbance ہورہا ہے۔ موسم گرما میں گرمی کی وجہ سے سارے ٹرانسفارمرس گرم ہوجاتے ہیں، اور اوورلوڈ ہونے کی وجہ سے جوٹرانسفارمرس فیل ہوتے ہیں، ہر سال مسلسل ہر میٹنگ میں موبائل ٹرانسفارمرس کے لئے کہا جارہا ہے لیکن ہر ڈیوزن میں تھوڑے ہی موبائل ٹرانسفارمرس ہیں۔ جب کبھی جہاں بھی کوئی ٹرانسفارمر فیل ہوجاتا ہے، تو چھ چھ گھنٹے، آٹھ آٹھ گھنٹے اس ٹرانسفارمر کو تبدیل نہیں کیا جاتا۔ میری آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ کم سے کم آپ برقی کو regulate کریں اور حکومت کی جانب سے صحیح طریقہ سے اعلان کریں کہ کتنے گھنٹے روزانہ شٹ ڈاؤن ہوگا، کیونکہ unofficial شٹ ڈاؤن کی وجہ سے سارے لوگوں کو تکلیف ہورہی ہے۔ اسی طرح اوور ہیڈ ٹینکس سے جو پانی سپلائی کیا جاتا ہے، کرنٹ فیل ہونے کی وجہ سے پانی کی سپلائی بھی متاثر ہورہی ہے۔ میری آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ آپ اس سسٹم کو صحیح کریں کیونکہ آج مارچ ہی میں پاور کا اتنا shortage ہے تو مئی کے مہینہ تک عوام کو کتنی تکلیف ہوگی؟ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ وہ برقی کے تعلق سے غور کرے۔ اسی طرح دواخانوں میں بھی پاورشٹ ڈاؤن ہونے کی وجہ سے کافی مریضوں کو تکلیف ہورہی ہے۔

శ్రీ ధర్మాన ప్రసాద రావు: సార్, సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని సంబంధిత డిపార్టుమెంట్‌కు పంపించి, పరిశీలించడం జరుగుతుంది. అదే విధంగా తగిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది. సంబంధిత డిపార్టుమెంట్ నుంచి సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ జి.వి.సీతారామాంజనేయులు: Thank you Sir, for giving me opportunity to speak.

అధ్యక్షా, వినుకొండ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ వాటర్ ఉంది. దాని మూలాన డ్రింకింగ్ వాటర్‌కు పెద్ద సమస్య ఉంది.

మిస్టర్ స్పీకర్: ఆంజనేయులు గారు, మీరు ఆర్ అండ్ బి రోడ్స్ గురించి మాట్లాడతామన్నారు. డ్రింకింగ్ వాటర్ గురించి మాట్లాడుతున్నారు. ఏదో ఒకటి మాట్లాడండి.

శ్రీ జి.వి.సీతారామాంజనేయులు: అవును సార్, సరే మీరు చెప్పినట్టుగానే ఆర్ అండ్ బి రోడ్స్ కూడా చాలా అద్వాన్నంగా ఉన్నాయి. గుంటూరు-కర్నూలు State Highway కూడా చాలా దెబ్బతిన్నది. రోడ్డుకు ఇరువైపుల సైడ్స్ సరిగా ఫిల్ చేయకపోవడం వల్ల, చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా రాష్ట్రంలోని చాలాచోట్ల ఆర్ అండ్ బి రోడ్స్ పరిస్థితి బాగోలేదు. సరైన మెయింటెనెన్స్ లేదు. రోడ్ యాక్సిడెంట్స్ వల్ల అనేక మంది ప్రాణాలు పోతున్నాయి. యాక్సిడెంట్స్‌కు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. దెబ్బతిన్న రోడ్స్‌కు వెంటనే రిపేర్స్ చేయించి, యాక్సిడెంట్స్ జరగకుండా, తగిన చర్యలు తీసుకోమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: విషయం నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుంది. సమాచారాన్ని సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా,

MR.SPEAKER: We will be going into Special Mention now. I thought that you will be giving a petition. You want to present a petition, or you want to make a mention. మీరు ఇందాక నాకు చూపించింది పిటీషన్ అనుకున్నాను. సరే మాట్లాడండి జూలకంటి రంగారెడ్డి గారు.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, నల్లగొండ జిల్లాలో ఎస్.ఎల్.బి.సి. టన్నెల్ ప్రాజెక్టులో అంతర్భాగంగా నక్కలగండి ఎత్తిపోతల పథకానికి సంబంధించినది ఈ విషయం. 14 మండలాల్లో అంటే మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లో ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలు ఉన్నాయి. ప్రజలు ఆ నీరు త్రాగడం వల్ల అనారోగ్యం బారినపడుతున్నారు. త్రాగునీటి సమస్య అదే విధంగా సాగు నీటి సమస్య ఉంది. మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేటటువంటి ప్రాజెక్టు అది. ప్రభుత్వానికి ఫిజిబిలిటీ రిపోర్టు కూడా ఇవ్వడమనేది జరిగింది. ఈ ప్రాజెక్టును టేకప్ చేయడానికి రూ.3,865 కోట్లు ఖర్చు అవుతుంది, 45 టి.యం.సి. వాటర్‌ను తీసుకువచ్చి, ప్రయోజనం చేకూర్చడం జరుగుతుందనే విధంగా ఆ రిపోర్టును ఇవ్వడం జరిగింది. ఆ నివేదిక ఇచ్చి కూడా రెండు సంవత్సరాల కాలం అయింది. చాలా ఇబ్బందికరంగా ఉంది. నల్లగొండ జిల్లాలోని ఆ 14 మండలాలకు సంబంధించిన ప్రజలు ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ వాటర్ త్రాగడం మూలాన, అనారోగ్యానికి గురౌతున్నారు. తరువాత ఆ ప్రజలంతా కూడా కరువుకు గురై ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. దయచేసి ఆ ప్రాజెక్టుకు సంబంధించి పరిపాలనా

ఆమోదం ఇస్తూ, అందుకు సంబంధించిన నిధులను కూడా రిలీజ్ చేసి, ప్రాజెక్టు పనులను టేకప్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: సార్, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయమై తగిన చర్యల నిమిత్తం డిపార్టుమెంట్‌కు పంపించడం జరుగుతుంది. సభ్యులకు తగిన సమాచారం కూడా పంపించడం జరుగుతుంది.

MR.SPEAKER: Yes. Balala sab, Special Mention.

SRI AHMED BIN ABDULLAH BALALA: This is regarding the Pay Scale rectification for Sub Engineers working in the A.P.Power Sector.

صاحب! اے پی پاور سب انجینیرس کے ساتھ ایک عرصہ دراز سے ناانصافی ہورہی ہے۔ ایک اسٹیج سے اگلے اسٹیج کے درمیان دو تین increments کا فرق ہے، جبکہ سب انجینیرس سے .A.A.E کے اسٹیج میں پندرہ increments کا فرق ہے، جس کی وجہ سے سب انجینیرس کے ساتھ بہت زیادہ ناانصافی ہورہی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہوں گا کہ وہ اس سلسلہ میں انصاف کرے۔ جس طریقہ سے دوسرے اسٹیجوں میں بھی دو دو، تین تین increments کا فرق ہے، اسی حساب سے وہی اسکیل ان کو بھی دی جائے۔ شکریہ۔

جناب محمد مقتدا خاں (Sri Mohd.Muqtada Khan): صاحب! میری constituency حلقۂ کاروان میں شاتان تالاب، لنگر ہاؤز، کٹوراہاؤز، بلکاپور نالہ، وغیرہ یہ چند lakes اور نالے ہیں، مجھے بولتے ہوئے بھی تھوڑی سی ہچکچاہٹ محسوس ہورہی ہے کیونکہ اسمبلی کے ہر سیشن میں اس مسئلہ کو اٹھایا جارہا ہے، مگر آج تک نہ کلکٹر صاحب اس پر دلچسپی لے رہے ہیں اور نہ بلدیہ کے کمشنر صاحب اس پر دلچسپی لے رہے ہیں۔ صاحب! ایک تو نالوں کی ڈی سلٹنگ نہ ہونے کی وجہ سے مچھروں کی کثرت سے لوگوں کو اتنی تکلیف ہے کہ لوگ شام کے وقت بات نہیں سکتے۔ شاتان تالاب، لنگر ہاؤز تالاب اور کٹوراہاؤز وغیرہ تو مچھروں کے گڑھے بن کر رہ گئے ہیں۔ کٹوراہاؤز کے سلسلہ میں محکمہ آثارِ قدیمہ والوں سے گزارش کی گئی کہ بلدیہ والے اس کو لے کر ایک اچھا اور خوبصورت ہاؤز بنانا چاہ رہے ہیں، لیکن آج تک اس پر کوئی دلچسپی نہیں لی جارہی ہے، جس سے مانومینٹ بھی خراب ہورہا ہے۔ شاتان تالاب جوڈرینج اور مچھروں کا گڑھا بنا ہوا ہے، اس پر دلچسپی نہیں لی جارہی ہے۔ میں آپ کے ذریعہ حکومت کو بولنا چاہ رہا ہوں کہ جلد سے جلد اس پر توجہ دیں تو لوگوں کو راحت مل سکتی ہے۔ صاحب! میرے علاقہ میں مچھر اتنے زیادہ ہیں کہ لوگ شام کے وقت بات نہیں کرسکتے۔ مہربانی فرما کر اس مسئلہ کو سنجیدگی سے لینے کے لئے بولئے صاحب!

جناب اسپیکر (Mr.Speaker): آپ لکھ کر بھیج دیجئے۔ میں اس کو دیکھ لوں گا۔

## అర్జీల సమర్పణ

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): స్పీకర్ సార్, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది యూనివర్శిటీ అధ్యాపకులు బ్లాక్ గ్రాంట్ మంజూరు చేయాలని, వారికి యు.జి.సి. వేతనాలను ఎరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలని, అదే విధంగా యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న చాలా పోస్టులను భర్తీ చేయాలని మరియు యు.జి.సి. నిబంధనల మేరకు వారికి వేతనాలు పెంచాలని కోరుతూ చాలా కాలంగా ధర్నాలు నిర్వహిస్తున్నారు. కావున, వారి యొక్క న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన కోర్కెలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ, తమరి ద్వారా ఈ పిటీషన్‌ను ప్రభుత్వానికి అందజేస్తున్నాను.

**(పిటిషన్ పంపారు)**

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట): సార్, జగ్గయపేట పట్టణంలో యాభై వేలకు పైగా పాపులేషన్ ఉంది. డ్రింకింగ్ వాటర్‌కు చాలా ఇబ్బంది పడుతున్నారు. దగ్గర్లోని పాలేరులో ఉన్నటువంటి pure filtration wells ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించడం జరుగుతోంది. త్రాగునీటికి చాలా

కొరత ఉంది. కాబట్టి కృష్ణా నది ద్వారా జగ్గయపేట పట్టణానికి త్రాగునీరు అందించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ పిటీషన్‌ను ప్రభుత్వానికి మీ ద్వారా అందజేస్తున్నాను.

**(పిటిషన్ పంపారు)**

డా.పరసా వెంకట రత్నయ్య (సూళ్లూరుపేట): స్పీకర్ సార్, ఒక ముఖ్య విషయం గురించి మీకు పిటీషన్‌ను అందజేస్తున్నాను. ఏమిటంటే, ప్రపంచ ప్రఖ్యాతిగాంచినటువంటి పులికాట్ లేక్ నెల్లూరు జిల్లాలో ఉంది. ఈ లేక్‌లో ప్లెమింగ్ బర్డ్స్ అంతా ఉన్నాయి. నేలపట్టు బర్డ్స్ సాంక్చురి లాంటి ప్లెమింగ్ బర్డ్స్ అన్నీ కూడా అక్కడ ఉన్నాయి. ఈ లేక్ భారత దేశంలోగానీ, ప్రపంచ దేశాల్లో గానీ ఉన్నటువంటి వాటిలో అతి ముఖ్యమైనటువంటి బర్డ్స్ సాంక్చురీ. At the same time, అతి ముఖ్యమైనటువంటి మంచినీటి సరస్సు. దీని పేరుతో ఈ రోజున ప్లెమింగ్ ఫెస్టివల్ జరుపుతున్నారు. మీరు ఈ మధ్యే ఏవిధంగానైతే అరుకుకు ఎమ్మెల్యేలనంతా పిలుచుకొనిపోయారో, ఆ విధంగానే ప్రతి సంవత్సరం ప్రభుత్వం జరుపుతున్నటువంటి ఈ ఫ్లెమింగ్ ఫెస్టివల్‌కు కూడా ఎమ్మెల్యేలనంతా అక్కడకు తీసుకువచ్చి, నేలపట్టు బర్డ్స్ సాంక్చురీ, ప్లెమింగ్ ఫెస్టివల్‌ను సమీక్షింపజేయాలని మిమ్మల్ని కోరుతూ ఈ పిటీషన్‌ను అందజేస్తున్నాను. అదే విధంగా పర్యాటక శాఖ మంత్రి గారిని అందుకు గాను ప్రత్యేకంగా నిధులను మంజూరు చేసి, రిలీజ్ చేయాలని కోరుతూ, మామూలుగా జరిగే విధంగా రెండు రోజులు గాకుండా, మూడు రోజులు ఆ ప్లెమింగ్ ఫెస్టివల్‌ను ప్రభుత్వం నిర్వహించాలని, ఆ విధమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కూడా నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**(పిటిషన్ పంపారు)**

మ.12.40

శ్రీమతి పి. సునీతమ్మ : అధ్యక్షా, నా నియోజక వర్గంలో 110 ఎస్‌సి, ఎస్‌టి, బిసి కాలనీలలో విద్యుత్ సౌకర్యాలు ఇంతవరకూ లేవు. 700లకు పైగా కరెంటు పోల్స్ అవసరం ఉంది. దాదాపు రెండు, మూడు సంవత్సరాల నుండి ఫైట్ చేస్తున్నాము. 110 కాలనీలకు కరెంటు పోల్స్ ఇంతవరకూ ఇవ్వలేదు. కరెంటు సమస్య ఎక్కువగా ఉంది. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో మాకు వచ్చే నిధులు రిలీజు చేసి చూస్తున్నాము, ఇంతవరకూ కాలేదు. 65 కాలనీలలో స్కూల్స్ మీద ఉన్న 11 కెవి, ఎల్‌టి లైన్స్ వెంటనే మార్చాలని డిమాండ్ చేశాము. ఇంతవరకూ ఆ లైన్స్ మార్చ లేదు. పాఠశాలలు, ఇళ్ల మీద నుండి వైర్లు పోతున్నాయి కాబట్టి వెంటనే చర్యలు తీసుకొని వాటిని మార్చాలని కోరుతున్నాను.

( పిటీషన్‌ను పంపించడం జరిగింది )

ఆర్. చంద్రశేఖర రెడ్డి (వనపర్తి)ః నా నియోజక వర్గ హెడ్ క్వార్టర్స్ వనపర్తిలో ఐటిఐ కాలేజ్ ఉంది. ఐటిఐ వచ్చినా వసతులు లేకపోవడంతో విద్యార్థుల చదువు అలాగే సాగుతోంది. ఇటీవల కాలంలో వారి కాలేజ్ వార్షికోత్సవానికి నేను వెళ్లాను. వారి బాధలు వర్ణనాతీతం, వెంటిలేషన్ కూడా లేదు. ఇబ్బందులు పడుతున్నారు. వారంతా నాకు పిటీషన్ ఇచ్చారు. కావున విద్యార్థుల కష్టాలు తీర్చడానికి సొంత భవన నిర్మాణం కోసం ఈ సంవత్సరంలో నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( పిటీషన్‌ను పంపించడం జరిగింది )

SMT.CHRISTINE LAZARES(NOMINATED): Thank you very much Sir. In this historic month of March which is earmarked as Women's Day Centenary Celebrations, I want to bring to your kind notice a special mention and a petition from the people who are working as joginis and devadasis.

MR.SPEAKER: It cannot be both. Please submit a petition.

SMT.CHRISTINE LAZARES: We have asked to give you special time for women to speak in this month of March. I request you to please give us special mention. Regarding joginis and devadasis, the Government of Andhra Pradesh has passed 'Prevention of Dedication Act, 1988' but till today we have so many people working as devadasis. To stop the dedication in every nook and corner, I am of the strong opinion that the Act should be implemented in spirit.

I once again request through you the Government to see that the Act is implemented so that we will not have any such problems later.

MR.SPEAKER: Now let us take up Demands for Grants.

## 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక
## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI K.JANA REDDY, (MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL WATER SUPPLY): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5144,83,05,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

SRI D.MANIKYA VARAPRASAD RAO (MINISTER FOR RURAL DEVELOPMENT AND NREGS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5064,72,63,000/- under Demand No.XXXII(32) – Rural Development."

## కోత తీర్మానాలు (అనుబంధం – 1)

MR.SPEAKER: Demands moved. Cut Motions from 489 to 573 are deemed to have been moved.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! میں پولیس ملازمین کے تعلق سے یہ petition آپ کے پاس بھیج رہا ہوں۔ G.O.No.280 کی عمل آوری کے لئے مجلس اتحاد المسلمین کا اور ہمارے فلور لیڈر، جناب اکبر الدین اویسی صاحب کا مطالبہ ہے۔ میں یہ آپ کے پاس بھیج رہا ہوں، برائے مہربانی اس پر عمل کرنے کے لئے ہوم منسٹر صاحبہ کو توجہ دلائیے۔

جناب اسپیکر (Mr.Speaker): آپ بھیج دیجئے میرے پاس۔

MR.SPEAKER: The House is now adjourned to meet again after the BAC Meeting.

(The House then adjourned at 12.47 PM to meet again after the BAC Meeting.)

మ.2.10

**(The House Re-assembled at 2.07 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)**

## సభా కార్యక్రమము

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు. )

శ్రీ డి. నరేంద్ర కుమార్ (మైక్ లేకుండా) : మంత్రుల విషయం ఎప్పుడు చర్చిద్దామో తేదీ, సమయం చెప్పండి సార్.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please sit down. Let us run the business of the House. I request the Members to please resume your seats.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned to meet at 4.30 P.M. today.

(The House then adjourned at 2.09 P.M. to meet again at 4.30 P.M.)

సా.4-50

( The House reassembled at 4-50 pm. Hon'ble Deputy Speaker in the Chair.)

## ప్రభుత్వ బిల్లులు

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: (Without mike) Please give me time for one minute.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు "26 జీవోల ఫైళ్లను సభలో పెట్టాలి" అని రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శించారు )

( Interruptions from T.D.P., T.R.S. and M.I,M. Members )

## 2011, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు (2011 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.23)

(ఆమోదించబడినది)

SRI KANNA LAKSHMI NARAYANA (MINISTER FOR AGRICULTURE) Sir, With your kind permission and on behalf of the Chief Minister, I beg to move—

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications ( Second Amendment ) Bill, 2011 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is –

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2011 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

## 2012, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (2012 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.2)

(ఆమోదించబడినది)

SRI KANNA LAKSHMI NARAYANA (MINISTER FOR AGRICULTURE) Sir, with your kind permission and on behalf of the Chief Minister, I beg to mov :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2012 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2012 be taken into consideration."

( Pause )

The motion was adopted and the Bill was considered.

**CLAUSE -2.**

MINISTER FOR AGRICULTURE (SRI KANNA LAKSHMI NARAYANA): Sir, with your kind permission and on behalf of the Chief Minister, I beg to move an amendment to Clause-2.

" In the proviso to Clause 2 for the words "Rs. 10,000/- ( Rupees Ten Thousand), Rs. 1,000/- ( Rupees One Thousand) towards Power Consumption charges and Rs. 1,000/- (Rupees One Thousand) towards Water charges per mensum" substitute Rs. 25,000/- ( Rupees Twenty Five Thousand) per mensum"

MR. DEPUTY SPEAKER : Motion moved. The question is :

" In the proviso to Clause 2 for the words "Rs. 10,000/- ( Rupees Ten Thousand), Rs. 1,000/- ( Rupees One Thousand) towards Power Consumption charges and Rs. 1,000/- (Rupees One Thousand) towards Water charges per mensum" substitute Rs. 25,000/- ( Rupees Twenty Five Thousand) per mensum"

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER : The question is :

"That Clause 2, as amended , do stand part of the Bill."

(Pause)

Clause 2, as amended, was added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. DEPUY SPEAKER : There are no amendments to Clause 1, Enacting Formula and Long title.

The Question is:

" That clause 1, Enacting formula and Long Title do stand part of the Bill"

( Pause )

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MINISTER FOR AGRICULTURE ( Sri Kanna Lakshmi Narayana ) Sir, with your kind permission and on behalf of the Chief Minister, I beg to move-

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications ( Second Amendment ) Bill, 2011 be passed”

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is –

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications ( Second Amendment ) Bill, 2011 be passed”

( Pause )

The motion was adopted and the Bill was passed.

MR. DEPUTY SPEAKER : The question is :

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2012 (L.A. Bill no. 2 of 2012) be taken into consideration.”

(Pause )

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**.

MR. DEPUTY SPEAKER : There are no amendments to Clauses 2 to 7 and Clause 1, Enacting Formula and Long Title.

The question is :

“That Clauses 2 to 7 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(Pause)

The Motion was adopted and Clauses 2 to 7 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MINISTER FOR AGRICULTURE ( Sri Kanna Lakshmi Narayana ) Sir, with your kind permission and on behalf of the Chief Minister, I beg to move:

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (Amendment) Bill,2012 ( L.A. Bill No. 2 of 2012) be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (Amendment) Bill, 2012 ( L.A. Bill No. 2 of 2012) be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2012, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

## (2012 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.3)

**(ఆమోదించబడినది)**

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION ( Sri M. Maheedhar Reddy) Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 be taken into consideration."

MR. DEPUTY SPEAKER : Motion moved.

(కొంత మంది తెలుగు దేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వెళ్లి "26 జీవోల ఫైళ్లను సభలో పెట్టాలి".................. ** • మంత్రులను తొలగించాలి".....అంటూ గట్టిగా నినాదాలు చేశారు.)

MR.DEPUTY SPEAKER : I am requesting you to participate in the discussion. Please go back. I will give you mike. What is that I can do when you are standing here and making noise. Please go back. I will give you the mike. Please request your members to go back to their seats. I have been requesting the members to occupy their seats.

• Expunged as ordered by the Chair

(Without mike Sri Akbaruddin Owaisi, Sri Gali Muddukrishnama Naidu stood in their seats interrupting the proceedings)

Can you request your members to occupy their seats?

(పోడియం వద్ద నున్న తెలుగు దేశం సభ్యులచే నినాదాల కొనసాగింపు)

Please go back to your seats.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! BAC میں جو decide ہوا ہے،آپ کی اور ہماری جو بات چیت ہوئی،آپ پہلے اس کا اعلان کر دیجئے۔ صاحب! اس کا اعلان نہ کرنا، یہ بہت ہی غلط بات ہے۔ آپ نے BAC ہی کیوں بلائی تھی؟ آپ اگر اس کا اعلان نہ کریں،تو آئندہ ہم BAC کو نہیں آئیں گے۔ صاحب! آپ بلس یوں ہی بغیر discussion کے پاس کر رہے ہیں،ہم کو بھی بلس پر بات کرنا ہے۔ یہ کیا بات ہے صاحب؟ ہم یہاں سے چلے جاتے ہیں،آپ بلس پاس کرلو۔

SRI D. SRIDHAR BABU: Whatever has been decided in the B.A.C. we will abide by it. I request Honble members to be present in the House so that we can carry on the business. We are equivocally stating that we are concerned about the issues of the State. I request the Hon'ble members to take their seats and let the Chair take a decision. We will abide by it. We can carry on with the remaining business.

( Members belonging to M.I.M. T.D.P. and C.P.I.(M) parties walked out.)

సా.5.00

శ్రీ టి. విజయకుమార్ ః బిల్ నెం .3, ఈ బిల్లు చాలా ఉపయోగకరమైనది. మున్సిపల్ కార్పోరేషన్సు, మున్సిపాలిటీస్ రాష్ట్రంలో ఉన్న వాటికి 13వ ఆర్థిక సంఘం కొన్ని సూచనలు చేసింది. దానికనుగుణంగా అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆస్థి పన్నుల పెరుగుదల, తగ్గుదల, క్రమబద్ధీకరణ చేయడంలో కాని పెరుగుతున్న బడ్జెట్‌కు అనుగుణంగా చేయాలి. ఈ నాలుగేళ్లు 2015 బడ్జెట్ మార్చి 31 నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీస్, కార్పోరేషన్సు మొత్తం 20 సిఫారసులను చేసింది. ఆ రీతిలో బోర్డును, సిబ్బందిని, స్టాఫ్‌ను ఏర్పాటు చేయడం ఒక ప్రక్రియ. చాలావరకు ఈ ట్రాన్స్‌పరెన్సీ కోసం పూర్తిగా కార్పోరేషన్సు నిర్వీర్యం చేయడంలో కాని స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే ప్రక్రియ ఎక్కడా లేదు. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక బోర్డును నియమిస్తే ఒక అధ్యక్షుడు, కమిటీ సభ్యులను ఏర్పాటు చేసి దానికనుగుణంగా కొన్ని సిఫారసులను ప్రభుత్వానికి చేయడం ముఖ్య ఉద్దేశ్యము. స్థానిక స్వపరిపాలన కోసం ఈ ప్రభుత్వంలో 73, 74 రాజ్యాంగ సవరణలు జరిగాయి. అటువంటి ప్రజలకు దిగువ స్థాయిలో ఉన్న సంస్థలకు అధికారాలు ఇచ్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ బిల్లును ఆమోదించి 13వ

ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు, సూచనల మేరకు జరుగుతున్న ఈ బిల్లును ఆమోదించినట్లయితే ఇది ప్రజలకు ఉపయోగపడుతుంది. స్థానిక సంస్థలకు, మున్సిపాలిటీలకు కార్పోరేషన్‌లకు ఎన్నికలు రాబోతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం తెలుగు దేశం పార్టీ, ఇతర పార్టీల వారు దీనిలో భాగస్వామ్యం చేసుకొని, స్థానిక సంస్థలను బలోపేతం చేద్దామని, చక్కని సలహాలు, సూచనలు ఇవ్వవలసింది పోయి సభను బహిష్కరించి బయటకు వెళ్లిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఇది చాలా ఇంపార్టెంట్. దీనిని మీరు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు టి. విజయకుమార్‌గారు ఈ బిల్లును సమర్థిస్తూ దీనిని ఇంప్లిమెంట్ చేసే విధానానికి అందరూ సహకరించాలని కోరారు. ఇది చక్కటి సూచన. స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్, బోర్డ్ అనేది కేవలం అసిస్టెన్సు టు ది మున్సిపాలిటీస్, కార్పోరేషన్సు పన్నులు వేసే విధానాన్ని వాటి ప్రక్రియను పరిశీలించే కార్యక్రమము. జిల్లాలో ఉండే మున్సిపాలిటీల మధ్య ఉండే ట్యాక్సెస్‌లో ఉండే అనామలీస్‌ను తొలగించే విధానము. వీటికి సంబంధించి ట్యాక్సేషన్‌లో సరైన పద్ధతులను ప్రతి ఐదు సంవత్సరాలకు చేయాలని మాన్‌డేటరీ కాబట్టి ఇంప్లిమెంట్ చేయాలనే విధానాన్ని సక్రమంగా ఇంప్లిమెంట్ చేసే విధానం. అలాగే రెంట్ అసెస్‌మెంట్ చేస్తూ పన్ను ఏ మేరకు విధించాలి, ఏ ఏ ప్రాంతాలలో ఏ రకంగా చేయాలి, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వెంటనే సరిదిద్దేలాగా కార్పోరేషన్సుకు మున్సిపాలిటీస్ సూచన చేసే ప్రధానమైన ఉద్దేశ్యముతో ఏర్పాటు చేయడం అయింది. ఎక్కడా కూడా లోకల్ బాడీలను సూపర్‌సీడ్ చేసే ఉద్దేశ్యము, లోకల్‌బాడీస్ పన్నుల విధానంలో మరింత స్ట్రెంగ్దెన్ చేయడానికి తగిన సూచనలు చేయడానికి ఏర్పాటు చేయబడింది. దీనిలో అంతకన్నా పెద్ద విశేషం ఏమి లేదు. గౌరవ సభ్యులు దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామ్‌భూపాల్ రెడ్డి (పాణ్యం)ః స్పీకర్ సర్, ఈ రోజు మీరు పన్నులు పెంచమని చెబుతున్నారు కాని ఇప్పటికే మా కర్నూలు కార్పోరేషన్‌లో మా పరిస్థితి చాల ఇబ్బందికరంగా ఉంది. రూ.7500లుండే పన్నును రూ.75000లకు తీసుకురావడం జరిగింది. ఏ విధంగా పన్నులు పెంచుతున్నారోఅర్థం కాని పరిస్థితి ఉంది. మేము ప్రజల వద్దకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. మనకు, మన పార్టీకి చెడ్డ పేరు రాకుండా చూడండి. నన్ను, టి.జి. వెంకటేష్‌గారిని దృష్టిలో పెట్టుకొని సిస్టమాటిక్‌గా పన్నులను పెంచండి. ఇష్టం వచ్చినట్టుగా పెంచుతున్నారు ఎందుకలా పెంచారని మున్సిపల్ అధికారులను అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. ట్యాక్సేషన్ తగ్గించి, వీలుంటే అబ్‌నార్మల్‌గా పెంచిన ట్యాక్సులను తగ్గిస్తే బాగుంటుంది. ఈ విధంగా చట్టం చేస్తే ఎవరినీ ఇంకా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండదు. కాబట్టి చట్ట ప్రకారం ఎంత పెంచడానికి అవకాశం ఉంటే అంత పెంచాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. పన్నులు పెంచడానికి ఒక సిస్టమ్

అడాప్ట్ చేయమని చెప్పండి. పెంచిన పన్నులను తగ్గించడానికి అవకాశం ఉంటే ఖచ్చితంగా తగ్గించమని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ డి. సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్)ః గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ మధ్య కాలంలో హైదరాబాదులో పన్నుల విషయంలో చాలా అబ్‌నార్మల్‌గా పెరగడం జరిగింది. లోకల్ బాడీస్‌ను స్ట్రెంగ్తెన్ చేసే ప్రక్రియలో వారికి అధికారాలు ఇచ్చాము. వారు నిర్ణయాలు తీసుకొని లోకల్ బాడీస్‌లో సర్వ సభ్య సమావేశంలో పెంచడం కాని తగ్గించడం కాని జరుగుతుంది. అత్యధికంగా పెంచే వీలు లేకుండా ప్రభుత్వం ఒక పర్సంటేజ్‌కు క్యాపింగ్ ఫిక్స్ చేయాలి. గతంలో మంత్రిగారు చెప్పారు, సంతోషము. ఆ మాత్రం క్యాపింగ్ ఫిక్స్ చేసి ప్రభుత్వం ఇంకా పెంచినందుకు, ఫిక్స్ చేసిన క్యాపింగ్ చాలా అబ్‌నార్మల్‌గా ఉండడం వల్ల ప్రజలకు భారం పడుతున్నది. ఒక్కో ఇంటికి వెయ్యి రెట్లు నుండి రెండు వేల రెట్లు పెరగడం జరిగింది. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది.

సా.5.10

అధ్యక్షా, గతంలో లక్ష రూపాయలు కట్టేవారు ఇప్పుడు రూ. 14,00,000/- కమర్షియల్ ట్యాక్స్ కట్టవలసి వస్తుంది. ఇది అబ్‌నార్మల్‌గా ఉండడం వల్ల మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఇందుకు సంబంధించి కొన్ని సవరణలు చేసి, ఇంత భారం పడకుండా న్యాయమైన పద్ధతిలో చేయాలి. బిల్డింగ్ స్క్వేర్ ఫీట్‌ని బట్టి కమర్షియల్, రెసిడెన్షియల్ పన్ను వేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వారికి ఆమోదయోగ్యంగా ఉండే విధంగా పన్ను వేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ యం. రాజేష్ కుమార్ (చింతలపూడి): అధ్యక్షా, రాష్ట్రంలో కొత్తగా నగర పంచాయతీలను, మున్సిపాలిటీలను ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీల నుండి రూపాంతరం చెందిన కొత్త మున్సిపాలిటీలకు సంబంధించి ప్రజలందరిలో కొన్ని సమస్యలు, అనుమానాలు, అపోహలు ఉన్న మాట వాస్తవమే. పంచాయతీ పన్నుల కంటే కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో పన్నులు దాదాపు మూడు రెట్లు ఉందని ప్రజలు భావిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు సంబంధించి బూస్టింగ్ ఇవ్వడానికి స్టేట్ ఫండ్స్ క్రింద ఈరోజు వరకూ ఒక రూపాయిని కేటాయించిన సందర్భం లేదు. కొత్తగా పన్నులు వేస్తే ప్రజల మీద భారం పడుతుంది కాబట్టి మున్సిపాలిటీల పరిధిలో పన్నులు వేయకుండా, పంచాయితీలలో ఏ రకంగా పన్నులు కంటిన్యూ అవుతున్నాయో ఆ రకంగా కంటిన్యూ చేస్తే బాగుంటుందని ఈ సభ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ యం. ఉగ్ర నరసింహా రెడ్డి (కనిగిరి): అధ్యక్షా, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన పంచాయతీలకు సంబంధించి గా స్టాఫ్ తక్కువగా ఉన్నారు. రెగ్యులరైజేషన్ బోర్డ్‌ను ఏర్పాటు చేయడాన్ని మేము సమర్థిస్తున్నాము. లోకల్ బాడీస్‌లో ఉన్న వాళ్లు, పద్ధతి ప్రకారం కాకుండా, వారి టర్మ్ ముగిసే సమయంలో ఎక్కువగా ఖర్చు పెట్టి, భారం ప్రజల మీద పడకుండా, ఒక రెగ్యులేటరీ సిస్టమ్‌ను పెట్టి రెంట్స్ మీద, ప్రాపర్టీ ట్యాక్సెస్ మీద ఈ విధంగా చేయడం అభినందనీయం. అదే విధంగా ఎక్కువగా ఇళ్లు కట్టిన వాటి పై ట్యాక్సెస్ వేయడం లేదు. అన్ ఆథరైజ్డ్‌గా ఉన్న ఎక్కువ ఇళ్ల పై ట్యాక్స్ వేయడం లేదు. వాటిని ఫస్ట్ రెగ్యులరైజ్ చేసిన తరువాత ట్యాక్స్ పెంచే ప్రతిపాదన పెట్టాలని తెలియజేసుకుంటూ మంత్రిగారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ –సెంట్రల్): అధ్యక్షా, ఆస్తి పన్ను విధానంలో కార్పొరేషన్‌కి సంబంధించి ఈ బోర్డును తీసుకురావడం హర్షించదగ్గ పరిణామం. చిన్న చిన్న కాలనీలలో చిన్న చిన్న ఇళ్ల పై , మనం ఒక చోట నుండి తరలించి వాళ్లకు మరొక చోట ఇళ్లు ఇచ్చిన వాటి పై కూడా ఆస్తి పన్నును విధించడం జరుగుతుంది. ఈ బోర్డ్ ద్వారా సూచనలు ఇవ్వాలి. ఎక్కడైతే పేద వాళ్లుంటారో, ఆర్థికంగా వెనుకబడిన వారుంటారో, వారిని పరిగణనలోకి తీసుకొని, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తే బాగుంటుందని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నగరాలలో మంచినీటి ఛార్జీల విషయంలో, మంచినీటిని సరఫరా చేయకుండా, రిపీటెడ్‌గా కలెక్ట్ చేస్తున్నారు. అలాంటి లోటుపాట్లు లేకుండా చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి బి. ఉషారాణి (పాలకొల్లు): అధ్యక్షా, పాలకొల్లు మున్సిపాలిటీ విషయానికి వస్తే సామాన్య ప్రజలు అతి తక్కువ ఖర్చుతో ఇళ్లు కట్టుకుంటున్న తరుణంలో, వంద శాతం పన్ను వేశారు, రెండు వందల శాతం పన్ను వేశారు అని గగ్గోలు పెడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ, వాటర్ ట్యాక్స్, ఇంటి పన్నుల విషయంలో చాలా ఎక్కువగా చెల్లించవలసి వస్తుందని చాలా బాధ పడుతున్నారు. నీటి పన్ను విషయానికి వస్తే, వేసవి కాలంలో వాటర్ సప్లై చాలా ఇబ్బంది కరంగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో పన్నులు మాత్రం ఇంత ఎక్కువ కట్టాలా అడుగుతున్నారు. ఏది ఏమైనప్పటికీ పన్నుల భారం తగ్గించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు మీద రాంభూపాల్ రెడ్డి గారు, సుధీర్ రెడ్డి గారు, రాజేష్ కుమార్ గారు, ఉగ్ర నరసింహా రెడ్డి గారు, మల్లాది విష్ణు గారు, ఉషా రాణి గారు వారి అభిప్రాయాలను చెప్పారు. వారు స్థానికంగా, వారి మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఉన్న సమస్యలను ఈ సందర్భంగా లేవనెత్తడం జరిగింది. ఈ ట్యాక్సులు అత్యధికంగా ఉన్నాయి, ఊహించని విధంగా కొన్ని ప్రాంతాలలో మరీ ఎక్కువగా పెంచారని సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ రకమైన అనామలీస్

లేకుండా చేయాలి. పన్నుల విషయంలో ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ, తమ దృష్టికి వచ్చిన వెంటనే ర్యాండమ్ చెక్ చేస్తూ అనామలీస్‌ను తొలగించడం కోసం ఈ స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్‌ని ఏర్పాటు చేసుకుంటున్నాము. చాలా జిల్లాలలో పక్క పక్కన ఉన్న మున్సిపాలీటీలలో పన్నుల విషయంలో చాలా తేడా ఉంటుంది, కొన్ని మున్సిపాలిటీలలో అధికంగా ఉంది, కొన్ని మున్సిపాలిటీలలో తక్కువగా ఉంటుదని కంప్లెయింట్స్ వస్తున్నాయి. ఇటువంటి వాటి పై అవగాహన లేకుండా, స్థానికంగా ఉన్న సిబ్బంది యొక్క నిర్లిప్తత వల్ల లేక వారు అప్రమత్తంగా లేకపోవడం వల్ల సరైన విధానంతో వీటిని అసెస్ చేయకపోవడం వల్ల ఈ రకమైన తేడాలు ఎక్కువ మొత్తంలో కనిపిస్తున్నాయి. ఇటువంటివి లేకుండా జిల్లాలలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను పరిగణనలోకి తీసుకుంటూ స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డ్ అలాంటి వ్యత్యాసాలను తొలగిస్తూ, సరైన పంథాలో లోకల్ బాడీస్ నడిచేటట్లుగా, ఈ ట్యాక్స్ విధానాన్ని రూపొందించేటట్లుగా వాళ్లకు సంపూర్ణంగా సహకరిస్తూ తగిన సూచనలు చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, కర్నూలు, పాలకొల్లు ఇంకొక చోట కానివ్వండి, ఎక్కడైనా ఈ ప్రాపర్టీ ట్యాక్స్‌కి సంబంధించి స్థానికంగా ఉండే లోకల్ బాడీస్‌కి సంబంధించిన వారు వీటిని నిర్ధారించుకొని, వారే, డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రజల ముందు పెట్టి , అందులో వచ్చిన అభ్యంతరాలను పరిశీలనలోకి తీసుకొని, తదనంతరం వాళ్లే దానిని గెజెట్ నోటఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఆ లోకల్ బాడీస్ ఇన్ని రోజుల నుండి దానిని నడుపుతూ వస్తున్నారు. గెజెట్‌లో నోటిఫై అయిన తరువాత దీని మీది ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోడానికి వీలు లేదు. వీటిని దృష్టిలో పెట్టుకొని, గెజెట్ నోటిఫికేషన్ ఇవ్వక ముందు డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ని ప్రజల ముందు పెడుతున్నారు, అంతకుముందే స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డ్ యొక్క సమక్షంలో ఉంచితే దీని మీద ఏవైనా అభ్యంతరాలు, దానికి సంబంధించి అనుమానాలు ఉంటే, ఖచ్చితంగా సంబంధిత లోకల్‌బాడీస్‌లో వారు ర్యాండమ్ చెక్ మొదలుపెట్టి అవసరమైన భవనాల దగ్గరకు వెళ్లి, క్షుణ్ణంగా పరిశీలించి, ఆ ప్రాంతంలో ఉన్న రెంటల్ వాల్యూస్‌ని పరిగణలోకి తీసుకుంటూ, వాటిని సరిదిద్దే కార్యక్రమం చేస్తారు. ఒక చక్కటి డ్రాఫ్ట్‌ని, ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేని డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రజల ముందు పెడుతున్నారు. స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది దయచేసి సభ్యులు గుర్తించాలి. ప్రభుత్వం ట్యాక్స్ పెంచే కార్యక్రమం చేయదు. లోకల్ బాడ్స్‌లో వసూలు అయ్యే డబ్బు ప్రభుత్వానికి రాదు. లోకల్ బాడీస్‌లో వసూలు అయ్యే ప్రతి రూపాయి కూడా అక్కడ మౌలిక వసతుల కల్పన కోసం వినియోగించబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ డబ్బుతో ఎలాంటి సంబంధం లేదు. దురదృష్టవశాత్తు, డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను గెజెట్‌లో పబ్లిష్ కాకముందు ప్రజల అభ్యంతరాలను స్వీకరించడం కోసం పెడుతున్నప్పటికీ, దాని మీద దృష్టి నిలపక, దాని గురించి పరిశీలించడం లేదు. సుధీర్ రెడ్డి గారు మాట్లాడారు. ఫ్రీ గానే ట్యాక్స్ కలెక్షన్ ఉండాలని, వాటికి సూచనలు చేసేందుకు ఈ బోర్డ్‌ను పెట్టుకొని తదనుగుణంగా ట్యాక్స్ నిర్ణయించుకోవాలని ప్రభుత్వం

యొక్క ఉద్దేశ్యం. అందుకని ఇప్పుడు జరిగిన అనామలీస్‌ని నియంత్రించి, సూపర్‌వైజ్ చేయాలి. రేపు మార్చి తరువాత మళ్లీ మనం కొత్తగా ఈ పన్నులను సమీక్షించుకోవలసిన అవసరం ఉంది.

సా.5.20

ఈ విధంగా సమీక్ష చేసుకొనే విధానంలో కచ్చితంగా స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డు కీలకమైన పాత్ర పోషిస్తూ ఎక్కడా కూడా అనామలీస్ లేకుండా రెంటల్ వాల్యూస్‌కు సంబంధించి శాస్త్రీయంగా ఎక్కడికక్కడ తనిఖీలు జరుపుతూ సంపూర్ణంగా ఉపయోగపడుతుంది. గతంలో పన్ను విధింపులో జరిగిన పొరపాట్లు, తప్పిదాలు ఏమైనా ఉంటే సవరించుకోవడానికి చక్కటి సూచనలు మనం తీసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ బోర్డుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జిని గానీ, రిటైర్డ్ జడ్జిని గానీ, లేదా తత్సమాన హోదాలో పనిచేసిన వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించడం జరుగుతుంది. బోర్డులో సభ్యులుగా కూడా ట్యాక్సేషన్‌లో నిపుణులను, శాఖాపరంగా అనుభవం ఉన్నవారిని నియమిస్తున్నందువల్ల భవిష్యత్తులో స్థానిక సంస్థలలో ట్యాక్స్ నిర్వహణకు సంబంధించి మంచి సూచికగా మనకు ఉపయోగపడుతుందని దయచేసి అందరూ అర్థం చేసుకోవాలి. అందరూ కూడా అర్థం చేసుకొని ఆమోదించమని మరొకసారి తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

MS.CHRISTINE LAZRUS: Thank you very much for giving me the opportunity. Sir, I want to congratulate the Minister for bringing this Bill No. 3 of 2012. I welcome this Board. But, I would like to bring to the Minister's notice about the property tax with regard to religious and charitable institutions. I know that during 2005-09 there was an order keeping in abeyance this property tax in respect of religious and charitable institutions. I want that the Government and this Board to please look into this consideration because most of the religious and charitable institutions are focusing on education. They have huge properties. They are imparting education as a kind of service. It is not a commercial service that they are doing. We all know that education is a national issue and I am sure that the Minister will make a note of this and will keep the property tax with regard to properties of religious and charitable institutions in abeyance.

Thank you very much.

శ్రీ కె.రాంభూపాల్ రెడ్డిః అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే, మీరు ఈ రోజు మునిసిపాలిటీలలో రిజల్యూషన్ పాస్ చేశారని పన్నులు పెంచడం జరిగింది. కానీ పన్నులను ఒకేసారి 800 శాతం పెంచిన పరిస్థితులున్నాయని ఆలోచించాలి. ఇంతకు ముందు ఎందుకు పన్నులు పెంచలేకపోయారు, ఇపుడు ఒకేసారి పన్నులు పెంచి ప్రజల ఆగ్రహానికి గురి కావద్దు. ఒకవేళ పన్నులు తక్కువగా ఉంటే దానిని సరిచేసి కొంత సమయమిచ్చి సరిచేయండి తప్ప ఒకేసారి భారీ స్థాయిలో పెంచడం భావ్యం కాదు. మీకు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఇంతకు ముందు రూ.7500/-లు ఉన్న పన్ను ఇపుడు రూ.75,000/-లకు పెంచారు. కర్నూలు పట్టణంలోని విద్యా సంస్థలకు కూడా మీ ఇష్టం

వచ్చినట్లు పన్నులు పెంచారు. అంత తక్కువగా పన్నులు ఉన్నాయని అనుకున్నప్పుడు మీరు గతంలో ఎందుకు పెంచలేదు? మునిసిపాలిటీలో రిజల్యూషన్ పాస్ చేసి పన్నులు పెంచినపుడు, సవరణకు కోరవచ్చునని సామాన్య ప్రజానీకానికి అవగాహన లేకపోవడంతో అప్పీలు చేయకపోవడం వల్ల, వారు కోరలేదని తగ్గించడానికి మునిసిపాలిటీలు అంగీకరించడం లేదు. కావున ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ పెట్టాలి. ఒకటేసారి ఇంత అబ్‌నార్మల్‌గా పన్నులు పెంచవలసిన అవసరం ఏమి వచ్చింది? మీరు అంతా సిస్టమాటిక్‌గా చేస్తామన్నారు. కానీ ఒకేసారి 800 శాతం పెంచడం వలన ప్రజాప్రతినిధులుగా మా పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. పాఠశాలల భవనాలకు కూడా మీ ఇష్టం వచ్చినట్లు పెంచారు. ఇంతకు ముందు క్రిస్టినా లాజరస్ గారు విద్యాసంస్థలపై విధించిన పన్నును తగ్గించమని చెప్పారు. మీ ద్వారా మంత్రి గారిని కోరేదొకటే. అబ్‌నార్మల్‌గా ఒకేసారి 800 శాతం పెంచిన పన్నులు తగ్గించండి. మీరు కావాలంటే కొంత సమయం తీసుకొని ఒక్కొక్క స్టేజ్ చొప్పున పెంపుదల చేయండి తప్ప ఒకేసారి పెంచవద్దని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కావున ఈ విషయంలో వెంటనే పన్నులు తగ్గించడానికి ప్రయత్నం చేయండని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం .మహీధర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు క్రిస్టినా లాజరస్ గారు రెలిజియస్ అండ్ ఛారిటబుల్ సంస్థలకు పన్ను మినహాయింపు గురించి పరిశీలించమని, అంతవరకు అబేయన్స్‌లో పెట్టామని అడిగారు. నేను మొదటి నుంచి కుడా ఒకటే విషయాన్ని పదే పదే చెబుతున్నాను. పన్నుల పెంపు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమం కాదు. ప్రతి 5 సంవత్సరాలకు పన్నులు పెంచవలసిన బాధ్యత సంబంధిత నగర పాలక సంస్థలదేనని సంబంధిత చట్టంలోనే ఉంది. క్రిస్టిన్ లాజరస్ గారు లేవనెత్తిన అంశాలను స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డు పరిశీలిస్తుంది. To suggest to the Government about the criteria to be adopted for exemption of buildings and lands in municipalities from payment of property tax. దీనికి సంబంధించి పరిశీలనకు వచ్చినపుడు ఏయే భవనాలకు మినహాయింపు ఇవ్వాలనే విషయాలపై బోర్డు ప్రభుత్వానికి సూచించే అవకాశం ఉంది. ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకొంటుంది. This will be more useful. ఈ విషయాన్ని సభ్యులు గమనించాలి. రెండోది, గౌరవ సభ్యులు శ్రీ రాంభూపాల్ రెడ్డి గారు చెప్పింది మాకు అర్థం అవుతుంది. అర్థం కాక కాదు. కాకపోతే పెరిగిన పన్నులు వాస్తవంగా, శాస్త్రీయంగా ఏ మేరకు పెరిగాయో, వాస్తవానికి విరుద్ధంగా లోకల్‌గా ఉన్న అధికారుల వల్ల ఎక్కడైనా పన్ను మదింపులో పొరపాట్లు జరిగాయా, లేకపోతే భవనాలను మొదట్లో మదింపు చేసిన తరవాత మరలా అదనంగా ఫ్లోర్స్ వేశారా, అదనపు నిర్మాణాలేమైనా చేశారా, అంతకు ముందు మదింపులో ఏమైనా పొరపాట్లు జరిగాయా అని బోర్డు పరిశీలిస్తుంది. ఎక్కడైతే ఈ రకంగా తేడాలున్నాయో, పన్ను పెంపు ఎక్కువ ఉందని భావన ప్రజల్లో ఉంటే వాటిని పరిశీలించడానికి ప్రభుత్వం హైదరాబాదు నుంచి సంబంధిత అధికారులను వెరిఫికేషన్‌కు పంపిస్తున్నది. అయితే ఇప్పటివరకు స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డు లాంటి సంస్థ మన రాష్ట్రంలో లేకపోవడం వల్ల, స్థానికంగా ఏమైనా పొరపాట్లు జరిగితే వాటిని వెనక్కి తీసుకునేందుకు సంబంధించి ఏ రకమైన విధానం మన దగ్గర

లేదు. అందుకోసం పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, మార్చి నెల పూర్తి అయిన తరవాత జరిగే రివిజన్‌లో అనామలీస్‌ను సెట్‌రైట్ చేస్తూ స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డు ఒక ప్రత్యేకమైన దృష్టిని ఆయా ప్రాంతాల మీద పెడుతుంది. రాష్ట్రం మొత్తం మీద ఎక్కడైతే పొరపాట్లు జరిగాయని భావిస్తున్నారో, అటువంటి చోట్ల బోర్డు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సరిచేస్తుంది. కర్నూలుకు సంబంధించిన విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించడం జరుగుతుందని గౌరవసభ్యులు శ్రీ రాంభూపాల్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. విద్యా సంస్థలకు, ధార్మిక సంస్థలకు సంబంధించిన పూర్తి సమాచారం మా దగ్గర ఉండదు. దీనికి సంబంధించిన సమాచారం పూర్తిగా స్థానికసంస్థల వద్దే ఉంటుంది కాబట్టి వారు దానిని సరిచేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం దానిమీద నిర్ధిష్టమైన నిర్ణయం తీసుకొనేందుకు వీలవుతుంది కానీ ఇప్పటికిప్పుడు మేం చేయలేం. స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డు ఏర్పాటైన తరవాత మాకు వెసులుబాటు ఉంటుంది. లేకపోతే స్థానిక సంస్థల నుంచి వచ్చిన విధానాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులు లేవనెత్తిన అంశాలను, ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాక్సేషన్ విధానాన్ని సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు స్టేట్ ప్రాపర్టీ ట్యాక్స్ బోర్డు అవసరాన్ని సభ్యులు గమనించాలని కోరుకుంటూ తప్పకుండా ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మరొకసారి మీద్వారా గౌరవసభ్యులకు విన్నవించుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSE 2**

SRI E. LAKSHMI NARAYANA: Sir, I beg to move:

"That in Section 85-B (iv) of sub-clause (2) of Clause 2 add the following at the end:

'and one of the Mayor of Municipal Corporations in the State of Andhra Pradesh'."

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

"That in Section 85-B (iv) of sub-clause (2) of Clause 2 add the following at the end:

'and one of the Mayor of Municipal Corporations in the State of Andhra Pradesh'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

సా.5.30

## CLAUSES 3 and 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.DEPUTY SPEAKER: The question is:

"That Clause 3 and 4, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 3 and 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M.MAHEEDHAR REDDY: ((Minister for Municipal Administration and Urban Development): Sir, I beg to move :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 be passed".

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012 be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 2012, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఈనాముల (రద్దు మరియు రైత్వారీకి మార్పిడి) (సవరణ) బిల్లు (2012 సం.పు/ఎల్.ఎ.బిల్లు నెం.4)

(ఆమోదించబడినది)

SRI N.RAGHUVEERA REDDY: (Minister for Revenue): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill 2012 be taken into consideration".

MR.DEPUTY SPEAKER: Motion moved:

శ్రీ ఆరేపల్లి మోహన్ (మానకొండూరు): అధ్యక్షా, " ఇనాము విచారణ సమయంలో ఇనాము ఎవరికి చేయబడినదీ మరియు ఎవరికి అది ఖాయపరచినదీ అనే ప్రశ్నకు ఇనాముదారుగా భూమిని కలిగియున్న వ్యక్తి లేక సంస్థకు పట్టా జారీ చేయడం ద్వారా సమస్యను పరిష్కరించాలని చట్టము యొక్క 4వ పరిచ్ఛేదము నిర్దేశిస్తోంది. సేవలు నిర్వహించే వారు ఈ భూముల స్వాధీనం కలిగి యుండి అనుభవిస్తూ ఉన్నారనేది వాదాతీతమైనది. ఇనామును పదవిని కలిగియున్న వారికే ఖాయపరచాలి కాని సంస్థకు కాదు. ఈ భూములు స్వాధీనము మరియు అనుభవించుట నుండి సేవలు నిర్వహించు వారిని నిరోధించు ఉద్దేశంతో ఈ శాసనము చేయబడలేదు. అందువలన, ఇనాముల సేవలకు సంబంధించినంత వరకు, రైత్వారీ పట్టాను సేవలను నిర్వహించే వారికే జారీ చేయాలనే ఉద్దేశంతో ఈ సవరణను ప్రవేశ పెట్టడమైనది.

మతపరమైన మరియు ధార్మిక సంస్థలకు సేవా బాధ్యత గల ఇనాములను మరియు అట్టి వ్యక్తి సాంప్రదాయపరమైన సేవలు నిర్వహిస్తున్నాడా అను దానిపై విచారించుటకు తహశీల్దారుకు అధికారమిచ్చుట ;

సేవలు నిర్వహించువారు లేక సంస్థ లేక ధర్మాదాయము యొక్క ఇతర ఉద్యోగికి లేక కౌలుదారుకు ఇనాము భూమికి సంబంధించి ఇచ్చిన రైత్వారీ పట్టాలకు అనర్హులుగా చేయుట ; మరియు

ఇనాము భూమిపై శాశ్వత స్వాధీన హక్కు లేకుండా చేయుట.

సేవా ఇనాములను పై చట్టపు పరిధిలోనికి తీసుకొని వచ్చుటకై సేవలను నిర్వహించు వారికి ఇది వరకే మంజూరు చేసినట్టి ఇనామును మరియు రైత్వారీ పట్టాలను, వారు సంస్థకు సేవను నిర్వహించునంత వరకు వారు కలిగి ఉంటునట్లు గాను, లేని పక్షంలో అట్టి ఇనాము భూమి నుండి అతనిని తొలగించునట్లు చేయుటకు సంస్థకు వీలు కల్పించే విధంగా చట్టమును తగు విధంగా సవరించాలని ప్రతిపాదించడమైనది " .

అధ్యక్షా, ఒక వ్యక్తి ఒక దేవాలయంలో సర్వీసు చేస్తాడు కాబట్టి అట్టి దానిని(ఇనాము భూమి) వారికి చెందే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకు వచ్చారు. ఈ బిల్లును సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని, ఈ బిల్లు చాలా లాభదాయకమైనదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.వై.దాస్ (పామర్రు)ః అధ్యక్షా ఈ ఇనాములను రద్దు చేసే ఈ బిల్లును పాస్ చేసే సందర్భంలో నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రెవెన్యూ మంత్రిగారు ఈ ఇనాము చట్టాన్ని రద్దు చేయడానికి తీసుకున్న చక్కటి నిర్ణయానికి నేను అభినందనలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే గతంలో 1956 సంవత్సరం నాటికి చేసిన చట్టాల్లో అప్పుడున్న జమిందారీ వ్యవస్థ గానీ లేకపోతే ల్యాండ్ లార్డ్సుల నుంచి వచ్చిన ఈ ఇనాముల యొక్క చట్టాన్ని ఒక్కళ్లే అనుభవించే పద్ధతి ఉంది. వందలాది ఎకరాలు, వేలాది ఎకరాలు వాళ్ల దగ్గర పెట్టుకుని దేవాలయాల సంరక్షణ సరియైన పద్ధతిలో చేయకుండా వాళ్లు స్వార్ధపూరితంగా తీసుకున్న నిర్ణయాలతో కోట్లాది రూపాయలను గడించే వారు. అందువల్ల ఈ చట్టాన్ని తీసుకు వచ్చిన మంత్రి గారికి మరొకసారి నా అభినందనలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే ప్రతీసారీ ఈ మార్పిడి చేసి రైత్వారీ పద్ధతి ప్రకారంగా ఈ వ్యవస్థను ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ రకంగా మార్పులు చేయడం చాలా అవసరమని నేను భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరూ సమర్ధించే విధంగా ఈ బిల్లును తీసుకు రావడం చాలా గర్వనీయమని నేను భావిస్తున్నాను. ఈ బిల్లును అమలు చేయడం ద్వారా రాబోయే రోజుల్లో రైత్వారీ విధానం ద్వారా రైతులందరికీ మేలు కలిగే విధంగా ఉన్న ఈ బిల్లు పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ పీడిక రాజన్న దొర(సాలూరు)ః అధ్యక్షా, ఇనాము భూములకు సంబంధించిన ఈ చట్టాన్ని ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి, మంత్రి గారికి నా అభినందనలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే మనం ఒక్కసారి ఈ ఇనాము భూముల గురించి గానీ, అన్ సర్వే భూముల గురించి గానీ, అంతర్ రాష్ట్ర వివాదాలకు సంబంధించిన భూములు గానీ, కొన్ని చోట్ల దేవాదాయ భూములు గానీ ఇవన్నీ చూస్తే ఎవరు చేస్తున్నారు, ఎవరి చేతుల్లో ఈ భూములుంటున్నాయి, ఏ ఉద్దేశంతో ఈ భూములిచ్చారు అనేది ఎవరికీ తెలియని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఈ ఇనాము భూములు ఇచ్చిన పర్పస్ వేరు, ఆ భూములను అనుభవిస్తున్న వారు వేరే. అటువంటి పరిస్థితుల్లో ఈ ఇనాము భూములను సర్వే చేయడానికి అక్కడ రెవెన్యూ అధికారులకు పూర్తి హక్కులు కల్పించారు. ఆ ఇనాము భూములను ఇప్పుడు ఎవరు అనుభవిస్తున్నారు, ఆ భూములను తీసుకున్న సంస్థలు గానీ, వ్యక్తులు గానీ దేనికోసం ఆ భూములను వినియోగిస్తున్నారనే విషయం గురించి స్పష్టంగా దర్యాప్తు చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇచ్చిన భూములను రకరకాల ప్రయోజనాలకు ఉపయోగించుకొని వాటిని వ్యాపార సంస్థలుగా మార్చేసి కొన్ని చోట్ల హరిజనులు, గిరిజనులు భూములను సాగు చేసుకుంటుంటే వారి మీద లేనిపోని కేసులను బనాయించి వీరు మాత్రం ఇచ్చిన అవకాశాన్ని, ఉద్దేశాన్ని సక్రమంగా వినియోగించుకోకుండా పక్కదారి పట్టిస్తున్నారు. అటువంటి పరిస్థితుల్లో ఈ చట్టాన్ని తీసుకు రావడం వల్ల అవసరమైతే ఇచ్చిన భూములను రద్దు చేసి మరో సంస్థకు గానీ, వ్యక్తికి గానీ ఇవ్వడం కోసం మంచి అవకాశం కల్పించారు. ఈ చట్టాన్ని అన్ని

విధాలుగా సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలి. రూల్సులో కూడా కొన్ని సార్లు తేడాలు వస్తాయి. కాబట్టి రూల్సు ఫ్రేమింగ్ లో కూడా ఖచ్చితంగా ఈ చట్టం అమలయ్యే రీతిలో ముఖ్యంగా ఏ ఉద్దేశంతో ఈ చట్టం వచ్చిందో ఆ ఉద్దేశాలు తప్పకుండా అమలు కావాలి. అవసరమైతే ఈ ఇనాము భూములను రద్దు చేసి అక్కడున్న పేదలు, హరిజనులు, గిరిజనులు, బీసీలు తాడిత, పీడిత కార్మిక వర్గాలు ఎవరెవరైతే ఉన్నారో వారికి తప్పకుండా ఈ భూములను ఇవ్వడానికి ప్రభుత్వం వారిని గుర్తించాలని కోరుకుంటూ ఈ చట్టాన్ని అమలు చేయడానికి నేను మద్దతు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.రాంభూపాల్ రెడ్డి : స్పీకర్ సార్, ఇనాము భూముల ఎబాలిషన్ చట్టాన్ని తీసుకు వచ్చినందుకు మీద్వారా మంత్రి గారిని అభినందిస్తున్నాను. మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకు రాదలచాను. ముఖ్యంగా ఈరోజు దేవాలయంలో ఎవరైతే ఇనాము చాకిరీ చేస్తారో వాళ్లందరికీ ఈ భూములను ఇవ్వడం జరిగింది. కానీ ఆ భూములల్లో వాళ్లు ఇనాము చేయడం లేదు గానీ మొత్తం భూములను అమ్ముకోవడం జరిగింది. వాళ్లు ఏ భూములైతే అమ్ముకున్నారో ఆ భూములను తిరిగి దేవాలయాలకి ఇప్పించే ఏర్పాటు చేయాలి. ఆ ఇనాము భూములను ఎవరికి కేటాయించారో ఆ ఇనాము చాకిరీ చేసే వాళ్లకు ఆ భూములను తిరిగి ఇచ్చే ఏర్పాటు చేయాలి.

మా పాత నియోజవర్గమైన బనగానపల్లిలో నవాబు ప్రాపర్టీస్ కొన్ని ప్రభుత్వానికి హ్యాండోవర్ చేయడం జరిగింది. కానీ 1930 సంవత్సరంలోనే నవాబు కొంత మందికి రవ్వల కొండలో ఉన్న భూములను అమ్మడం జరిగింది. కానీ అవి మన గవర్నమెంటు రికార్డుల్లో లేవు. అవన్నీ గవర్నమెంటు భూములుగా డిక్లేర్ చేయాలంటే ఎవరైతే 1930 లో వాళ్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారో వాళ్లందరికీ అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నది.

సా.5.40

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి: కొన్ని మసీదు ఈనాం భూముల్ని కూడా ఇష్టం వచ్చినట్లు అమ్ముకోవడం జరుగుతుంది కాబట్టి, అవన్నీ కూడా ఎవ్వరికీ చెందకుండా పెద్దలు ఏదైతే ఆ ఇన్‌స్టిట్యూషన్లలో పూజలు జరగడానికి పెట్టారో, ఆ సాంప్రదాయం ఖచ్చితంగా కంటిన్యూ అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకుని ఆ భూములు ఆ దేవాలయాలకు, ఆ మసీదులకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని నేను సభాముఖంగా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న పేద ప్రజలకు ఖచ్చితంగా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు. ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదిస్తూ వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కాబట్టి, నేను ఎక్కువ వివరాల్లోకి కూడా పోవాల్సినటువంటి అవసరం లేదు. వాళ్లు సుముఖతను ఇప్పటికే వ్యక్తం చేశారు. అయితే దేవస్థానాలకు సంబంధించి ఆయా దేవాలయాల్లో సేవ చేస్తున్నటువంటి వాళ్లకు అంటే మేళ తాళాలకు గాని, బోయీలకు గాని, అర్చకులకు గాని ఇచ్చిన ఈనాం భూములు అన్యాక్రాంతమౌతున్న పరిస్థితులను గమనించి, తెలంగాణా ఏరియాలో ఈనాం భూములన్నీ కూడా ఇన్‌స్టిట్యూషన్ పేరుతోనే వుండాలనే ఒక అమెండ్‌మెంట్‌ను ఆనాడే తీసుకురావడం జరిగింది. మరి కారణాలేమిటనేది తెలియదు గాని, రాయలసీమ, ఆంధ్రా ఏరియాలో మాత్రం అటువంటి అమెండ్‌మెంట్ అప్పట్లో తీసుకురాలేదు. కాబట్టి, 1994 లో తెలంగాణాలో చట్టంలో ఏవిధమైన సవరణ తీసుకురావడం జరిగిందో, అలాంటి సవరణే ఈ చట్టంలోనూ తీసుకురావడం జరుగుతోంది. ఈ సవరణ అంతిమ లక్ష్యం ఈ భూములన్నీ ఇన్‌స్టిట్యూషన్ పేరిటే వుండాలి. దేవాలయాల్లో ఎవరైతే సేవ చేస్తుంటారో, వాళ్లు ఆ భూములు ఉపయోగించుకోవచ్చు గాని, వాటిపై హక్కు మాత్రం వాళ్ల పేరిట ఉండకూడదు. ఇటువంటి విషయాలను పరిశీలించే అధికారం తహసీల్దార్లకు ఇవ్వడం జరుగుతుంది. అలాగే రెవిన్యూ సదస్సులు కూడా జరుగుతున్నాయి. ఆ రెవిన్యూ సదస్సుల్లో కూడా ఇటువంటివి గమనించడం జరిగింది. ఇందాకే మా స్నేహితులు రాంభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒక మాటన్నారు. వారి సమక్షంలోనే జరిగిన ఒక రెవిన్యూ సదస్సులో కూడా వందలాది ఎకరాల దేవాలయ భూములు పొసెషన్‌లో వున్న వాళ్లు అమ్మేసుకున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. కాబట్టి, వాటన్నింటినీ కూడా రెట్రాస్పెక్టివ్‌గా, it is not just prospective. రెట్రాస్పెక్టివ్‌గా కూడా ఈ ఈనాం భూములేవైతే అన్యాక్రాంతమయ్యాయో అవన్నీ కూడా వెనక్కు తీసుకుని, తిరిగి ఇన్‌స్టిట్యూషన్ల ఆధీనంలోకి తేవడానికి తీసుకువచ్చిన చట్ట సవరణ ఇది. దయచేసి, అందరూ దీన్ని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్)ః అధ్యక్షా, గౌరవనీయులు రెవిన్యూ మంత్రి గారు ప్రతిపాదించినటువంటి అమెండ్‌మెంట్‌కు నేను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. తెలంగాణా ఏరియాలో ఈనాం అబాలిషన్ యాక్టుకు అమెండ్‌మెంట్స్ తెచ్చి దాన్ని ఎప్పుడో అబాలిష్ చేసి, ఎవరైతే పర్మినెంట్ టెనెంట్స్ వున్నారో, సర్వీస్ ఈనాంలున్నాయో వారి కబ్జాలో వున్నటువంటి భూములకు మస్కూరీ ఈనాం భూములు గాని, అన్నీ కేటగిరీ ఈనాం భూములకు కూడా పట్టాలు ఇవ్వడం జరిగింది. అటువంటి దాన్ని ఈ రోజు ఆంధ్రా ఏరియాలో కూడా Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill 2012 ఏదైతే ప్రవేశపెట్టారో, దానికి నిజంగా మంత్రి గారిని నేను అభినందిస్తున్నాను.

అయితే మిత్రులు రాంభూపాల్ రెడ్డి గారు చెప్పినట్లు ఆంధ్రా ఏరియాలోనే గాక, తెలంగాణాలో ఈ రోజుక్కూడా ఇన్‌స్టిట్యూషన్‌లకు వున్నటువంటి భూములు ఎవరో పెద్ద, పెద్ద వ్యక్తుల కబ్జాలో వుండి దానికి నిజంగా సేవ చేసినటువంటి పనివారలకు దొరకకుండా పోయాయి. ఎందుకంటే మొదటి నుండి ఇన్‌స్టిట్యూషన్లకు చాలా మంచి మంచి భూములు, ఫెర్టైల్ ల్యాండ్స్ వున్నాయి. అదేవిధంగా ఆంధ్రా ఏరియాలో కూడా వున్నాయి. కాబట్టి, మంత్రి గారు చెప్పిన దానికి నిజంగా వారిని నేను అభినందిస్తున్నాను. ఎండోమెంట్ ల్యాండ్స్ ఇన్‌స్టిట్యూషన్లకు సంబంధించినవి ఏవైతే వున్నాయో అవి వారికే వుంటూ, ఎవరైతే పొసెషన్‌లో వున్నారో వాళ్లకే ఎంజాయ్ చేసే హక్కుండాలి. కానీ, ఇన్‌స్టిట్యూషన్ భూములకు సంబంధించి వక్ఫ్ యాక్ట్ క్రింద ఏముందంటే – ఎన్ని సంవత్సరాలు ఇల్లీగల్ పొసెషన్‌లో వున్నా కూడా లిమిటేషన్ లేదు. They can restore back the lands to the institutions అని వుంది. ఎండోమెంట్ భూములకు సంబంధించి మనక్కూడా అటువంటి అమెండ్‌మెంట్ ఇప్పుడు చాలా అవసరం. ఆ ఇన్‌స్టిట్యూషన్ ల్యాండ్స్‌లో ఎవరు ఇల్లీగల్ పొసెషన్‌లో వున్నా దాన్ని రెస్టోర్ చేసుకునేందుకు లిమిటేషన్ లేకుండా వుండాలి. నార్మల్‌గా 12 సంవత్సరాలు outer possession లో వుంటే లిమిటేషన్ లేకుండా, ఇన్‌స్టిట్యూషన్లకు కూడా రికవరీ చేసుకునే అధికారం లేకుండా వుండేది. కాబట్టి, ఇన్‌స్టిట్యూషన్ ల్యాండ్స్‌కు ఏవిధంగా వక్ఫ్ బోర్డు ల్యాండ్స్‌కు లిమిటేషన్స్ వున్నాయో, అదేవిధంగా అటువంటి ఒక సెక్షన్‌ను పెట్టి ఎన్ని సంవత్సరాలైనా ఇల్లీగల్‌గా ఎవరైనా పొసెషన్‌లో వుంటే, ఆ భూముల్ని వారి నుండి వాపస్ తీసుకునే అధికారం ప్రభుత్వానికి వుండే విధంగా చట్ట సవరణ చేయవలసిన అవసరముందనే విషయాన్ని చెబుతున్నాను.

అదేవిధంగా మా తెలంగాణా ప్రాంతంలో కేవలం అనుభవించడమే తప్ప సర్వీస్‌గిరీస్ అనేవి ఏమీ లేకుండా వుండే వి. మంత్రి గారు చాలా అనుభవజ్ఞులు. కాబట్టి, వారు మరలా దీన్ని పరిశీలించి... మా ప్రాంతంలో ఆర్డీఓకు అధికారాలిచ్చి ఎంక్వైరీ చేసిన తరువాతనే రైత్వారీ పట్టాలు ఇవ్వడం జరుగుతోంది. ఇక్కడ కూడా అదేవిధంగా రైత్వారీ పట్టా శాంక్షన్ చేయడానికంటే ముందు నిజంగా ఈ ల్యాండ్స్ వారు అనుభవిస్తున్నారా, లేదా? వాళ్ల కబ్జాలో వుందా, లేదా? లేదా ఇల్లీగల్‌గా పెద్ద, పెద్ద భూస్వాములెవరన్నా కబ్జా చేసుకుని ఈ భూములు అనుభవిస్తున్నారా అనేది వెరిఫై చేసి రెవిన్యూ రికార్డును పరిశీలించిన తరువాతనే  పట్టాలిస్తే అది న్యాయంగా వుంటుంది. ప్రభుత్వం కూడా ఒక మంచి పని చేసిందని చెప్పుకోవడానికి అవకాశముంటుంది. అదేవిధంగా ఎండోమెంట్ ల్యాండ్స్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఏదైతే అమెండ్‌మెంట్ పెట్టారో దాని మేరకు ఇన్‌స్టిట్యూషన్ వద్దనే వాటికి సంబంధించిన భూములపై అధికారముండే విధంగాను, వాటిని అనుభవించే వారికి కేవలం సర్వీస్ ఈనాంగా ఎంజాయ్ చేసే అధికారం మాత్రమే కల్పించడం పట్ల నిజంగా మంత్రి గారిని అభినందిస్తున్నాను. కాబట్టి, ఈ బిల్లు ద్వారా ఆంధ్రా ఏరియాలో ఈనాం అబాలిషన్ యాక్టుని రైత్వారీ పట్టాలకు ప్రవేశపెట్టారో, దాన్ని తప్పకుండా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ, తెలంగాణాలో మాదిరిగానే ఈ భూములను

పరిరక్షించాలి. ఇన్‌స్టిట్యూషన్ భూముల్ని, అలాగే ఎండోమెంట్ భూముల్ని కూడా కాపాడేందుకు ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.DEPUTY SPEAKER: The question is:

"That Clauses 2 to 5, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.DEPUTY SPEAKER: Now, I request the Minister for Revenue to move the motion for passing the Bill.

SRI N.RAGHUVEERA REDDY (Minister for Revenue): Speaker Sir, before passing the Bill, I seek your permission. కిష్టారెడ్డి గారు చెప్పినట్లు 1,31,000 ఎకరాల ఈనాం ల్యాండ్స్ వున్నాయి. ఇవి దేవాలయాలకు దాతలు ఇచ్చిన భూమి. అందులో అర్చకుల దగ్గర 39,000 ఎకరాలు, ఇతర సేవలు చేసే వాళ్ల దగ్గర దాదాపు 92,000 ఎకరాలు వుంది. తెలంగాణా ఏరియాలో 1994 లో చట్ట సవరణ తీసుకువచ్చినా కూడా ఇంకా కొన్ని దేవాలయ భూములు అన్యాక్రాంతమవౌతున్నాయని అంటున్నారు. ఇప్పుడే నేను ఎండోమెంట్స్ మినిస్టర్ గారితో మాట్లాడాను, మా అధికారులు కూడా వున్నారు. రెవిన్యూ డిపార్టుమెంటు, ఎండోమెంట్స్ డిపార్టుమెంటు కలిపి, we will have a joint meeting. జాయింట్ మీటింగ్ పెట్టి చట్ట సవరణ చేసిన తరువాత కూడా నిజంగా ఎక్కడైనా చట్ట ఉల్లంఘన జరుగుతుంటే, వాటిని సరిదిద్ది ఆ భూముల్ని పరిరక్షించే ప్రయత్నం తప్పకుండా చేస్తాము.

MR.DEPUTY SPEAKER: Now, I request the Minister for Revenue to move the motion for passing the Bill.

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill 2012 be passed".

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

: "That Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill 2012 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

సా.5.50

## 2012, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి) (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINSITER OR REVENUE): With the consent of the Hon'ble Speaker, Under Rule-358 of Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly, I beg to move:

"That Rule-97 and Rule-98 of Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly may be suspended in their application to the motion for Consideration and Passing of the Andhra Pradesh Agricultural Land Conversion for Non-Agricultural Purposes (Amendment) Bill, 2012."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

That Under Rule-358 of Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly, the Rule-97 and Rule-98 of Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly may be suspended in their application to the motion for Consideration and Passing of the Andhra Pradesh Agricultural Land Conversion for Non-Agricultural Purposes (Amendment) Bill, 2012."

(Pause)

The motion was adopted and the Rules 97 and 98 of the Rules of Procedure and Conduct of the Business of AP Legislative Assembly were suspended in their application to the motion for Consideration and Passing of the Andhra Pradesh

Agricultural Land Conversion for Non-Agricultural Purposes (Amendment) Bill, 2012.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మంత్రి గారు సాలియంట్ ఫీచర్స్ ఏమైనా ఎక్స్‌ప్లెయిన్ చేస్తారా.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః అధ్యక్షా, 2006వ సంవత్సరం కంటే ముందు వ్యవసాయ భూములను వ్యవసాయేతర ఉపయోగాలకు ఉపయోగించినప్పుడు అస్థవ్యస్థమైన విధానాలు ఉండేవి. 2006వ సంవత్సరంలో మా ప్రభుత్వంనాన్-అగ్రికల్చర్ అసెస్‌మెంట్ కోసం ఒక చట్టాన్ని తీసుకొచ్చింది. 1963లో ఉన్న నాన్-అగ్రికల్చర్ అసెస్‌మెంట్ యాక్ట్‌ను రిపీల్ చేస్తూ ఒక చట్టాన్ని తీసుకొచ్చాము. ఇందులో కూడా కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి. ఉన్న ఫీజును తగ్గించాలని, ప్రత్యేకించి అక్వా కల్చర్, డెయిరీ అండ్ పౌల్ట్రీ. వీటికి సంబంధించి పూర్తి వేవ్ చేయాలనే రిప్రజెంటేషన్స్ ఎమ్మెల్యేల దగ్గర నుంచి, రైతుల దగ్గర నుంచి కూడా వచ్చాయి. క్యాబినెట్ కొలిగ్స్ కూడా మాట్లాడటం జరిగింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్ అధ్యక్షతన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిపి దీనిని స్టడీ చేయమని ఒక కమిటీని కాన్స్టిట్యూట్ చేశాము. వారు ఇచ్చిన రికమండేషన్లు ప్రధానంగా మూడు ఉన్నాయి. ఒకటి, రాష్ట్ర మొత్తంగా 10 శాతంగా ఉండే ఒన్ టైం కన్వర్షన్ చార్జెస్‌ను 9 శాతానికి తగ్గించాలని, అందులోనే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 10 శాతంగా ఉన్న దానిని 5 శాతానికి తగ్గించాలని.

రెండవది రైతాంగానికి సంబంధించి ఈ ప్రభుత్వానికి అతి ప్రాధాన్యత కలిగినది, వ్యవసాయంతోపాటు వ్యవసాయాధారమైన, వ్యవసాయ సంబంధమైన యాక్టివిటీస్‌ని చేపట్టండని ఒక ప్రక్క ప్రోత్సహిస్తున్నాం. May be Aquauclture, May be Poultry, May be Dairy. వాటికి కూడా ఇప్పుడు నాన్ అగ్రికల్చర్ పర్పస్ కోసం ఫీ వసూలు చేసే పద్ధతి ఉంది. దానిని మినహాయించాలని వాళ్లు సిఫార్సు చేయడం జరిగింది. కానీ వాళ్ల రికమండేషన్లలో ఒక్క అక్వా కల్చర్‌కు మాత్రమే రికమండ్ చేయడం జరిగింది. ఇప్పుడు నేను ఒక అఫీషియల్ అమెండ్‌మెంటును కూడా మీకు ఇవ్వడం జరిగింది. అక్వా కల్చర్‌తోపాటు డెయిరీ అండ్ పౌల్ట్రీని కూడా ఎవరైతే చేపడతారో అటువంటి వారికి కూడా మొత్తం ఫీజుని తీసేయాలని, ఫీ అనే దానికి బదులు ట్యాక్స్ అని పెడితే మోర్ అప్రాప్రియేట్‌గా ఉంటుందని మరొ చివరి రికమండేషన్ చేయడం జరిగింది. వీటన్నింటినీ మేము కూలంకషంగా పరిశీలించాము. క్యాబినెట్‌లో కూడా దీని గురించి చర్చించాము. వీటన్నింటికీ 10 శాతంగా ఉన్న దానిని 9 శాతం చేయడం గానీ లేక ప్రధానమైన మూడు నగరాల్లో 10 శాతాన్ని 5 శాతం చేయడం గానీ, ఫీ అనే పదానికి బదులు ట్యాక్స్ అనే పదాన్ని చేర్చడం గానీ these are all having prospective impact. But, whereas అక్వా కల్చర్, డెయిరీ, పౌల్ట్రీకు ఏదైతే వెవ్ ఆఫ్ చేస్తున్నామో these are having retrospective impact.

2006వ సంవత్సరం నుండి మేము ఈ చట్టాన్ని తెచ్చిన తర్వాత ఆ నాటి నుండి బకాయిలు ఏమైనా ఉన్నా కూడా ఇక వసూలు చేయొద్దనే నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం ద్వారా అక్వా కల్చర్, డెయిరీ, పౌల్ట్రీకి భూమిని ఉపయోగించే రైతాంగానికి నేరుగా రూ.468 కోట్లు లబ్ధి కలుగుతుందని మనవి చేస్తూ, ఈ అమెండ్‌మెంటుకు దయచేసి సభ అంగీకరం తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Now, you can move the Bill for consideration.

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Agricultural Land Conversion for Non-Agricultural Purposes (Amendment) Bill, 2012, be taken into Consideration.

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Agricultural Land Conversion for Non-Agricultural Purposes (Amendment) Bill, 2012, be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER: Now, I put the clauses to vote. There are no amendments to Clauses 2 to 6 and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clauses 2 to 6 were added to the Bill.

MR. SPEAKER: One Official Amendment is there for Clause-3, given notice of by Sri N. Raghuveera Reddy, Minister for Revenue, and it is before the House.

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"For the words "lands used for agriculture" the words "lands used for Aquaculture, Dairy and Poultry" shall be substituted."

MR. SPEAKER: Now, the question is:

"For the words "lands used for agriculture" the words "lands used for Aquaculture, Dairy and Poultry" shall be substituted."

(Pause)

The motion was adopted and the words “lands used for Aquaculture, Dairy and Poultry substituted the words “Lands used for Agriculture.”

MR. SPEAKER: Now, the question is:

“Clause-3 as amended do stand part of the Bill.”

(Pause)

The motion was adopted and Clause-3 as amended was added to the Bill.

MR.SPEAKER: There are no amendments to Clauses 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

“Clauses 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(Pause)

The motion was adopted and Clause-4, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: Now, I will request the Minister to move the Bill for Passing.

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

“That the Andhra Pradesh Agricultural Land Conversion for Non-Agricultural Purposes (Amendment) Bill, 2012, be Passed.”

MR. SPEAKER: The motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Agricultural Land Conversion for Non-Agricultural Purposes (Amendment) Bill, 2012, be Passed.”

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## ప్రకటన

## 28-3-2012 వ తేదీన అవినీతిపై లఘు చర్చ

I AM TO ANNOUNCE TO THE HOUSE THAT IT HAS BEEN DECIDED IN THE BAC HELD TODAY (20-03-2012) THAT SHORT DISCUSSION ON THE ISSUE OF “CORRUPTION” WILL BE TAKEN UP ON 28TH MARCH, 2012.

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 AM tomorrow.

**(The House then adjourned at 5-59 PM to meet again at 9-00 AM on Wednesday, the 21st of March 2012)**